తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM epaper.vaartha.com
: fb.com/vaartha
విశాఖపట్నం
24-10-2022 సోమవారం సంపుటి : 28
సంచిక : 264, పేజీలు : 10+6 వెల : 6.50
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




## హై ఓల్టేజి మ్యాచ్‌లో
# పాక్‌పై భారత్ గెలుపు
### ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపించిన విరాట్‌కోహ్లీ

**మెల్‌బోర్న్:** *నరాలు తెగే ఉత్కంఠతో నువ్వానేనా అనే రీతిన సాగిన మ్యాచ్‌లో చిట్టచివరి బంతితో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది. మెల్‌బోర్న్‌క్రికెట్‌స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విక్టరీ నమోదుచేసింది. నువ్వానేనా అన్నట్లుసాగినమ్యాచ్‌లో టీమిండియాదే పైచేయిగా నిలిచింది. ముఖ్యంగా మాజీ సారథి విరాట్‌కోహ్లీ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. 160 పరుగుల లక్ష్యఛేదనలో భారత్‌కు 31 పరుగులకే నాలుగు వికెట్లుకోల్పోయినా క్రీజులోకి కోహ్లీ, హార్దిక్ పాండ్యా జోడీ భారత్‌ను ఆదుకుంది. సిక్సర్ల మోత మోగించి రన్‌రేట్ తగ్గించారు. ఏదైమయినా కోహ్లీ వీరోచిత ఇన్నింగ్స్ చిట్టచివరి బంతిలో అశ్విన్ తీసిన సింగిల్‌తో భారత్ విజయం నమోదుచేసింది.*

- వివరాలు 'ఆట'లో

## శుభాకాంక్షలు




**దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు**

**-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 26వ తేదీ బుధవారం.

# రేపు పాక్షిక సూర్య గ్రహణం
## తెలుగు రాష్ట్రాల్లో గంటపైగా కనిపించే అవకాశం



**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన అంటే మంగళవారం నాడు సూర్య గ్రహణం సంభవించనుంది. ఈ ఏడాది ఇదే చివరి సూర్యగ్రహణం. భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినపుడు భూమి మీద కొంత భాగానికి కానీ పూర్తిగా కానీ సూర్యుడు కొంతసేపు కనబడకుండా పోవడాన్నే సూర్య గ్రహణం అ ంటారనేది తెలిసిందే. ఇదే భూమికి చంద్రుడికి మధ్య సూర్యుడు వస్తే దీనిని చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఈ ఏడాది ఇది చివరి సూర్య గ్రహణంగా చెప్పాలి. ఈ ఏడాది ఆశ్వయుజ మాసంలో అమావాస్య సోమవారంతో పాటు మంగళవారం కూడా వస్తుండడం విశేషం. సాధారణంగా అమావాస్య రెండు రోజుల పాటు రావడం, అదికూడా దీపావళి పండగ పర్వదినాన రావడం అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. అయితే సోమవారం నాటి అమావాస్య నాడు కాకుండా మంగళ వారం నాటి అమావాస్యనాడు సూర్య గ్రహణం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది దీపావళి పండగ ఒక్క రోజు ముందుగా సోమవారం నాడు జరుపుకుంటుండడం విదితమే. భారతదేశంలో సూర్యాస్తమయ సమయంలో ఈ గ్రహణం కనిపించనుంది. ఇదే సమయంలో యూరప్ సహా పలు దేశాల్లో ఈ గ్రహణం పూర్తిగా కనిపించనుంది. ≫2

## టిడిపి ఆశావహుల్లో
# టెన్షన్ టెన్షన్
### అభ్యర్థుల వడపోతలో టిడిపి అధినేత చంద్రబాబు
### 6 నుంచి 8 మంది ఇన్‌చార్జ్‌లకు టికెట్లు గల్లంతు
### సర్వేల్లో విజేతలకే అవకాశం



**అనంతపురం, అక్టోబరు 23 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని ఉత్సాహం చూపే అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎవరికి టికెట్లు దక్కుతాయనే ఆందోళనకు గురవుతున్నారు. తమకే టికెట్టు దక్కుతుందని కొంతమందినాయకులు బహి రంగంగా చెబుతున్నప్పటికీ లోలోపల భయాందో ళనలు నెలకొంది. దీనికి కారణం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆరునుంచి 8 మంది నియో జకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్లు గల్లంతు అవుతాయని పార్టీలో చర్చ బలంగా జరుగుతోంది. ఎలాంటి మొహమాటాలకు పోకుండా వివిధ సర్వేల్లో ఎక్కువ సార్లు పేరు వచ్చిన అభ్యర్థికే టికెట్టు ఇవ్వాలన్న ఆలోచనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉన్నారు. ఆ దిశలో వరుస సర్వేలు నిర్వహిస్తూ అభ్యర్థుల ఎంపికలో భాగంగా కీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. రాబోయే ఆరు నెలల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో 100 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలనే యోచనలో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది నాయకులకు ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంకావాలని, ఇప్పటి నుంచే ప్రచారం ముమ్మరం చేసుకోవాలని మౌకిక ఆదేశాలు కూడా చంద్రబాబు నాయుడు ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇప్పటికే అందిన సర్వేల ద్వారా ఎక్కువ నెగిటివ్ పాయింట్లు వచ్చిన సీనియర్ నేతలకు ఈ ఎన్నికల్లో మీకు టికెట్టు ఇవ్వం.. తమ ప్రభుత్వం వస్తే ఎమ్మెల్సీ ఇస్తామంటూ టిడిపి అధినేత చంద్రబాబు సర్దిచెబుతున్నట్లు తెలియవచ్చింది.

అందులో భాగంగా మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరనాయుడుకు ఈ దఫా టికెట్టు ఇవ్వమని, మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంచి పదవి ఇస్తామని టిడిపి అధినేత చెప్పినట్లు తెలిసింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర నాయుడుకే టికెట్టు ఇవ్వమని చెబుతున్నారంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడా నాయకుల్ని పక్కన పెట్టారని గ్యారెంటీ ఏమిటని టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఉమ్మడి అనంత పురం జిల్లాలో ఆరు నుంచి 8 మంది నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్టు గల్లంతయ్యే అవకాశం ఉన్నం దున ఆ స్థానాలు ఏవై ఉంటాయని చర్చ బలంగా నడుస్తోంది. హిందూపురం ≫2



### బాణాసంచా షాపులు
# అగ్నికి ఆహుతి
### విజయవాడలో దుర్ఘటన ఇద్దరు వ్యక్తులు మృతి

**విజయవాడ క్రైం,అక్టోబరు 23,ప్రభాతవార్త:** బెజవాడలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విజయవాడ, గాంధీనగర్‌లో ఉన్న జింఖానా మైదానంలో దీపావళి నిమిత్తం ఏర్పాటు చేసిన మందుగుండు సామాగ్రి షాపుల్లో ఒక్కసారిగా ఆదివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 15, 16, 17 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఉదయం షాపుల్లోకి టపాసులు దిగుమతి చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలియవచ్చింది. ఈ ప్రమాదంలో బెజవాడకు చెందిన కాశి, పిడుగురాళ్ళకు చెందిన సాంబలు అగ్నికీలలకు ఆహుతయ్యారు. వీరిద్దరు 15వ నెంబరు షాపులో పనిచేస్తూ ప్రమాదం బారిన పడ్డారని పోలీసులు భావిస్తున్నారు. తొలుత మూడు స్టాళ్లలో ప్రమాదం చోటు చేసుకోగా అనంతరం అగ్ని కీలలు 18 షాపుల వరకు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఎట్టకేలకు అదుపు లోకి తెచ్చారు. సంఘటనా స్థలాన్ని విజయవాడ పోలీస్ కమీషనర్ ≫2

## మాదక ద్రవ్యాల నియంత్రణకు
# ఇక కఠిన చట్టాలు



- గంజాయి రవాణాదారులను అణచివేస్తాం
- వర్సిటీలు, సాంకేతిక కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా
- మద్యవిమోచన కేంద్రాలు కచ్చితంగా పనిచేయాలి : సిఎం జగన్

**విజయవాడ, నవంబరు23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ దిశలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఇందు కోసం ప్రత్యేక చట్టాలను చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది. అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక కళాశాలల దగ్గర ప్రత్యేకంగా నిఘాను పెట్టారు. మత్తు, మాదక ద్రవ్యా లకు యువత బానిసలు కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన విమోచన కేంద్రాలను కచ్చితంగా పనిచేసే దిశలో చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని మత్తు పదార్థాల ఉత్పాదక, రవాణా కేంద్రంగా విపక్షాలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టండి సమాచారశాఖ అధికారుల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలోని శ్రీ కాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. ప్రజలకు ప్రభుత్వం విద్యా, వైద్యాలను ఉచితంగా అందించడం ద్వారా మంచి వ్యవస్థను నిర్మాణం చేయగలుగుతుందని అధికా రులతో సిఎం జగన్ వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారిని సాధారణ జీవన విధానంలోకి తీసుకునిరావాలన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రియాశీలకంగా అమలు చేయాలని అధికారులకు సిఎం జగన్ మార్గదర్శనం చేసారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 మాదక ద్రవ్య విమోచనా కేంద్రాలు సాధి స్తున్న ఫలితాలపై సంబంధింత అధికారుల నుంచి ఆయన కీలక సమాచారాన్ని తీసుకున్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియంత్రించ డంతో పాటు, వీటికి ఆకర్షితులైన యువతను సామాన్యజీవితంలోకి తీసుకుని రావాలన్నారు. అందుకు అనుగుణంగా వారికి తగిన వైద్యం, అవగాహన కల్పించడం అవసరమన్నారు. మత్తు పదార్ధాలు, మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహ రించాలన్నారు. మత్తు పద్దార్ధాల ఉత్పత్తి, రవాణా తదితరంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా. విక్రయంపై పోలీ సులు, ఎక్సైజ్‌శాఖ పూర్తిస్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. యువత మత్తు పదా ర్ధాలు, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా శాఖల ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు సంబం ≫2



శ్రీహరికోటలో ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపుతున్న ఇస్రో ఛైర్మన్ తదితరులు

## మార్క్ -3 రాకెట్ ప్రయోగాల్లో
# 5 విజయాలు
### ఇది భారత క్రయోజనిక్ పరిజ్ఞానం సత్తా
### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వరుసగా ఐదు జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి మన క్రయోజనిక్ సత్తాని ప్రపంచానికి చాటిందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో నిర్మించిన 5వ మార్క్3 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత సోమనాథ్ ఎంతో హుషారుగా ప్రసంగించారు. ఒకవైపు అంతరిక్షంలో 36 ఉపగ్రహాలు ఒక్కొక్కటిగా కక్ష్యకు చేరుతుంటే ఆ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలు, యూకే శాస్త్రవేత్తలు, ఎన్‌ఎస్‌ఐఎల్ అధికారులు, వన్‌వెబ్ ఇండియా ప్రతినిధులు ఉత్కంఠగా వీక్షించారు. మొత్తం 36లో తొలి దశలో నాలుగు సెట్ల చొప్పున 16 ఉపగ్రహాలు రాకెట్ శీర్షభాగం నుంచి వేరుపడిన దృశ్యాలు తెరలపై కనిపించాయి. ఒక్కోవైపు రెండు చొప్పున ఈ ఉపగ్రహాలు కక్ష్యకు క్షేమంగా చేరుకున్న తర్వాత మిగిలిన 20 ఉపగ్రహాలు కొంత ఆలస్యంగా సంకేతాలను అందించాయి. ఈ మధ్యలో ఇటు మీడియా సెంటర్‌లోనూ అటు మిషన్ కంట్రోల్ సెంటర్‌లోనూ కొంత ఉత్కంఠ తప్పలేదు. అయితే 20 ఉపగ్రహాలు ఐదు సెట్లుగా నాలుగేసి చొప్పున క్రమంగా అంతరిక్షంలోకి చేరినట్లు ఇక్కడికి దూరంగా సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్ల ద్వారా సంకేతాలు అందడంతో శాస్త్రవేత్తలు ఆనందంగా చప్పట్లు చరుచుకొని ఒకరినొకరు అభినందించుకున్నారు. ఆ సమయంలో ఇస్రో ఛైర్మన్ మీడియా సెంటర్‌లో మాట్లాడుతుండటం విశేషం. 16 ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన తర్వాత మిగిలినవి కూడా అదేవిధంగా చేరుతాయన్న గట్టి నమ్మకంతో మీముందుకు వచ్చానని ముందుగానే ఆయన ప్రకటిం చారు. ఛైర్మన్ మాట్లాడుతున్నప్పుడు ఒక శాస్త్రవేత్తలకు సెల్‌ఫోన్‌లో సమాచారం రావడంతో ఆయన షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌కు తెలియజేశారు. రాజరాజన్ దీన్ని ఛైర్మన్‌కు చేరవేశారు. దీంతో ప్రయోగం పూర్తిగా విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇదిలావుంటే ఇస్రో ఛైర్మన్ మాట్లాడుతూ మన క్రయోజనిక్ పరిజ్ఞానానికి ఈ రాకెట్ ప్రయోగం నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ≫15

## టిడిపి, జనసేన, బిజెపి
# పొత్తు అవశ్యం
### 95 శాతం ప్రజలు కోరుకుంటున్నారు
### బిజెపి నేత విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని అరాచకపాలనకు చమరగీతం పాడాలంటే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని రాష్ట్రంలోని 95 శాతం మంత్రి ప్రజలు కోరుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం విశాఖలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన అవసరం ఉంద న్నారు. దీన్ని గుర్తించకుండా కొందరు స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ప్రజలు ఏం అనుకుంటున్నారు? ఏ కోరుకుంటున్నారన్న విషయం గుర్తించాలని వ్యాఖ్యానించారు. పొత్తుల విషయంపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, రాష్ట్ర పార్టీ ఆ నిర్ణయాన్ని శిరసావహించాల్సి ఉందన్నారు. ఏపీలో భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీల మధ్య మాత్రమే పొత్తు ఉంటుందని, తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉండబోదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ దేవధర్ చేసిన వ్యాఖ్యలపై విష్ణుకుమార్ రాజు తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై 90 నుంచి 95శాతం మంది ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే బిజెపి, జనసేన, టిడిపి పార్టీలు ఏకమైతేనే అది సాధ్యమవుతుందన్న భావన ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎవరైనా ఈ విష యాన్ని గుర్తించాలని, గుర్తించాల్సి ఉందన్నారు. సొంత ఎజెండాలను పక్కన ≫2

## వ్యవసాయశాఖలో ఖాళీల
# భర్తీకి చర్యలు
### -మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని..ప్రతి రైతుభరోసాకేంద్రంలో ప్రస్తుతం వున్న సిబ్బందికి అదనంగా మరొకరిని నియమించనున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం ఆదివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరయిన మంత్రి కాకాణి ఈ సందర్భంగా మాట్లా ≫2

# దేశ రాజధానిలో 'నిశ్శబ్ద' దీపావళి

**న్యూఢిల్లీ:** దేశ ప్రజలు దీపావళి పండుగను ఈసారి ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో దీపావళి పండుగను సోమవారం జరుపుకోనున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఇదే రోజును తమ సిబ్బందికి సెలవుగా ప్రకటించాయి. కానీ, దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉండనున్నది.. గత కొన్నేళ్లుగా ఢిల్లీని వాయు కాలుష్యం వెంటాడుతోంది. దాంతో, ఢిల్లీ ప్రజలు దీపావళి సంబరాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఎవరైనా స్వచ్ఛందంగా జరుపుకుందామని భావించినా ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞల మధ్య అది సాధ్యంకాని పరిస్థితే.. 40 రోజులు ముందుగానే(సెప్టెంబర్ 14న) బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించింది. నిషేధం కఠినంగా అమలు జరిగేలా చూడటం కోసం 408 బృందాలతో పటిష్ఠ నిఘాను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.



24-10Pg3exHMNWJQE:Layout 1 10/24/22 11:29 PM Page 1



# లోన్ యాప్‌లో రుణం తీసుకోవడమే పాపమా!



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ యతీంద్రలు

### రూ.6 వేలు రుణం పొంది రూ.20 వేలు చెల్లించినా తప్పని వేధింపులు

### పోలీసులను ఆశ్రయించిన బాధిత మహిళ

### నలుగురు నిందితులను అరెస్టు చేసిన టుటౌన్ పోలీసులు

**చిత్తూరు, అక్టోబరు 23 ప్రభాతవార్త:** లోన్ యాప్స్ ద్వారా రుణం తీసుకోవడమే ఓ మహిళ చేసిన తప్పుగా మారింది. 6 వేల రూపాయల రుణం తీసుకొని వడ్డీతో కలిపి 20 వేల రూపాయలు తిరిగి చెల్లించినా లోన్ యాప్స్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఆమె నుండి మరింత డబ్బులు వసూలు చేయాలని వేధించడం ప్రారంభించారు. తమకు డబ్బులు చెల్లించకుంటే మార్ఫింగ్ నగ్న ఫోటోలను బంధుమిత్రులకు పంపుతామని బెదిరించడంతో ఆ మహిళ చిత్తూరు టుటౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేపట్టిన టుటౌన్ పోలీసులు మహిళలు లోన్‌యాప్స్ పేరుతో వేధిస్తున్న నలురుగు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆదివారం చిత్తూరు టుటౌన్‌లో ఇన్స్‌పెక్టర్ యతీంద్రతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ లోన్ యాప్స్ వేధింపుల వ్యవహారంను వివరించారు. చిత్తూరు నగరం గిరింపేటకు చెందిన ఓ మహిళ క్లియర్ లోన్ యాప్ ద్వారా ఈ ఏడాది మార్చి 22న పొందింది. ఈ మొత్తంకు వడ్డీతో కలిపి ఆమె మార్చి 29వ తేదీ నాటికి 10,170 రూపాయలు చెల్లించింది.

అయినప్పటికీ కొంతమంది క్లియర్ లోన్ యాప్‌లో పని చేసే సిబ్బంది లోన్ మొత్తం తమకు చేరలేదని ఆమెను పదే పదే వేధిస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ అసభ్య కరమైన మెసేజ్‌లు పంపుతూ ఆమె ఫోటోను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలుగా మార్చి ఆ ఫోటోలను ఆమె బంధుమిత్రులకు పంపి ఆమె నుండి 20,840 రూపాయలను వసూలు చేశారు. ఈ వేధింపులు తట్టుకోలేక ఆమె చిత్తూరు టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు సీరియస్‌నెస్ గుర్తించిన ఎస్పీ రిశాంత్‌రెడ్డి సత్వరం కేసు చేధించి బాధిత మహిళకు న్యాయం చేయాలని చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డిని ఆదేశించడంతో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంద్రలతో పాటు ఎస్ఐలు మల్లికార్జున్, లోకేష్, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నలుగురు నిందితులను పట్టుకొని వారినుండి 20 వేల రూపాయలు, ఒక లాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో నిందితులుగా వున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన దేవేంద్రకుమార్(25), ధర్మేంధర్ సింగ్ (26). ప్రశాంత్‌గౌతమ్ (23), హర్యానాకు చెందిన లిలూశర్మ(27)ల కదలికలనుఫోన్ నెంబర్లు, వాట్సాప్ నెంబర్లు, బ్యాంకు అకౌంట్ల ఆధారంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గుర్తించారు. ఈ క్రమంలో బాధిత మహిళ నుండి మరింత ఎక్కువ డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించిన ఈ నలుగురు నిందితులు శనివారం మధ్యాహ్నం చిత్తూరు రైల్వే స్టేషన్‌కు వచ్చారని పోలీసులు గుర్తించారు.

పోలీసులు రంగంలోకి దిగి నలుగురు నిందితులను అరెస్టు చేసి విచారించగా ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. ఈ కేసులో వున్న నలుగురు నిందితులు వివిధ లోన్ యాప్స్ కంపెనీలో పని చేసి ఆ అనుభవంతో ఒక గ్రూప్‌గా ఏర్పడి సదరు కంపెనీల్లో రుణాలు పొందిన వారి జాబితాను దొంగలించారు. వీరు క్లియర్ లోన్, ఇసీ క్రెడిట్, రూపీవే, పేమీ లోన్, ఏఎలోన్, గోల్డెన్ రూపీ, జితూలోన్, పిర్మమెంట్ కాయిన్‌లోన్ అనే తప్పుడు యాప్స్ నుండి రుణాలు తీసుకొన్న వ్యక్తులు రుణం చెల్లించలేదని, దూషిస్తూ అసభ్య పదజాలంతో వేధిస్తూ, అసభ్యకరమైన మెసేజ్‌లు పంపి రుణం తిరిగి చెల్లించకుంటే రుణం పొందిన వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలుగా మార్చి బంధుమిత్రులకు వారి నగ్న చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపుతామని రుణం పొందిన వారి నుండి భారీగా డబ్బులు వసూలు చేసేవారు. పోలీసులు ముద్దాయిల సెల్‌ఫోన్లు పరిశీలించగా వారి వద్ద లోన్ తీసుకొన్న సుమారు 3 వేల మంది కస్టమర్ల జాబితా వెలుగు చూసింది.

ఈ సెల్ ఫోన్లలో పలు కస్టమర్లకు సంబంధించి నిందితులు మాట్లాడిన అసభ్య పదజాలంతో పాటు అసభ్యకరమైన మెసేజ్‌లను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంత్ర, ఎస్ఐలు మలికార్జున్, లోకేష్‌లు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంద్ర, ఎస్ఐలు లోకేష్, మల్లికార్జునలు, సిబ్బంది గోవిందరావు, జయచంద్ర, ధరణి కుమార్, సుధీర్, రాజేష్, శివకుమార్‌లను చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.



# నేడు దీపావళి ఆస్థానం

### ఆర్జితసేవలు రద్దు, రేపు ఆలయం 12గంటలు మూసివేత

**తిరుమల,అక్టోబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నేడు సోమవారం "దీపావళి ఆస్థానం" శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్ప స్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు.

సేనాధిపతి విశ్వక్సేనులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు.

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగుతారు.

దీపావళి ఆస్థానంతో ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది. కాగా రేపు సూర్యగ్రహణం కారణంగా 12గంటలు ఆలయాన్ని మూసివేయనున్నారు. మంగళవారం ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు.

# 25న శివయ్యకు శాంతి అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గ్రహణ కాలాల్లో శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈనెల 25న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయు లింగేశ్వరుని సన్నిధిలో 'శాంతి అభిషేకాలు' నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం ఆలయ కార్యనిర్వహాణాధికారి వి కె సాగర్‌బాబు మాట్లాడుతూ శాంతి అభిషేకాల్లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని దోషాలను పోగొట్టుకోవాలని సూచించారు. ఆలయ అర్చకులు, పారోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి పూజలు, అభిషేకాలు జరపటం ఆనవాయితి అని వివరించారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో మాత్రం గ్రహణ కాలంలో అభిషేకాలు జరిపి శాంతి చేకూర్చటం జరుగుతుందన్నారు. స్థానిక అర్చకులు అందించిన సమాచారం మేరకు గ్రహణం అంటే ఇబ్బంది అని అర్థం. సమస్య వచ్చినపుడు నివృతి అవసరం అని కాబట్టి గ్రహణం సమయంలో 'శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి అని ఈ నేపథ్యంలో ఈనెల 25న మంగళవారం సాయంత్రం 5.11 గంటల నుంచి 6.27వరకు సూర్యగ్రహణం కాబట్టి స్పర్శ కాలంలో సాయంతం 5.11 గంటలకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి, స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తామన్నారు.

స్పర్శకాలం సాయంత్రం 5.11 గంటలని మధ్య కాలం సాయంత్రం 5.46 గంటలని, మోక్షకాలం సాయంత్రం 6.27 గంటలని వివరించారు. అయితే ఆలయంలో యథావిధిగా అభిషేకాలు, రాహుకేతు దోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందన్నారు. నాల్గవ కాలం అభిషేకం దేవస్థానం నిర్వహిస్తామన్నారు.



### శారదా పీఠాధిపతిని దర్శించిన

# మాజీమంత్రి శిద్దా

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 23, ప్రభాతవార్త :** హైదరాబాద్ చందానగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సముదాయంలో విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర స్వామి వారిని దర్శించుకొని వారినుంచి ఆశీస్సులు అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవ రావు ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశీర్వదించి స్వామి వారి శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు.

# ఆధ్యాత్మిక నగరంలో పడకేసిన పర్యాటక కేంద్రం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచయాత్రాస్థలంగా, ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రంగా అలరారుతున్న తిరుపతిలో పర్యాటకకేంద్రం పడకేసిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లు పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాల్సిన తిరుపతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపణలు లేకపోలేదు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. తిరుపతిలో అందుకు తగ్గట్లు పర్యాటకశాఖ కూడా 10వేలమందికి సరిపడేలా హోటల్‌ను నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించి ఐదంతస్థుల భవనాన్ని నిర్మించింది. తిరుపతి అలిపిరి సమీపంలో రుయా ఆస్పత్రి వద్ద సుమారు 14కోట్ల రూపాయలు వ్యయంతో పర్యాటకశాఖ హోటల్ భవనాలను నిర్మించింది. అయితే ఈ భవనాలు పూర్తికాకుండానే ఎక్కడ పనులు అక్కడ అర్థాంతరంగా ఆగిపోయాయి. సాక్షాత్తు

### హరిత హోటల్స్ ప్రాధాన్యత ఏదీ?

జిల్లాకు చెందిన పర్యాటక శాఖామంత్రి, నగరి ఎమ్మెల్యే ఆర్‌కె రోజా ఉన్నా ఈ పర్యాటకశాఖ అభివృద్ధిపై. భక్తులకు, యాత్రికులకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టలేదని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం కావడం..ఇక్కడకు 60వేలమంది వరకు భక్తులు,యాత్రికులు వస్తున్నారు. వీరికి తిరుమలలో వసతి సదుపాయాలు సరిపోవడం లేదు. తిరుపతిలోనే వసతి కల్పించేలా టిటిడి యోచన చేస్తోంది. ఇప్పుడు అందుకు తగ్గట్లు పర్యాటకశాఖ కూడా తమకు చెందిన సొంత స్థలాలు అలిపిరి జూపార్కు మార్గంలో ఖాళీస్థలం ఉంది. ఈ స్థలంలో "ఫంక్షన్‌హాల్, కన్వెన్షన్ సెంటర్"లు ఏర్పాటుచేసి తిరుమలలో వివాహాలు చేసుకోలేని వారు తిరుపతిలో శ్రీవారి పాదాలచెంత వివాహాలు జరిపించుకునే సదుపాయం కల్పించవచ్చు. దీనివల్ల పర్యాటకశాఖకు ఆదాయం కూడా చేకూరుతుంది. తిరుపతిలో పర్యాటకశాఖ అభివృద్ధి జరిగితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 5వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. తిరుపతి నగర శివార్లలో ప్రైవేటు హోటల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పర్యాటకశాఖ తమవంతుగా హోటళ్ళు, భవనాలను నిర్మించి యాత్రికులకు సదుపాయం కల్పించగలిగితే ఆదాయం కూడా రెట్టింపవుతుంది.

సంబంధిత శాఖామంత్రిగా ఆర్‌కె రోజా ఆ దిశగా చూడాల్సిన అవసరం ఉందని పలువురు యాత్రికులు కోరుతున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో హరిత హోటళ్లు పనిచేయకపోయినా మంత్రి చర్యలు తీసుకోవడంలేదని నవీన్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. తిరుపతి పరిసరాల్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హరిత హోటళ్ల నిర్మాణం, యాత్రికులకు వసతి సదుపాయాంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పలువురు కోరుతూన్నారు.

# కట్టలేరు వాగుపై త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే కె.రక్షణనిధి వెల్లడి

**ఎ కొండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26కోట్ల వ్యయంతో అతి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఈ కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేది మేమే.. పూర్తి చేసేదికూడా మా ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. గత మూడేళ్ల నుండి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు వరదలకు వంతెన రహదారి ధ్వంసం కావడం, ప్రజల సౌకర్యార్ధం తాత్కాలికంగా పునర్నిర్మించడం జరిగిందన్నారు. ఈ కట్టలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం అంశంపై గత



తెలుగుదేశం ప్రభుత్వం హామీలను గుర్తు చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఆరోపణలను ఎమ్మెల్యే రక్షణనిధి తీవ్రంగా ఖండించారు. నూజివీడు - గంపలగూడెం ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిపై ఉన్న ఈ కట్టలేరు ఏరుపై ఈ ప్రాంత ప్రజలు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారం రోజుల్లో రాకపోకలు సాగించే విధంగా వంతెనపై తాత్కాలిక రోడ్డు (అప్రోచ్) నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు.



# ఏడుకొండలు భక్తులతో కిటకిట

**తిరుమల,అక్టోబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనం కోసం 12గంటలు సమయం పడుతోంది. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# లంపీస్కిన్ నివారణకు 25 వేల వ్యాక్సిన్ డోసులు

### ఇన్‌చార్జి డిప్యూటీ డైరక్టర్ డి.యస్.ఎన్.ప్రసాద్



**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈనెల 20 తేదీన వార్త మెయిన్‌లో వచ్చిన " అల్లూరి జిల్లాలో లంపీస్కిన్" అంటూ వచ్చిన వార్తకు పశువైద్యశాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పందించారు. వ్యాక్సిన్ లేకుండా తెల్లజాతి పశువుల శరీరంపై భాగంలో బొబ్బలు వచ్చిపుండ్లుగా మారుతున్నాయంటూ వార్తలో వెల్లడించడం జరిగింది. 22 తేదీన ఈవ్యాధి నివారణకు 25 వేల గోట్ పాక్స్ అనే వ్యాక్సిన్ వచ్చిందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో ఒక లక్ష తెల్లజాతి పశువులు ఉండగా, 25 వేలు గోట్ పాక్స్ వ్యాక్సిన్ డోసులు మొదటవిడతగా వచ్చాయన్నారు. 11 మండలాల్లో 128 మంది సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారన్నారు. 11 మండలాల్లో పశువైద్యులు కొరత ఉందన్నారు. 19 మంది వైద్యులకు ఏడుగురు మాత్రమే వైద్యులు ఉన్నారన్నారు. మిగతా వ్యాక్సిన్ కాకినాడ వస్తుందని, అక్కడకు వెళ్లి తీసుకుని వస్తామని డా.డి.యస్.యన్.ప్రసాద్ వెల్లడించారు. లంపీస్కిన్ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరానికి గురై మేతను తినవని అన్నారు. 23 తేదీన రాజవొమ్మంగి మండలంలో గల గింజర్తి, తంటికొండ, సుబ్బంపాడు, చికిలింత, రాజవొమ్మంగి, దోనెలపాలెం గ్రామాల్లో సుమారు 250 తెల్లజాతి పశువులకు గోట్ పాక్స్ వాక్సిన్ వేసినట్లు రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఆగూరి శుభలక్ష్మి, సవిరాల చంద్రుడు, చీడి శివ,ఆర్ఎల్‌యు అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ సహాయకులు సోముల కిషోర్, ప్రవీణ్, రవి, చిన్నయ్య పాల్గొన్నారు.

# షార్‌లో అందరి చూపు మిట్టల్ పైనే

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహిస్తే అందరి కళ్లు మాత్రం వన్‌వెబ్ ఇండియా భాగస్వామి సునీల్ భరత్ మిట్టల్‌పై పడింది. భారతదేశానికి చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ ఫౌండర్ మరియు ఛైర్మన్ అయిన మిట్టల్ ఈ ప్రయోగంలో కీలకంగా మారారు. యూకేకి చెందిన వన్‌వెబ్ ఇండియా సంస్థ భాగస్వామి అయిన ఆయన శ్రీహరికోటకు కుటుంబ సమేతంగా వచ్చి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్‌తో పాటు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అర్ధరాత్రి దాటడంతో మీడియా ప్రతినిధులు ఆయనకు హ్యాపీ బర్త్‌డే చెప్పారు.

ఆదివారం ఆయన పుట్టిన రోజు. షార్‌లోనే ఒక గెస్ట్ హౌస్‌లో ఆదివారం కుటుంబ సన్నిహితుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్‌వీఎం3 ఎం2 రాకెట్ నమూనాతో కూడిన కేకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సునీల్‌మిట్టల్‌కు పలువురు శాస్త్రవేత్తలు కూడా శుభాకాంక్షలు తెలిపారు.



ఆదివారం పుట్టిన రోజు సందర్భంగా రాకెట్ నమూనాతో కూడిన కేకు వద్ద సునీల్ మిట్టల్

ఒక ప్రముఖ సంస్థ యజమాని అయిన సునీల్‌మిట్టల్ ఆధ్వర్యంలో దేశంలో 5జీ వంటి సేవలు మరింత అందుబాటులోకి వచ్చేందుకు ఈ ఉపగ్రహాల ప్రయోగం కారణమవుతుందని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# తిరుమల బస్సులకు ఏదీ ప్రత్యేకత!




### శంఖు చక్రనామాలు కనుమరుగు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ప్రయాణీకులను చేరవేసేందుకు ప్రధాన మార్గాలైన ఆర్టీసి బస్సులు కీలకం. సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న దర్శనానికి గతంలో దేశంలోని అనేకప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే సామాన్య భక్తులు సులభంగా కొండకు నడిచే ఆర్టీసి బస్సులను గుర్తించేలా ,బస్సు ముందుభాగంలో శంఖుచక్రంనామాలు ఉండేవి. ఈ గుర్తులతోనే ఒకప్పుడు సామాన్య భక్తులు, గ్రామీణప్రాంత ప్రజలు తిరుమల బస్సు అంటూ ఠక్కున గుర్తుకొచ్చేలా ఉండేది. ఈ గుర్తులను ఆర్టీసి అధికారులు రానురాను చెరిపివేసేలా పనితీరు మారింది. ఇప్పుడు ఆపదమొక్కుల వాడు... అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వీరిలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తుల్లో ఊరిపేర్లున్న బోర్డులు చదవలేనివారు ఉంటారు. అలాంటి వాళ్ళు సులభంగా తెలుసుకునేలా గతంలో ఆర్టీసి అధికారులు తిరుమల-తిరుపతి మధ్య నడిచే బస్సులకే గాక ఈ డిపోల పరిధిలో బయట ప్రాంతాలు, బయటి రాష్ట్రాలనుంచి తిరుమలకు వచ్చేవాటికి కూడా శంఖుచక్రనామాలు గుర్తు ఉండేవి. ఈ గుర్తులను బట్టి కొండ బస్సు అనే వారు. దీంతో కొండకు నడిచే ఆర్టీసి బస్సులను సులభంగా గుర్తించె వారు. అయితే ఆర్టీసి బస్సుల్లో మార్పులు, ఏడాదికేడాది కొత్త బస్సులు వస్తున్నా ఆచారం మాత్రం పాటించడంలేదు. పూర్తిగా భక్తి భావం మరచిపోయి భక్తులకు తిరుమల బస్సులు తెలిసేలా చూడాల్సిన వాళ్లు ఏదో మొక్కుబడిగా ఆదాయం వస్తే చాలని బస్సులను నడుపుతున్నారు. తిరుమల-తిరుపతి మధ్య ప్రస్తుతం 450వరకు ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. ఇందులో తిరుమల డిపో, తిరుపతి, అలిపిరి, మంగళం డిపోలు స్థానికంగాఉన్నా పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి. చిత్తూరు 1,2, డిపోలు, పలమనేరు, కుప్పం, మదనపల్లి 1,2 డిపోలు, పుంగనూరు,వెంకటగిరి, గూడూరుడిపోల నుంచి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నేరుగా తిరుమలకు రాకపోకలు ఉన్నాయి. ఈ బస్సులను గ్రామీణప్రాంత ప్రజలు గుర్తించేలా శంఖుచక్రనామాలు ఉండాలి. అయితే ఇవన్నీ కనుమరుగయ్యాయి. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులకు శంఖుచక్రనామాలు గుర్తులేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# సిఎం జగన్‌కు ఆర్.నారాయణమూర్తి కృతజ్ఞతలు

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వివిధ రంగాల్లోని ద్రష్టలకు అందిస్తున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య పురస్కారం చలనచిత్రరంగంలో విఖ్యాతదర్శకులు, నటులు కె.విశ్వనాధ్, ఆర్.నారాయణ మూర్తిలకు లభించాయి. ఈ పురస్కారం తనకు రావడం పట్ల డైరెక్టర్, కథానాయకుడు, సంగీత దర్శకుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి స్పందించారు. తనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ గర్వించదగిన మహా దర్శకులు కళా తపస్వి కె.విశ్వనాధ్‌తో పాటుగా తనకు ఈ అవార్డు పట్ల సిఎం జగన్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంప్రదాయకరీతి, సాహిత్య,సంగీత కళా విశిష్టతను వివరిస్తూ తనదైన రీతిలో సామాజిక అభ్యుదయ సందేశాన్ని అందించిన దిట్ట విశ్వనాధ్, అదే సందర్భంలో వర్తమాన సామాజికంశాలపై కథలను ఎంచుకుని చిత్రాలను నిర్మించడంలో ఆర్.నారాయణమూర్తి నేర్పరి. పెట్టుబడిదారీ విధానాలు, బహుళ జాతి సంస్థల పెత్తనం, రైతుల దీనత్వం, నిరుద్యోగం, విప్లవం తదితరంశాలను అంతర్లీనంగా తీసుకుని ఆర్.నారాయణమూర్తి 30దాకా చిత్రాలు నిర్మించారు. దాసరి నారాయణరావు ద్వారా వెండతెరకు పరిచయం చేసిన ఆర్,నారాయణమూర్తి ఆయన దర్శకత్వంలో వచ్చిన నీడద్వారా గుర్తింపు పొందారు. అనంతరం అర్ధరాత్రి స్వాతంత్ర్యం చిత్రాన్ని తానే దర్శకుడుగా నిర్మించారు. దర్శకుడు టీ,కృష్ణ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారు. ఆయన పలు చిత్రాలు సామాజికంశాలుగానే నిర్మించారు. ఆయన చిత్రాలు స్టార్స్‌గా వెలుగొందుతున్న కథానాయకుల చిత్రాలకు మించి కలెక్షన్లు సాధించిన సందర్భంగా ఉన్నాయి, ఇటీవల కొంత కాలం నుంచి ఆయన చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించడంలేదు. ఆయన తనదైన శైలిలో సినిమాలు నిర్మిస్తున్నారు. తన కంటూ సొంత ఇల్లులేకుండా అద్దె ఇంట్లో సామాన్యజీవితం గడుపుతున్నారు. ఆయన వివాహం చేసుకోలేదు. నారాయణమూర్తి చిత్రాల ద్వారా తెలంగాణా, శ్రీకాకుళం సాయుధ పోరాటాల సందర్భంలో విరివిగా ఆనాటి ఉద్యమ కళాకారులు పాడిన పాటలు విశేష ప్రచారం లభించింది. సుబ్బారావు పాణిగ్రాహి రచించిన విప్లవ కమ్యూనిస్టు ప్రజా కళాకారులు ఆలపించే "ఓ అరుణ పతకామా" నారాయణమూర్తి చిత్రాల ద్వారా సైద్ధాంతికంశాలకు భిన్నంగా ప్రజాగీతంగా మారింది పీపుల్‌స్టార్‌గా పిలువబడే నారాయణ మూర్తికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

వార్త

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనజాలదు.

–నెహ్రూ

# బ్రిటన్ అస్థిరతకు 'బ్రెగ్జిట్' బీజం

ఆర్థికవ్యవస్థను పునరుజ్జీవింప చేస్తానని, బ్రిటన్ ఆర్థికవృద్ధికి బాటలు వేస్తామని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టి ప్రజల జీవన వ్యయాలను తగ్గించేదిశగా ప్రణాళికలు వేస్తామని హామీలు కుమ్మరించి పదవిలోకి వచ్చిన లిజ్‌ట్రస్ ఆచరణలో విఫలం కావడం ఇపుడు మళ్లీ కొత్తనేత ఎన్నికకు మూలం అయింది. 45రోజులకే రాజీనామా చేసిన, ప్రపంచ రికార్డు మాత్రం సొంతం చేసుకోగలిగిన లిజ్‌ట్రస్ తన సొంత కన్సర్వేటివ్ పార్టీనుంచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనడం, అవిశ్వాసం ఎదుర్కొనేందుకు చేరువకాబోతున్న తరుణంలో రాజీనామా చేసి ఒకవిధంగా తన ప్రతిష్టను కాపాడుకోగలిగింది. అయితే ఇపుడు బ్రిటన్ కొత్తప్రధాని ఎన్నిక మళ్లీ చిక్కుముడులతో కూడుకుని ఉంది. గత ప్రధాని బోరిస్ జాన్సన్‌పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. ఆయన రాజీనామాకు కారణంగా బోరిస్ మద్దతుదారులు పేర్కొంటున్న భారతీయ మూలాలున్న ప్రజాప్రతినిధి మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్‌తోపాటుగా మరి కొందరి పేర్లువస్తున్నాయి. వాస్తవానికి బ్రెగ్జిట్‌తోనే బ్రిటన్‌లో రాజకీయ అస్థిరతకు బీజం పడింది. ఆరేళ్లలో ఐదుగురు ప్రధానులు మారినా అస్థిరత మాత్రం ఎక్కడా తెరమరుగు కాలేదు. నేతల తీరు మారలేదు. ప్రస్తుతం ఉన్న వారిలో రిషిసునక్‌పేరు వినిపిస్తున్నా బోరిస్ జాన్సన్ గద్దెదిగడానికి రిషి ఒక్కరే ప్రధాన కారకులని, అసమ్మతికి బీజం వేసి అస్థిరతకు కారణం అయ్యారన్న విమర్శలు ఆయనపై ఉన్నాయి. దీనితో ఎక్కువమంది పార్టీ ఎంపిలు సునక్ ప్రధానిగా స్వీకరించేందుకు సుముఖంగా లేరు. పార్టీగేట్ కుంభకోణంలో ఇరుక్కుని టోరీ ఎంపిల అసమ్మతికి కారణమై రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్‌తోపాటు పెన్నీ మోర్డాంట్ మరికొందరి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఇపుడు మళ్లీ పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతారా? లేక మరోసారి అభిప్రాయసేకరణతో టోరీ ఎంపిల సమ్మతితో మరొకరిని నామినేట్ చేస్తారా అన్నది సందిగ్ధంగా ఉంది. ఇపుడుప్రధానిగా ఎవరు పదవిని చేపట్టినా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం, ద్రవ్యోల్బణం అరికట్టి ప్రజల సంక్షేమానికి బాటలువేసే ప్రతినిధి అవసరం. అలాగే బ్రెగ్జిట్ అనంతర పరిణామాలను సులువుగా అధిగమించే సత్తాశక్తి సామర్థ్యాలున్న నేతకావాలి. ఆర్థిక వ్యవస్థపై సంపూర్ణ అవగాహన, పరిపాలన అనుభవంతోపాటు దౌత్యబంధాలు, విదేశీ వాణిజ్యబంధాలు ఎక్కువ నెరపగలిగే నిపుణుడు ఇపుడు బ్రిటన్‌కు అవసరం. ఒకప్పుడు దేశాలను ఏలిన రాజ్యంగా ఉన్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరత చోటుచేసుకుంది. ప్రధాని పదవిలోకి ఎవరు వచ్చినా మూణ్ణాళ్ల ముచ్చటగానే మారిపోతోంది. కేవలం ఆరేళ్ల వ్యవధిలో ఐదుగురు ప్రధానమంత్రులు గద్దెనెక్కారు. దిగిపోయారు. 2016లో బ్రెగ్జిట్ ఓటింగ్ జరిగిన తర్వాత నాలుగో ప్రధానిగా ఇపుడు లిజ్‌ట్రస్ రాజీనామాల జాబితాలో ఉన్నారు. లోపభూయిష్టంగా ఉన్న రాజకీయ వ్యవస్థకారణంగానే ఈ అస్థిరతకు కారణం అవుతున్నదని రాజకీయ పండితుల అంచనాలకు తగ్గట్లే బ్రిటన్‌రాజకీయాలు సాగుతున్నాయి. ఈ అనిశ్చితి మొత్తం బ్రెగ్జిట్ రిఫరెండమ్‌నుంచే ప్రారంభం అయింది. డేవిడ్ కేమరూన్ హయాంలో చెప్పుకోదగ్గ మార్జిన్‌తోనే యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగేందుకు నిర్ణయించుకున్నా ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రులెవ్వరూ కూడా స్థిరంగా లేరు. కేమరూన్ తర్వాత వచ్చిన థెరెస్సామే పరిస్థితి కూడా అంతే. పార్లమెంటులో బ్రెగ్జిట్‌డీల్ ఆమోదం పొందేలా చేసుకోవడంలో ఆమె విఫలం కావడంతోపాటు ఆమె సొంతపార్టీలోని యూరోప్ వ్యతిరేక వర్గం కూడా ఆమె గద్దెదిగడానికి కారణం అయింది. ఆ తర్వాత వచ్చిన బోరిస్‌జాన్సన్ బ్రెగ్జిట్‌పరంగా కొంతమేర సఫలీకృతం కాగలిగారు. పాలనపరంగా సమర్థవంతంగానే ఉన్నా కరోనా కాలంలో ప్రజలకు భృతి కల్పించలేకపోవడం, కరోనా నిబంధనలు ఉల్లంఘించి ప్రైవేటు పార్టీలు నిర్వహించడం, పాల్గొనడం వంటి వాటితో ఆయన తీవ్ర విమర్శలకుగురై గద్దెదిగారు. అదేదారిలో ఇపుడు లిజ్‌ట్రస్ బాధ్యతలు స్వీకరించి ఎన్నికయ్యే ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు. అందువల్లనే టోరీ ఎంపిల విశ్వాసం కూడా కోల్పోయారు. తాము సరైన వ్యక్తికి ఆమోదం తెలపలేకపోయామన్న భావన వారిలో వ్యక్తం అవుతోంది. అయితే బోరిస్ గద్దెదిగడానికి పరోక్ష కారణం అయిన రిషిసునక్‌ను ఎన్నుకోవడానికి వారంత సుముఖంగా లేరు. భారతీయ మూలాలే ఆయనకు ఎసరుపెడుతున్నాయనిపిస్తోంది. అభిప్రాయ సేకరణతోపాటుమీడియా చర్చలు వంటివాటి తర్వాత టోరిఎంపిల ఓటు కూడా ఇపుడు ప్రధాని ఎన్నికకు కీలకం. ఆ దిశగా ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చిన బోరిస్ ఎన్నికవుతారా? పెన్నీ మోర్డాంట్ లేదా రిషిసునక్ ఎవరికి బ్రిటన్ ప్రజలు మొగ్గుచూపిస్తారన్నదే ఇపుడు చర్చనీయాంశం అవుతోంది. మాజీ రక్షణ, వాణిజ్య శాఖల జూనియర్ మంత్రిగా ఉన్న మోర్డాంట్ బ్రెగ్జిట్‌కు వీరు మద్దతుదారుగా కొనసాగారు. బ్రిటన్ పార్లమెంటరీ పార్టీనేతగా ఉన్నప్పటికీ అనుభవరాహిత్యం ఎక్కువన్నది ఆమెపై వస్తున్న ప్రధాన విమర్శ. ప్రస్తుత ఆర్థిక మంత్రి జెరెమీ హంట్, మాజీ కేబినెట్ మంత్రి మిచేల్ గోవ్, రక్షణ మంత్రి బెన్ వాలెస్‌లు వంటివారిపేర్లుతెరపైకి వస్తున్నా కన్సర్వేటివ్‌పార్టీలో మాత్రం ఆర్థికవ్యవస్థను చక్కదిద్దగలిగే నైపుణ్యం ఉన్న నేతకే మొగ్గుచూపిస్తోంది. ఆ దిశగా చూస్తే రిషిసునక్ ఒక్కరే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు. అయితే ఆయన ఎన్నిక కన్సర్వేటివ్ పార్టీలో ఒక వర్గం ఎంపిలు ఆమోదిస్తారా లేక ప్రత్యామ్నాయంగా పెన్నీమోర్డాంట్‌ను తెస్తారా లేక మళ్లీ బోరిస్‌కే పగ్గాలు అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. మొత్తంగా చూస్తే బ్రెగ్జిట్ తర్వాత నుంచే బ్రిటన్‌లో రాజకీయ అనిశ్చితి మరింత పతాకస్థాయికి చేరిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు.



మహాత్మాగాంధీ

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

## ప్రజావాక్కు



### బ్యాంకుల రుణమాఫీ కుంభకోణాలు

సంస్కరణల పిమ్మట మన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ఆశ్రిత పారిశ్రామికవేత్తలకు చౌకగా వందల ఎకరాల ప్రభుత్వ భూములను, ప్రకృతి సంపదను అతి చౌకగా కట్టబెడుతుంటే, ప్రభుత్వ బ్యాంకులేమో ఆభూములు, వారిఆస్తులపై తగిన తనిఖీలుచేపట్టకుండా, వాటిని తనఖాపెట్టుకొని ఉదారంగా వందల, వేల కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నాయి. ఈ రుణాల మంజూరులో తెరచాటున ఎంతోఅవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. ఇక బకాయిలు తీర్చగలిగే స్థాయిలోనున్న పెద్దలు కూడా పిల్లిగుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందన్న సామెతలా కొందరు బ్యాంకు అధికారుల సాయంతో ఆ సంస్థ ఆస్తులు, ఆదాయం మరో సూట్‌కేస్ సంస్థలకు బదలీ చేసి దివాలా తీసినట్టుచూపిరుణమాఫీలు చేయించుకోవడం ఎక్కువైంది. కోట్లాది రూపాయల అవినీతిముడుపుల మాయలో ఉన్న ఉద్యోగులపైకూడా సస్పెన్షన్‌లు, డిస్మిసులు మాత్రమేగాకక్రిమినల్ చర్యలు చేపడితేనే భవిష్యత్తులో ఈ మోసాలకు కళ్లెంపడుతుంది.

–తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### రైతులు కడుతున్న పన్నుల మాటేమిటి?

ఈ మూడున్నరేళ్లలో రైతులకు లక్ష33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి చెబుతున్నారు. రైతులు వ్యవసాయానికి వినియోగించే ప్రతి వస్తువుమీద ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. అలాగే వారి కుటుంబ అవసరాలకు ఖరీదుచేసే ప్రతివస్తువు మీదప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంది. వారి వ్యవసాయ ఉత్పత్తుల మీద కూడా ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ఆదాయం వస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు ఎంతో నష్టపోతున్నారు. ప్రభుత్వం వారికి చేస్తున్న సహాయం నామమాత్రమే. ప్రచారం మాత్రం ప్రభుత్వమే రైతు కుటుంబాలను పోషిస్తున్నట్లు చేసుకుంటున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మభ్యపెట్టే లెక్కల గారడీలు రైతులకు స్వాంతన చేకూర్చవు.

–జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రూపాయి ఎందుకు బలపడడం లేదు?

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు రూపాయి విలువ తగ్గడం కాదు, డాలర్ బలపడుతోందని ఓ విచిత్రమైన విశ్లేషణ ఇచ్చారు. ఇప్పటివరకు ఏ ఆర్థిక మంత్రి ఇలాంటి గొప్ప విశ్లేషణలు ఇచ్చిన దాఖలాలు లేవు. అయితే సామాన్యులకు అర్థంకానిదేమంటే రూపాయి ఎందుకు బలపడడం లేదు అని. భక్తులు ఎవరైనా ఈ సందేహాన్ని తీర్చగలరు!

–జి.భారతి, కృష్ణాజిల్లా

### అమలు కాని వాగ్దానాలు

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాగితాలకే పరిమితమైపోయి ఎటువంటి సత్ఫలితాలనివ్వకపోవడం ఆందోళనకరం. కరోనానేపథ్యంలో వరుసగా రెండేళ్ల స్కూళ్లు మూత, ఆన్‌లైన్ బోధనలతో విద్యార్థుల శక్తి సామర్థ్యాలు బాగా తగ్గాయి. ప్రైమరీ విద్యార్థులు బేసిక్స్ కూడా మరిచిపోవడంతో వారిని గాడిన పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశిక్షణా తరగతులు ప్రారంభించింది. టీచర్లకు శిక్షణ పూర్తి చేసినా అవి విద్యార్థులపై ఎలాంటి మంచి ప్రభావం కనబడడం లేదు. ఇప్పటివరకు వివిధ విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి వారి స్థాయి పెంపు కోసం బోధనా ప్రణాళిక సిద్ధం కావాల్సి ఉండగా ఈకార్యక్రమం ఎక్కడా అమలుకావడం లేదన్న నివేదికలు విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరిని తెలియచేస్తున్నాయి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు!

రాష్ట్రంలో పాలక పార్టీ ఎన్నికలకుముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, శరవేగంగా అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి మరల వెనక్కి తీసుకున్నారు. న్యాయస్థానంలో ఒకటి చెబుతారు, చట్టసభలో మరొకటి, బహిరంగ వేదికలపై అందుకు విరుద్ధంగా మాట్లాడుతారు. వాస్తవానికి రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసి, ఆపైన రాజ్యాంగంలో రాజధానిలేదని సొల్లు కబుర్లు చెబుతారు. రాజధాని లేకుంటే రాజ్యసభలో శాసనసభకు అధికారం ఇవ్వమని ప్రైవేట్ బిల్లు ఎందుకు పెట్టారు? మూడు రాజధానులంటూ వికృతవిన్యాసాలెందుకు? ఈ దుష్ట పాలకులు ఓట్లేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారు.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మేడిపండు ప్రచారం!

రాష్ట్రంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు అమోఘమైన సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర పాలకులు మన రాష్ట్రానికి వచ్చే ఇతర రాష్ట్రాలు, దేశాలవారికి ప్రచారం కోసం అబద్దాలు చెప్పడం సిగ్గుచేటు. వాస్తవానికి పలు కేంద్రాలు భవనాల అద్దెలు కూడా చెల్లించలేక మూతపడుతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు అంతంత మాత్రమే! చాలా చోట్ల అవకతవకలు, అక్రమాలుకూడాచోటు చేసుకుంటున్నాయి. కేంద్రనిధులతో నిర్వహించే ఆర్‌బికెలకు రాష్ట్రపాలకుల ప్రచారం విచిత్రంగా ఉంది.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముందు మునుగోడు.. తర్వాతే భారత్ జోడో

**పార్టీ మనుగడ కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సి రాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహ కరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజూర్‌నగర్, నాగార్జున సాగర్ ఉపఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్లబండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం.**



డా.సంగని మల్లేశ్వర్

దేశంలో ఓ వెలుగువెలిగిన కాంగ్రెస్ పార్టీ 'యుద్ధంలో అలసిపోయిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ'గా అభివర్ణించక తప్పదు. దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను నిర్వర్తించడంలో ఆ పార్టీ విఫలమైంది. కేంద్రప్రభుత్వంతెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడంలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష పాత్రను సరిగ్గా పోషించలేదనే విమర్శ ఉంది. రాహుల్ పాత్రను కొద్దిరోజులుగా బాహాటంగానే విమర్శిస్తూ వస్తున్న మిత్రపక్షాలకు బిజెపితో పోరాడే శక్తిగాని, నిలదీసే యుక్తిగాని లేదనేది దేశ రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఎముకలు కొరికే చలిలో నీళ్లు, నిప్పులు లేకుండా జాగరణ చేసినప్పుడే వాళ్ల చేతకాని తనం అర్థం అయింది. ఉత్తరాదిన పాగా వేసిన బిజెపి కొద్దో,గొప్పో కాంగ్రెస్ ఉన్న దక్షిణాదిన అడుగుపెట్టాలని, అందులో తెలంగాణ అడుగుపెట్టేందుకు ఉప ఎన్నికలు లక్ష్యంగా పావులు కదులుపుతుంది. దేశంలోనే కాదు బిజెపియేతర ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయం మేమే అన్న సంకేతం గెలిచి ఇతర రాష్ట్రాలకు ఇస్తుంది. కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నిత్యం అంతర్గత కుమ్ములాటలతో ఆ పార్టీ నలిగిపోతుంది. అయితే కాలం ఎవరి కోసం ఎదురు చూడదు. బిజెపిని ఎదుర్కొనేందుకు సమర్థుడు ముందుకు రావాలి. ఎనిమిది ఏళ్లుగా పాతుకుపోయిన బిజెపిని ఎదిరించే వ్యక్తి, కాంగ్రెస్‌లో దేశం అంతా వెతికినా అగుపడడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ ప్రజాస్వామ్యం, అందులో అంతర్గత కుమ్ములాటలు, ఇప్పట్లో అధికారం వస్తుందనే ఆశ సన్నగిల్లడం, పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడం, సీనియర్స్ కుట్రల వల్ల జాతీయ అధ్యక్షుడుగా ఉన్న రాహుల్ నాయకత్వంలో మూటగట్టుకున్న పరాజయాలు ఆయనను కుంగదీసింది. ఎప్పుడు పదవులతో అంటకాగిన జి–23 కోవర్టుల ప్రభావంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి బాధ్యతలు తీసుకోవడానికి ఎవరు ముందుకు రాలేదంటే అతిశయోక్తికాదేమో. సమస్యలను ముందుకు తీసుకెళ్లే అంశంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పాత్ర అసమర్థంగా నిర్వహించిదనేది నిర్వివాదం. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ పదవీ విరమణ చేసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలుగా ఉన్న సోనియాగాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గాంధేతర కుటుంబం నుండి బరిలో దించాలని జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీకి నమ్మకబంటుగా ఉన్న అశోక్ గెహ్లాట్‌ను తెరపైకి తెచ్చారు. గెహ్లాట్ అధిష్టానాన్ని ధిక్కరించి రాజస్థాన్‌లో చాపకింద నీరులా అసమ్మతి కుంపటి రగిలించడం, అనూహ్యంగా దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి తెచ్చింది. కొంతకాలంగా రాజస్థాన్‌లో ఉన్న అసంతృప్తులను బుజ్జగించడానికి చేసిన ప్రయత్నం వికటించింది. పిసిసి అధ్యక్షులుగా ఉండి అధికారంలోకి తెచ్చిన పైలట్‌ను ముఖ్యమంత్రి చేయాలనే



ఆలోచన ఆదిలోనే హంసపాదయింది. విచిత్రం ఏమిటంటే రాజస్థాన్ అసమ్మతిని బుజ్జగించి గెహ్లాట్ అధ్యక్షునిగా నిలపెందుకు సయోధ్యకు వెళ్లిన ఖర్గే పెళ్లిపీటలు ఎక్కాల్సి వచ్చింది. అందరూ ఊహించినట్లే మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా 6800 ఓట్లకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దాదాపు 137 ఏళ్ల చరిత్రలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగడం ఇదిఆరోసారి. 24 సంవత్సరాల తర్వాత గాంధేతర కుటుంబం నుండి మల్లికార్జున ఖర్గే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి చేపట్టడం ఒక ముళ్లకిరీటంలా విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అదే విధంగా రాష్ట్రాల పిసిసిలు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా నియమిస్తే సీనియర్, జూనియర్ అనే భావం కనుచూపుమేరకు అగుపించదు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇంటిపోరుతో సతమతం అవుతూ ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనుకకు అన్న చందంగా ప్రయాణం సాగుతున్నది. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుల మాటలతో చీకటిని దగ్ధం చేసే దమ్మున్న నాయకులుగా, రాష్ట్రంలో రావణకాష్టంలా రగులుతున్న అసమ్మతి కుంపటిని సమన్వయం చేసి చతికిల పడ్డ కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపాలి. మునుగోడు ఉప ఎన్నికలు జాతీయ అధ్యక్షులు ఖర్గేకు మొదటి ఎన్నికలు అయినా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మాత్రం చివరి ఎన్నికలనే చెప్పాలి. హుజురాబాద్ ఓటమితో పోల్చుకుంటే మునుగోడు అగ్నిపరీక్ష లాంటిది. జాతీయ అధ్యక్షులుగా ఖర్గే విజయం సాధించడం గౌరవం, పెద్ద బాధ్యత అని శశిథరూర్ ట్వీట్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి తీరుతామని శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మునుగోడు ఉప ఎన్నిక అటు కాంగ్రెస్ పార్టీకి మాత్రమేకాకుండా రేవంత్‌రెడ్డి సామర్థ్యానికి కూడా పరీక్షగా మారింది. రేవంత్ పిసిసి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత హుజురాబాద్‌లో డిపాజిట్ రాలేదు మునుగోడు కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం ఎలాగైనా గెలవాలని తాపత్రయపడుతుంది. సీనియర్స్‌ను కాదని ఒక సీటు ఇప్పించుకోలేని దౌర్భాగ్యం కాంగ్రెస్‌లో ఉంది. గెలవడం లేదా గౌరవప్రదమైన స్థానం దక్కనట్లయితే కాంగ్రెస్ పార్టీనే కాదు 2023లో పిసిసి అధ్యక్షులుగా ఎలిమినేట్ అవ్వడం ఖాయం. మునుగోడులో జరుగకూడనిది జరిగితే రేపురాష్ట్రంలో ఏమి ఉద్ధరిస్తారన్న విమర్శ అందరిలో దాపురించింది. అయితే పార్టీ మనుగడ కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సి రాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహకరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజూర్‌నగర్, నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్ల బండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం. మునుగోడు ఉప ఎన్నిక వెంకి పెళ్లి సుబ్బిగాడి చావుకొచ్చినట్లుగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆఖరి పరీక్షగా విశ్లేషకుల అభిప్రాయం. ●

# మూఢవిశ్వాసాలను అరికట్టేదెలా?



నీలం సంపత్

ప్రపంచంలో అత్యంత ప్రాచీన నాగరికత వెల్లివిరిసిన ఈజిప్ట్ మెసపుటేమియా సంస్కృతి తర్వాత రెండవ అత్యంత ప్రాచీన నాగరికత నడయాడిన మనదేశంలో ఇటీవల మనదేశంలో కొంతమంది ప్రజల నడవడిలో కనపడుతున్న విపరీత ధోరణులు మానవత్వానికే మచ్చగా మారుతున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రాచీన సాంస్కృతిక వారసత్వానికి శాస్త్రీయ విజ్ఞాన పునాదులున్నప్పుడు సదరు ఆచారాలూ, సాంప్రదాయాలు జాతి పునాదులను సుస్థిరం చేస్తూ జాతి అభివృద్ధికే కాదు దేశ ఔన్నత్యాన్ని విశ్వవేదికపై తిరుగులేని శక్తిగా నిలబెడతాయని చెప్పక తప్పదు. అలా కాకుండా ఏ శాస్త్రీయ ఆధారాలు లేకుండా పుక్కిటపురాణాలు, ఎలాంటి రుజువులు లేకుండా పురుషుల చెమటతో మానువుల పునరుత్పత్తి జరుగుతుందని, నేటికీ ఆధునిక వైద్యశాస్త్రంలో సైతం మందులేలేని కేన్సర్ లాంటి భయంకర రోగాలు సైతం ప్రార్థనలతో, పూజలతో మటుమాయమవుతాయని, మంత్రాలు, మాయలతో శతృవులను చంపొచ్చనే అభూత కల్పనలూ, అవాస్తవిక వాదనలు నేటి ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలకు ఊపిరిలూదుతున్నాయనే కఠోర సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఆధునిక సమాజంలో రోదసినధిగమిస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుంటూ ఈ పోటీ ప్రపంచంలో పరిపూర్ణమైన నాగరికులుగా జీవనాన్ని కొనసాగించే అద్భుతమైన అవకాశాన్ని ఈదేశ ప్రజలకు కల్పించడానికి అవసరమైనశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విద్యావిధానాన్ని కొనసాగించాలనే మాటను రాజ్యాంగంలో పొందుపరిచిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం మనదేశాన్ని తన నూతన విద్యావిధానంతో మరోసారి విశ్వగురుగా మార్చబోతుందని చెప్పడం అభినందనీయమే. కానీ ఆచరణలో నేటి పాలకులు మన వారసత్వం, సంస్కృతిని గౌరవించాలనే నెపంతోదేశంలోనే అత్యంత ప్రాచీనమైన అత్యున్నత విద్యాసంస్థగా స్వతంత్ర భారతావనికి తొలి విద్యావెలుగులని అందించిన బెనారస్‌హిందూ విశ్వవిద్యాలయంలో భూతవైద్యంపై ఆరునెలల కోర్స్‌ని ప్రవేశపెట్టడంద్వారా ఏరకమైన శాస్త్రీయ ఆధారాలు లేని, మూఢ విశ్వాసాలతో కూడిన విద్యావ్యాప్తికి పూనుకోవడం దురదృష్టకరమైనదిగా అభివర్ణించకతప్పదనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. సాహిత్యంతోపాటు సినిమాలు, సీరియల్‌లూ సైతం క్షుద్రపూజలకు ఆజ్యంపోస్తున్నాయి. వర్తమాన సమాజంలో మానవుల ప్రవర్తనను అత్యధిక స్థాయిలో ప్రభావితం చేస్తున్న సినిమాలు, సీరియల్‌లూ, క్షుద్రసాహిత్యాలే కాష్మోరాలు, కాపాలికులూ, పశుపతి లాంటి క్షుద్రశక్తులను సృష్టించి మానవ మస్తిష్కాలను మానవాతీత శక్తులవైపు మళ్లిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు విద్యాధికులైన మేధావులు సైతం క్షుద్ర దేవతలకు బలి ఇవ్వడం ద్వారా తమ కోరికలు నెరవేరతాయనే మూఢవిశ్వాసమే ప్రేరణగా కొంతకాలం క్రితం మదనపల్లెలో ఓ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్ దంపతులు తమకన్న కూతుళ్లనే బలిచ్చిన వైనం వారి మూఢనమ్మకానికి, మూర్ఖత్వానికి పరాకాష్ఠగా చెప్పకతప్పదు. నిన్నటికి నిన్న దేశంలోనే అత్యధిక అక్షరాస్యతగల కేరళ రాష్ట్రంలో ఇద్దరు మహిళల నరబలి ఉదంతం ఉన్మాదులుగా మారిన మానవులను నరమాంస భక్షకులుగా మార్చిన తీరు మానవ జాతిచరిత్రలోనే అత్యంత హేయమైనదిగా నిలిచిపోతుంది. దీనికి కొనసాగింపుగా క్షుద్రపూజలతో తమకు లభిస్తాయనే సంపద, సౌఖ్యం లభించనందున ఆ క్షుద్ర పూజల సలహానిచ్చిన తాంత్రికులను హైదరాబాద్ మహానగరంలో అత్యంత కిరాతకంగా హతమార్చినవైనం మూఢనమ్మకాలతో చేసిన మూర్ఖపు హత్యల కోవకే చెందుతుందని చెప్పకతప్పదు. పట్టణాల్లో పరిస్థితులిలా వుంటే పల్లెల్లో బాణామతి, చేతబడులు, క్షుద్రపూజల నెపంతో మనుషులే మనుషులను అత్యంత కిరాతకంగా హత్య చేస్తున్న వైనం మానవత్వంపై మాయని మచ్చగా అభివర్ణించకతప్పదు. బ్రాండ్ అంబాసిడర్‌గా అవతారమెత్తుతున్న తాంత్రికులు, దొంగ బాబాలూ, స్వాములూ, సాంప్రదాయ, జాతీయవాద ముసుగులో మతమౌఢ్యమే తమఆయుధంగా ప్రజలమానసిక బలహీనతలను ఆధారంగా చేసుకొని కోట్ల రూపాయలను సంపాదించాలనే దురాశతో తమకు మానవాతీతమైన శక్తులున్నాయనీ వాటి సహాయంతో మిమ్మల్ని అన్నిరకాల శారీరక, మానసిక, ఆర్థిక సమస్యల బారినుండి కాపాడి ఆరోగ్యవంతులుగా, ధనవంతులుగా, మారుస్తామని నమ్మబలుకుతూ అశాస్త్రీయమైన, అవాస్తవమైన మోసపూరిత వాగ్దానాలతో అసలే మానసిక దౌర్బల్యంతో, ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్న మనుషులను ఏమారుస్తూ వారిపట్ల దేవుళ్లుగా అవతారమెత్తుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ అధికారం కోసం రాజకీయ నాయకులతో పాటు కోట్లకు పడగెత్తిన కోటీశ్వరులు సైతం వీరి అడుగులకు మడుగులొత్తుతూ వారిదుర్మార్గాలకు రక్షణకవచంగా మారి ఊతమివ్వడం బాధాకరం. వీరితోపాటు కూటికిలేని పేదవారు సైతం దురాశతో వీరి కుతంత్రాల వలలో చిక్కుకుంటుడడంగమనార్హం. కరోనాకాలంలో గంటలతో, క్యాండిల్ వెలుగులతో కరోనా భూతాన్ని తరిమికొట్టలేకపోయిన వైనాన్ని గుర్తించే కాబోలు కరోనా వ్యాక్సిన్ తయారీతో దాన్ని నిరోధించడానికి చేసిన శాస్త్రీయ ప్రయత్న పోరాటమే ప్రేరణగా ముందుకు సాగినవైనం బహిరంగ రహస్యమే. అందుకే ఎలాంటి శాస్త్రీయ విజ్ఞాన రుజువులు లేని గ్రహణాలు, వాస్తులూ, జ్యోతిష్యాలు, భూతవైద్యాలు, వశీకరణాల్లాంటి గజకర్ణ, గోకర్ణ టక్కుటమారాది విద్యలను విద్యాప్రణాళికలో చేర్చకుండా నిన్నమొన్నటి వరకు అభేద్యమైన సృష్టి రహస్యంగా కొనసాగిన రోదసిలో కుప్పలు తెప్పలుగా పడివున్న అంతరిక్షనౌకల శకలాలను తునాతునకలుగా చేస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో పోటీపడే శాస్త్రసాంకేతిక విద్యనుఈ దేశ ప్రజలకు అందించాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సృష్టికే ప్రతి సృష్టి చేసే విద్యావకాశాలను నేటి తరానికి అందించాలి. ●

# మానవాభివృద్ధిలో వెనుకబడిపోతున్న భారత్



డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

ఒకదేశ అభివృద్ధిని ఆర్థిక పరంగానే కాకుండా మానవాభివృద్ధి పరంగా కూడా అంచనా వేయాలని ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ అనగా మానవాభివృద్ధి సూచికను అంటే ప్రజలు ఆరోగ్యంగా ఎంతకాలం జీవిస్తున్నారు, వారి విద్య, వైద్యసదుపాయాలు ఎలా ఉన్నాయి? ప్రజల ఆదాయాలు వారి జీవన ప్రమాణాలు కొలమానంగా తీసుకొని ప్రపంచంలో అన్ని దేశాల మానవాభివృద్ధిని లెక్కించి పరిశీలన చేసి ఏ దేశంలోని పాలకులు ఆ దేశ మానవుల ఆరోగ్యకరమైన జీవితం, జీవన ప్రమాణం వారి విజ్ఞానం, ఆయు ప్రమాణం మొదలైన వాటిని 1990 నుంచి అన్ని దేశాల పాలకులకు ప్రతి సంవత్సరం దిశానిర్దేశంగా తెలియచేస్తున్నది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా 2021-22 మానవాభివృద్ధి సూచిక నివేదిక సెప్టెంబర్ 8న 191 దేశాలకు తెలియచేయగా మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్య, వైద్యం రీత్యా ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. ఐక్యరాజ్యసమితి వారి అనుబంధ సంస్థ యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, నేషన్స్ ఎద్యుకేషనల్ సైంటిఫిక్ అండక్ కల్చరల్ ఆర్గనైజేషన్, యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్, వరల్డ్‌బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ మొదలైన అంతర్జాతీయ సంస్థలు ఈమానవాభివృద్ధి నివేదిక రూపొందించడంలో మెరుగైన డేటాను, పరిశోధనా పద్ధతులను అవలంబించడం వలన వివిధ దేశాల మానవాభివృద్ధి శాస్త్రీయంగా నిర్ధారించుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఈ నివేదికలు రూపొందించే బాధ్యత చేపట్టినది. మానవాభివృద్ధి సూచికను 1990లో పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ హక్ రూపొందించారు. అయితే 1980లలోనే మనదేశం ఆర్థికశాస్త్రవేత్త అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీత అమాత్యకుమార్‌సేన్ హ్యూమన్ సామర్థ్యాలు అనే భావన ద్వారా మానవ వనరుల అభివృద్ధిని లెక్కించే ప్రయత్నం చేశారు. ఇలా నోబెల్ గ్రహీతల నుంచి ప్రపంచ ఆర్థిక సంస్థల వరకు మానవాభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చారు. నేడు ప్రపంచ మానవాభివృద్ధి సగటు సూచిక స్కోరు 0.732 ఉండగా మనదేశ మానవాభివృద్ధి సూచిక స్కోర్ 0.633గా ఉన్నదని 2022 వార్షిక నివేదిక తెలియచేసింది. 2020లో మనదేశం ర్యాంక్ 130గా ఉండగా నేడు అది 132కు పడిపోయింది. భారత్ ఏమోజి-20 ప్రెసిడెంట్గా ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, నాలుగవ పొడవైన ఆర్థిక వ్యవస్థగా అనేక దేశాలకు రుణదాతగా కూడా ఉన్నది. 1/6వ వంతు ప్రపంచ జనాభాగా ఉన్న మనం పేరుకేమో పెద్ద భారత్ (ప్రపంచ జనాభాలో 17.7 శాతం) ఇటీవలే ఐక్యరాజ్యసమితి వారు ప్రచురించిన నివేదికలో 2023 నాటికల్లా జనాభా రీత్యా భారత్–చైనాను దాటిపోతుంది. అయితే నేడు జనాభాలో సగభాగం కూడా వస్తుసేవల మార్కెట్లో పాలుపంచుకోలేక ఆ మేరకు ఆదాయం లేక విద్య, వైద్యం సదుపాయాలు పొందలేక ఉత్పాదక పెంపొందించే అక్షరాస్యత సాంకేతిక పరిజ్ఞానం లేనందువలన దేశ ఆదాయాలు పెరిగినప్పటికీ ఆర్థికవ్యవస్థ అత్యంత వేగంగా పెరుగుతున్నప్పటికీ మానవాభివృద్ధి మాత్రం పెరగడంలేదు. తలసరి ఆదాయం మాత్రం 150వేల రూపాయలని 2022లో స్థూలజాతీయోత్పత్తి రీత్యా తెలుస్తున్నది. దీన్నిబట్టి పెరిగిన ఆదాయాలు అందరికీ అందడం లేదని తెలుస్తున్నది. ప్రస్తుతం మనదేశ స్థూలజాతీయ ఉత్పత్తి 2.59 ట్రిలియన్ డాలర్లు అనగా 180లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నది. మానవాభివృద్ధిరీత్యా మాత్రం అత్యంత అత్యల్పంగా ఉన్నదేశం మనది. దేశ ఆదాయాలు మానవాభివృద్ధి నిర్ణయించ లేదని పెరిగిన ఆదాయాల అందరికీ చెందవని తెలుస్తున్నది. అగ్రరాజ్యం అమెరికా స్థూల జాతీయ ఉత్పత్తి 20.89 ట్రిలియన్ డాలర్ అయినప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 17వస్థానంలో ఉంది. జాతీయ ఆదాయాలు అతి తక్కువగా ఉన్నదేశాలైన నార్వే, ఐర్లాండ్ స్విడ్జర్లాండ్ హాంకాంగ్, ఐస్లాండ్, జర్మనీ స్వీడన్, ఆస్ట్రేలియా నెదర్లాండ్స్ దేశాలలో మానవులు సంతోషంగా సుదీర్ఘ ఆరోగ్యాలతో జీవనకాలం కలిగి మానవ వనరుల అభివృద్ధిరీత్యా ముందున్నారు. ఆ దేశాలలో అమెరికా, చైనా, ఇండియాలోలాగా ఎక్కువ సంఖ్యలో బిలియనీర్లు లేరు. మన ప్రధానమంత్రి మోడీగారు బిజినెస్ ఫ్రెండ్లీ, కార్పొరేట్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అంటున్నారు. మనదేశ పెట్టుబడులలో 75శాతం ప్రైవేట్ పెట్టుబడులే. వీరు సామాజిక పెట్టుబడులు చేయరు. ప్రజల ఆదాయాలు పెరిగేవిధంగా ఉత్పత్తులు జరగవు. ఇక మానవ అభివృద్ధి ఎలా జరుగుతుంది. అందుకే అగ్రరాజ్యమైన అమెరికాలో కూడా మానవాభివృద్ధి ప్రథమస్థానం కాకుండా 17వ స్థానంలో ఉంది. ఆగస్టు 2018లో మన ప్రధానిగారు 2022 నాటికి మనదేశ ఆర్థికవ్యవస్థ ఐదుట్రిలియన్ డాలర్లుఅంటే 350లక్షల కోట్లకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. అమెరికా చైనా తరువాత మనమే స్థూలజాతీయ ఉత్పత్తిలో ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేరుఏమో పెద్ద భారత్ ప్రజలుఏమో నిరుపేదలు. 195 దేశాలలో ఆయు ప్రమాణంరీత్యా మనదేశం117లో ఉన్నది. ఆయు ప్రమాణం 67 సంవత్సరాలు మాత్రమే. అత్యంత తక్కువగా ప్రజలు జీవిస్తున్నారు. ప్రపంచ పేదలలో ఒకటి బై నాలుగోవ వంతు మనదేశ ప్రజలే. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలలో 94వ స్థానం మనది. ఇంకాఎలా మానవాభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. 1990లో మన దేశస్థూల జాతీయోత్పత్తిలో ఒకశాతం మాత్రమే కలిగిఉన్న మన బిలియనీర్ల సంపద నేడు 25శాతానికి పెరిగింది. దీనివలన దేశంలో అసమానతలు పెరిగాయి. 1924 లోనే బి.ఆర్.అంబేద్కర్ ఇలా అన్నారు. సాంఘిక ఆర్థిక అసమానతల వలన ప్రజాస్వామ్య పునాదులు కదలిపోతాయి. ●



## సూర్యగ్రహణం సందర్భంగా
# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దర్శనం నిలిపివేత

అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

నగరంలో గల శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం సోమవారం సూర్యగ్రహణం ఏర్పడుతున్నందున భక్తులకు దర్శనాలు నిలిపి వేయబడును. అని పై విధంగా ఏర్పడుతున్న సూర్యగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8.30 నిమిషాల వరకు శ్రీఅమ్మవారి ఆలయం మూసివేయబడును. తిరిగి గ్రహణానంతరం సాంప్రోక్షణాధి కార్యక్రమాలు నిర్వహించి తిరిగి రాత్రి 8.30 నిమిషాల వరకు దర్శనాలకు అనుమతించబడునని ఆలయ కార్యనిర్వహాణాధికారి కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.



# అమరావతిలో పచ్చగద్దల భూ అక్రమాలు

**4వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం**

**ఎంపీ విజయసాయిరెడ్డి**



ప్రభాతవార్త, విశాఖపట్నం

అమరావతిలోని కోర్ క్యాపిటల్‌గా ప్రకటించిన ప్రాంతంలో ఎల్లో గ్యాంగ్ 964.88 ఎకరాల అసైన్డ్ భూములను కాజేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. 2014 వరకూ అసైన్డ్ భూములు ఎవరి పేరుతో ఉన్నాయి. 2016లో భూ సమీకరణ కింద అసైన్డ్ భూములిచ్చినట్టు సీఆర్డీఏ రికార్డుల్లో పేర్కొన్న పేర్లు ఏమిటి.. అనే విషయంపై అధికారులు దర్యాప్తులో పచ్చ గద్దల బండారం మొత్తం బయటపడిందని అన్నారు. భూ సమీకరణకు అవతల వేలాది ఎకరాలు కొనుగోలు చేశారని, బెదిరించి అడుగుల భూములు కారుచౌకగా సొంతం చేసుకున్నారని అన్నారు. రికార్డుల్లో హక్కుదారులొకరు. ఒప్పందం చేసుకున్నది మరొకరని అన్నారు. రెవన్యూ రికార్డులకు విరుద్ధంగా సీఆర్డీఏ రికార్డులు ఉన్నట్టు గుర్తించడం జరిగిందని అన్నారు. ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ కోసమే మూడు రాజధానులపై పచ్చ బ్యాచ్ విషం చిమ్ముతోందని అన్నారు. కరోనా కొత్త వేరియంట్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం కోవిడ్ కొత్త వేవ్‌లో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్ బిబి కారణంగా కొన్ని దేశాల్లో కోవిడ్ వ్యాధి వ్యాపించి ఉండవచ్చని అన్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆరోగ్యంగా, జాగ్రత్తగా ఉండాలని, సంతోషంగా పండుగ చేసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ ఆత్మరక్షణ క్రీడ కర్రసామును అధికారిక క్రీడగా గుర్తించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు విజయసాయిరెడ్డి కోరారు. కర్రసాము క్రమక్రమంగా దక్షిణ భారతదేశం అంతటా ప్రాచుర్యం పొందుతుందని దీనిని అధికారిక క్రీడగా గుర్తించడం ద్వారా ఇందులో ప్రావీణ్యం పొందిన ఎందరో క్రీడాకారులకు మేలుచేసినట్లవుతుందని అన్నారు.





# మార్కెట్‌కు దీపావళి కాంతులు

## ఆకాశాన్నంటిన మతాబుల ధరలు - కళకళలాడుతున్న దుకాణాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

కరోనా కబంధ హస్తాల్లో కొట్టుమిట్టాడి రెండేళ్ళపాటు కూనారిల్లిన మార్కెట్ వర్గాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. అనుకూల వాతావరణం పుణ్యమా అని ఈ ఏడాది అన్నిరకాల వ్యాపారాలు కళ కళ లాడుతున్నాయి. దీపావళి నేపథ్యంలో నగర మార్కెట్ ఆదివారం కొనుగోలుదారులతో హోరెత్తింది. అదునుచూసి వ్యాపారులు రేట్లు పెంచి టపాసుల విక్రయాలు సాగించారు. గత ఏడాదితో పోల్చి చూస్తూ ఈ ఏడాది 50 శాతానికి పైగా రేట్లు పెంచి విక్రయాలు జరిపారు. నగర పరిధిలో ఈ ఏడాది 354 దుకాణాలకు అధికారులు అనుమతి ఇచ్చారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో 50 దుకాణాలు ఏర్పాటు చేశారు. ఏఎస్‌రాజా కాలేజీ గ్రౌండ్, గాజువాక, పెందుర్తి, మాధవధార మధురవాడ తదితర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటయ్యాయి. వేలాది రూపాయలు జేబులో వేసుకుని మందుగుండు దుకాణాల వద్దకు వెళ్ళితే చేతి సంచిలోకి కూడా మందుగుండు సామగ్రి రాలేదని వినియోగదారులు వాపోతున్నారు. మతాబులు, చిచ్చుబుడ్డులు, కాకర పూఒత్తులు, తాళ్ళు వంటి మందుగుండు సామగ్రి ధరలు ఆకాశ్నానంటాయి. బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడుతుందని ఉత్తరాంధ్రకు ముప్పు పొంచివుందని ప్రచారం కావడంతో వ్యాపారులు ఆందోళనకు గురై ఈ ఏడాది కూడా మందుగుండు వ్యాపారం తుస్సు మంటుందని ఆందోళనకు గురయ్యారు. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తుఫాన్ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు పయనిస్తుందని ఏపీకి ముప్పు తప్పిందంటూ తాజాగా వాతావరణశాఖ ప్రకటించడంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో శనివారం నుంచి హోల్‌సేల్ వ్యాపారుల నుంచి పెద్దఎత్తున స్టాక్ తీసుకువచ్చి శనివారం మధ్యాహ్నం నుంచి విక్రయాలు సాగిస్తున్నారు. వినియోగదారులు కూడా రెండేళ్ళ నుంచి ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దీపావళి పండుగను సక్రమంగా జరుపుకోలేకపోయారు. ఈ ఏడాది అన్ని రకాలుగా అనుకూల వాతావరణం ఏర్పడడంతో ప్రజలు ఏడాది దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. దీంతో నగరం అందంగా ముస్తాబయ్యింది. ఇంటింట వెలుగులతో కనువిందు చేసే విభిన్న ఆకృతుల ప్రమిదలు, పూలు, అరటి బోదెలు, చెరుకులు, రంగురంగుల క్రాకర్స్ విక్రయ కేంద్రాలు జోరందుకున్నాయి. సంప్రదాయంగా దీపావళి పండుగ నాడు అందరూ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మిఠాయిలు పంపిణీ చేస్తుంటారు. దీంతో నగరంలోని స్వీట్లు దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. ఆశించిన దానికంటే ఈ ఏడాది ఆదర్లు అధికం అయ్యాయని వ్యాపారవర్గాలు అంటున్నాయి. పండుగను పురస్కరించుకుని అన్ని ఆలయాలు విద్యుత్ దీపాలంకరణతో కనువిందు చేస్తున్నాయి.



# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**



మాడుగుల, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం ప్రజలకు పార్టీ శ్రేణులకు, అధికారులకు మంత్రి బూడి ముత్యాలనాయుడు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆదివారం సాయం త్రం ప్రకటన విడుదల చేశారు. ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకొనే పండుగే దివ్యదీప్తుల దీపావళి అని జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని రాష్ట్రంలో ప్రతి కుటుంబం కొత్త కాంతులతో పాటుగా సుఖ సంతోషాలతో నిండి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్న పథకాల ద్వారా పేద ప్రజల ఇళ్లలో దీపాలు వెలిగిస్తున్నారని మంత్రి అన్నారు.



# టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఆవశ్యం

**- 95 శాతం ప్రజలు కోరుకుంటున్నారు**

**- రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సొంత ఎజెండాలు పక్కన పెట్టాలి**

**: బీజేపీ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ దేవ్‌ధర్ వ్యాఖ్యలపై విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు**




ప్రభాతవార్త, విశాఖపట్నం

2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని అరాచకపాలనకు చమరగీతం పాడాలంటే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని రాష్ట్రంలోని 95 శాతం మంత్రి ప్రజలు కోరుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం విశాఖలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని గుర్తించకుండా కొందరు స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ప్రజలు ఏం అనుకుంటున్నారు ? ఏ కోరుకుంటున్నారన్న విషయం గుర్తించాలని వ్యాఖ్యానించారు. పొత్తుల విషయంపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, రాష్ట్ర పార్టీ ఆ నిర్ణయాన్ని శిరసావహించాల్సి ఉందన్నారు. ఏపీలో భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీల మధ్య మాత్రమే పొత్తు ఉంటుందని, తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉండబోదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ దేవధర్ చేసిన వ్యాఖ్యలపై విష్ణుకుమార్‌రాజు మిగతా7లో

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



నగర ప్రజలకు మేయర్ గొలగాని హరి వెంకట కుమా రి, జీవీఎంసీ కమి షనర్ రాజా బాబు దీపావళి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సం దర్భంగా మేయర్, కమిషనర్ మా ట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యకరమైన దీపావళి జరుపుకో వాలని, సంప్రదా యంగా వస్తున్న పండుగలను అందరూ ఆదరించాలని, పర్యావరణానికి హాని కలగకుండా చూడాలన్నారు. అందరూ మట్టిప్రమిదలను వాడాలని, కాలుష్యాన్ని వెదజల్లేవి, పెద్ద పెద్ద శబ్దాలు చేసే బాంబులు వాడకపోవడం మంచిదన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులు, ఆస్తమా ఉన్నవారికి ఇబ్బంది, ప్రమాద కరమవుతుందని, మాస్కులు ధరించి పండుగ జరుపుకోవాలని వారు సూచించారు.

# సత్తా ఉన్న వారు సీతంరాజు.. పట్టభద్రుల పక్షాన నిలబడతారు

**- సీతంరాజు సుధాకర్ గెలుపునకు కష్టపడదాం - ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు**

**- భవిష్యత్‌లో తోకపార్టీలు కనిపించవ్ - ఎమ్మెల్యే ధర్మశ్రీ**

నక్కపల్లి, అక్టోబర్ 23,ప్రభాతవార్త

రాజకీయాల్లో సత్తా ఉన్న వ్యక్తి, ఎదుటివారి పక్షాన నిలబడి న్యాయం చేసే వ్యక్తి సీతంరాజు సుధాకర్ అని, తనను ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీగా అర్హుడుగా భావించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమర్థుడైన సీతంరాజు సుధాకర్‌ను ఎంపిక చేశారని, తన గెలుపునకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలని ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ పార్టీ శ్రేణులకు ఫిలుపునిచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కలిసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పార్టీ శ్రేణులు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను సత్కరించారు. ధర్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సీతంరాజు సుధాకర్‌పై





ఒక మంచి నమ్మకం ఉందని, అది గుర్తించి ఉత్తరాంధ్ర పట్టభద్రుల పక్షణా నిలబడతారని భావించి, పోటీకి సిద్ధం చేశారని, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రనకటించే ముందే ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటించే ముందే ఆయన గెలుపు న్యాయమని అన్నారు. సీతంరాజు సుధాకర్ ఉత్తరాధ్ర పట్టభ ద్రుల అభ్యర్ధులుగా విదిలి రావడం అందిర అదృష్టమని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడగల సత్తా ఉన్న నాయకుడి అన్నారు. సీతంరాజు సుధాకర్ వైఎస్సార్ కుటుంబంతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిని, సీనియర్ నాయకులని, ఈ రోజు ఎమ్మెల్యేలుగా ఉన్నామంటే సీతంరాజు సుధాకర్ పాత్ర ఉందని అన్నారు. ఈ ఎన్నిక 2024 ఎన్నికలపైన, ఉత్తరాంధ్ర అభివృద్ధి పైనే, విశాఖ రాజధాని ఏర్పాటుపైన ప్రభావం చూపుతుందని, విశాఖ రాజదాని శాధించి తీరుతామని ధర్మశ్రీ జోస్యం చెప్పారు. టీడీపీ, దాని తోక పార్టీలు తప్పుడు మిగతా7లో

# పవన్ కళ్యాణ్‌తో డీసీపీ దురుసుగా ప్రవర్తించలేదు

**- జనసేన నాయకుల ఆరోపణలు పూర్తిగా అసత్యాలు- భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు.. ప్రజలను ఎయిర్పోర్టుకు తరలిస్తునట్టు అనుమతి పొందలేదు - మంత్రుల వాహనశ్రేణిపై ఉద్దేశపూర్వకంగానే దాడి**

**- దర్యాప్తులో నిరూపణకావడంతో 70 మంది అరెస్ట్... 9 మందికి రిమాండ్- భారీ ర్యాలీ వలన ట్రాఫిక్ జాబ్‌తో పాటుగా సమస్యలెదుర్కొన్న ప్రజలు- ప్రజలు, యువకులు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు : విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

జనసేన నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ స ష్టం చేశారు. ఆదివారం సాయంత్రం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విశాఖ ఎయిర్పోర్ట్‌కు చేరుకొని అక్కడి నుంచి నోవాటెల్ హోటల్‌కు వెళతారని, ఆ తర్వాత 16న ఉదయం 9.00 గంటల నుంచి రాత్రి 8 వరకూ పోర్టు కళావాణి స్టేడియంలో జనవాణి కార్యక్రమంలో పాల్గొంటారని, ఆ తర్వాత 17 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు వై.ఎం.సి.ఏ హాల్ నందు కార్యక్రమంలో పాల్గొన్ని అక్కడి నుంచి విశాఖ ఎయిర్పోర్ట్ చేరుకుంటారని జనసేన పార్టీ, స్టేట్ ఏపీపీ, మెంబెర్ కోన తాతారావు ఈనెల 13న డిప్యూటీ పోలీసు కమిషనర్‌కు అనుమతి నిమిత్తం లెటర్ ఇచ్చినట్టు సీపీ పేర్కొన్నారు. లెటర్‌లో ఎక్కడా కూడా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని గానీ డిజే వంటి సౌండ్ సిస్టం




వాడుతున్నామని గానీ, ప్రజలను పెద్దఎతుతన వివిధ జిల్లాల నుంచి తరలిస్తున్నామని గానీ తెలియజేస్తూ పర్మిషన్ కోరడం జరగలేదన్నారు. అదేవిధంగా వారి మీటింగులలో డ్రోన్స్ వాడుకోవడానికి మిగతా7లో

# శ్రీప్రకాష్‌లో ధన్వంతరి హోమం

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ ఆయుర్వేద చికిత్సాలయంనందు ఆదివారం జాతీయ ఆయుర్వేద దినోత్సవం సంధర్భంగా ధన్వంతరి జయంతి పురస్కరించుకుని ధన్వంతరి హోమం నిర్వహించారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల యాజమాన్యం నరసింహారావు రామసీత దంపతులు, సంయుక్తకార్యదర్శివిజయప్రకాష్ సమీరా దంపతులు పాల్గొని ధన్వంతరి పూజా హోమాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహించారు.అనంతరం ఆయుర్వేద వైద్యులను సన్మానించారు. విజయవాడ రిటైర్డు సూపరింటెండెంట్ ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ సూరిసర్వేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్లు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరి గోకవరం డాక్టర్ పెయ్యలహరీష్, ఆయుష్ డిపార్టుమెంట్ ఎపి డాక్టర్ కూరపాటి విజయకుమారి తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, తుని ప్రాంతాలకు చెందిన అనేకమంది పాల్గొన్నారు.

# ఐటిఐలో చేరేందుకు 5వ విడత అడ్మిషన్లు

పాయకరావుపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రభుత్వ ఐటిఐలో చేరేందుకు 5వ విడత అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ కెసత్యనారాయణ తెలియచేసారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 2022-23ఏడాదికి సంభందించి ప్రభుత్వఐటిఐనందు ఖాళీలుగల వివిధట్రేడ్‌లయందు 5వ విడతఅడ్మిషన్లుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులుఆన్లైన్ దరఖాస్తునకు ఈనెల 24వతేదీ ఉదయం 9గంటల నుండి 28వ తేదీ సాయంత్రం5గంటలలోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ పాయకరావుపేట నందు దరఖాస్తుచేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 28వతేదీలోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తెచ్చుకుని ప్రభుత్వ ఐటిఐ పాయకరావుపేట నందు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని చెప్పారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోని వారు కౌన్సిలింగ్‌కు అనర్హులుగా చెప్పారు. బైట రిజిష్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు 28వ తేదీ మధ్యాహ్నంలోపు ప్రభుత్వ ఐటిఐ పాయకరావుపేటనందు తప్పక వెరిఫికేషన్ చేయించుకోవాలని లేకపోతే అనర్హులుగా చెప్పారు. 5వ విడత కౌన్సెలింగ్‌కు పేట ప్రభుత్వ ఐటిఐ నందు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్సుతో 29వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావలసిందిగా కోరారు.

# రైల్వే స్టేషన్లో స్వచ్ఛభారత్



గోపాలపట్నం, అక్టోబరు 23, ప్రభాతవార్త

స్థానిక సింహాచలం రైల్వే స్టేషన్లో ఆదివారం గోపాలపట్నం జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. దుర్గంధాన్ని పారదోలేందుకు బ్లీచింగ్ చల్లారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సౌజన్యంతో చేపట్టిన కార్యక్రమంలో ట్రస్ ప్రతినిధి దాడి భాస్కర్, జెడి గ్రూప్ సభ్యుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ సంఘం అధ్యక్షునిగా రాజు

గోపాలపట్నం, అక్టోబరు 23, ప్రభాతవార్త



గోపాలపట్నం గౌరీ సంఘం అధ్యక్షునిగా ఉల్లూరి కనకరాజు నియమితులయ్యారు. ఆదివారం చేపట్టిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయనతో పాటు ఉపాధ్యక్షునిగా సదరం శ్రీనాథ్, కార్యదర్శిగా పొలిమేర ప్రసాద్, కోశాధికారిగా వెంకట అప్పారా వు, వీర్రాజులు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా రాజు మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు.

# శ్రీ త్యాగరాజు సంగీత పాఠశాలలో నారాయణ జయంతి

చోడవరం, అక్టోబరు 23, ప్రభాతవార్త



అఖిలభారత నాయి బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు దండ్ల భవ్య ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజు సంగీత పాఠశాలలో ధనవంత్రి వైద్య నారాయణ జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రాయవరపు నానాజీ మరియు బ్రాహ్మణుల పెద్దల జిల్లా సెక్రటరీ తమిరి సురేష్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జంప సత్యం జిల్లా సలహాదారులు గుడివాడ సూరిబాబు పరవాడ మండలం పెండ్యాల శ్రీనివాస్ చోడవరం నియోజకవర్గం అధ్యక్షులు వేలూరి శ్రీనివాస్ మాడుగుల నియోజకవర్గ అధ్యక్షులు ద్రాక్షారపు అప్పారావు చోడవరం గోల్కొండ గోవిందు గజపతినగరం కాపావరపు నానాజీ, వాయిద్య కళాకారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో మాకిష్టం

చోడవరం, అక్టోబరు 23, ప్రభాతవార్త



చోడవరం శాఖ గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థుల గ్రంథాలయానికి వచ్చి కథల పుస్తకాలు చదివించారు. గ్రంథాలయ అధికారిని జి.తిరుపతి కుమారి నరకాసురుని కథ చెప్పి దీపావళి పండగ ఎందుకు చేసుకుంటామో చెప్పి దీపావళి పండుగలో పిల్లలు టపాసులు కాల్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పి అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచి అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చోడవరం పంచాయతీలో అక్రమ మందుగుండు హోల్‌సేల్ వ్యాపారం

చోడవరం, అక్టోబరు 23, ప్రభాతవార్త



చోడవరం మేజర్ పంచాయతీలో సుమారుగా 500కోట్లు హోల్‌సేల్ మందు గుండు సామాన్లు వ్యాపారం జరుగుతున్న అధికారులు ప్రభుత్వానికి రావలసిన పన్నులు గాని పంచాయతీకి రావాలసిన సెస్ గాని కట్టించుకోకుండా హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్న మందుగుండు సామాన్ల వ్యాపారికి కొమ్ముకాస్తూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి మరియు పంచాయతీకి రావలసిన ఆదాయానికి గండి కొడుతూ ఉన్నారు. చోడవరంలో వున్న రోడ్లు ప్రక్కనే ఉన్న గోడౌన్ల మందు గుండు సామాన్లు వ్యాపారం వల్ల నిత్యం పెద్ద ఎత్తున లారీలు పెద్ద పెద్ద ట్రక్కులు రోజుకు వారి యొక్క గొడౌన్‌కు వెళ్లడం వల్ల రోడ్డు పూర్తిస్థాయిలో చోడవరం నుంచి రేవళ్ల వెళ్లే రహదారి పూర్తిగా నాశనం అయిపోయింది. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మందుగుండు సామాన్లు వ్యాపారి ద్వారా రోడ్డును జరిగిన నష్టాన్ని వసూలు చేయాలని అదే విధంగా చోడవరం పంచాయతీ రావాల్సిన సెస్ కూడా కట్టించుకోవాల్సిన అవసరం వుందని దానివల్ల పంచాయతీకి ఆదాయం అవకాశం వుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తూ వెంటనే మందు గుండు హోల్‌సేల్ వ్యాపారా వద్ద నుంచి చోడవరం పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో అత్తిలి సత్తిబాబు మరియు పప్పు అప్పారావు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌లో 20ఏళ్ల నాటి కేసుకు పరిష్కారం

గాజువాక, అక్టోబర్23, ప్రభాతవార్త



గాజువాక లోక్‌అదాలత్‌లో శనివారం 20ఏళ్ల క్రితం కేసు ఓఎస్.నెం3/2002 దావాలో 41మంది కక్షిదారులు, కొందరు దూరప్రాంతాల నుండి వందు ముసలివారు, కొందరు తాముఉన్న ప్రదేశాలలో కదలలేని పరిస్థితిలో ఉన్నవారు కూడా వచ్చిన దుకు కేసుకు జీవిత చరమాంకంలోనైనా ఊరట లభించనుందన్న ఆశతో తన వద్దకు వచ్చిన వైనాన్ని గ్రహించి మండల న్యాయాధికార సంస్థ చైర్మన్ పి.శేషావతారాయులు, 20ఏళ్లనాటి మొండి కేసును ఇరుపక్షాల న్యాయవాదులు బాపిరాజు, బి.వి.రాజారావు, లోక్‌అదాలత్ సభ్యుడు పి.శ్రీనివాసరావు ఇరు పక్షాలకు రాజీ పరిష్కారంతో ఈ కేసును సుఖాంతం చేశారు. దీంతో కక్షదారులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# శిష్టకర్ణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు

గాజువాక, అక్టోబర్23, ప్రభాతవార్త



శిష్టకర్ణాల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని జాతీయ శిష్ట కర్ణాల అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరబెనర్జీ అన్నారు. కూర్మన్నపాలెం శిష్టకర్ణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆనంద దీపావళి జరుపుకోవాలని ఓ మంచి ఉద్దేశ్యంతో కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ మంచి కార్యక్రమం చేపట్టడం గర్వకారణమన్నారు. అసోసియేషన్ సభ్యులు ప్రగతితో పాటు ఇతరుల ప్రగతికి శిష్టకర్ణాల అసోసియేషన్ ఎంత గానో కృషి చేస్తుందన్నారు. అనంతరం పేదలకు వస్త్రాలు, సభ్యులకు మిఠాయిలు, ప్రమిదలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు బి.సత్యారావు, పీవీఎన్ గోపాల్, మంత్రి నరసింహారావు, శేఖర్‌మంత్రి శ్రీనివాసరావు, ఉర్లం ప్రసాద్‌రావు, ఎంపి జనార్దన్‌రావు, శేఖర్‌మంత్రి వరలక్ష్మి, గర్భం నాగేశ్వరరావు, డబ్బీరు గునురాధం, శివాజీపట్నాయక్, బలివాడ బుచ్చిబాబు, రాజేశ్వరరావు, కె.చంద్రమోహన్, ఎం.సత్యారావు, బి.కళ్యాణ్, కె.రేణుక, ఎం.లక్ష్మి, ఫక్కి, నిర్మల, ఎం.లలాతాంబ, జె.రమేష్, ఎస్.కిషోర్, కె.రాము, చంద్రరావు, బాబు పట్నాయక్, మూళీ పాల్గొన్నారు.

# ఘనంగా బద్రీనాధ్ జన్మదిన వేడుకలు

గాజువాక, అక్టోబర్23, ప్రభాతవార్త



పశ్చిమనియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో వైఎస్సార్టీయూసీ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాధ్(మాజీ కార్పొరేటర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 60వ వార్డు కార్పొరటేర్ స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ చైర్పర్సన్ డాక్టర్ పీవీ సురేష్ పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం నిరాశ్రయులైన వారికి భోజనం పొట్లాలను పంపిణీ చేశారు.

# రాంకీ ల్యాండ్ ఫిల్ అడ్డగా

## -తాడి కొండపై ఆక్రమ గ్రావిల్ తవ్వకాలు -పట్టుకున్న మైనింగ్ అధికారులు

పరవాడ,ఆక్టోబర్23, ప్రభాతవార్త



కొండ ప్రక్కన నిషేదిత ప్రదేశం ఆ పై ఫార్మాడవలపర్ రాంకీ సంస్థ ల్యాండ్ ఫిల్‌ను అనుకుని తాడి గ్రామం సర్వే నెంబర్116లో ఉన్న కొండపై అక్రమంగా గ్రావిల్ తవ్వకాలు చేపడుతున్నారు కొందరు.చూడడానికి అక్కడ రాంకీ ల్యాడర్ ఫిల్ పనులు జరుగుతున్నాయని అనుకుంటే పొరపాటే. అక్కడ యెదేచ్ఛగా గ్రావిల్ తవ్వకాలు భారీ యంత్రాల సహాయంతో తవ్వకాలు చేపట్టడం ఆ గ్రావిల్‌ను ఫార్మాసిటిలో అవసరమైన పరిశ్రమలకు అమ్మకాలు చేపట్టడం జరుగుతోందని మైనింగ్ అధికారులుకు ఆధారాలతో స్పందన ఫిర్యాదు వెళ్లడంతో వారు రంగంలోకి దిగారు. దింతో శనివారం రాత్రి మైనింగ్ సిబ్బంది,వారితో పాటు తాడి విఆర్‌ఓ, సిఐటియు నాయకులు కలసి ఫార్మాసిటిలో గ్రావిల్ లోడుతో వెళుతున్న లారీని పట్టుకుని గ్రావిల్ తరలింపుకు ఎటువంటి పత్రాలు లేకపోవడంతో స్థానిక పోలీసులకు అప్పగించారు. తరువాత రాంకీ ల్యాండ్ ఫిల్ వద్దకు చేరుకుని ఆక్కడ ఆక్రమంగా ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావిల్ తవ్వుతున్న వాహణాలు, అక్కడ తవ్వకాలు జరిగిన ప్రదేశంను వీడియె తీసుకుని రాత్రి కావడంతో వెనుదిరిగారు. ఈదాడుల్లో మైనింగ్ శాఖ సూపర్‌వేజర్ కె విజయలక్ష్మి, టిఏ ఎస్‌కె సుభాని, విఆర్‌ఓ కెవి రమణ, ఆక్రమ గ్రావిల్ త్వకాలు విషయంలో స్పందనకు ఫిర్యాదు చేసిన సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# రోడ్డు బాగుపడింది- జిల్లా కేంద్రానికి బస్సులు నడపండి

## ప్రయాణికుల డిమాండ్-పిడిటి (ఆర్టీసి) అధికారుల నిర్లక్ష్యం

పరవాడ, ఆక్టోబర్23, ప్రభాతవార్త



రోడ్డు బాగుపడింది.జిల్లాకు ప్రధాన కేంద్రం అయ్యింది అయినప్పటికిని సమీప పారిశ్రామిక వాడ పరవాడ నుండి అనకాపల్లికి మాత్రం ఆర్టీసి అధికా రులు నిర్లక్ష్యంతో బస్సులు నడపడానికి ముందుకు రావడం లేదు. నియెజకవర్గ ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, పార్లమెంటు సభ్యులు సత్యవతిల దృష్టికి పరవాడ -అనకాపల్లి మధ్య పిడిటి బస్సు సర్వీసులు నడపాలని పలువురు ప్రయాణి కులు తీసుకురావడంతో వారు కూడా పిడిటి అధికారులతో మాట్లాడి వెంటనే పరవాడ అనకాపల్లిల మధ్య బస్సుసర్వీసును నడపాలని చెప్పారు. అయినప్పటికిని ఆర్టీసి అధికారులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తు బస్సు సర్వీసును మాత్రం నడపడానికి ముందుకు రావడం లేదు. ముత్యాలమ్మ పాలెం సముద్ర తీరం, ఎన్టీపిసి, సింహాద్రి, ఫార్మాసిటి పరిశ్రమలకు ప్రతి రోజు అనకాపల్లి పరిశర ప్రాంతాల నుండి వేలాది మంది వస్తు వెళుతు ఉంటారు. అర్టిసి బస్సులు లేకపోవడంతో ఆటోలను, ప్రెవేట్ వాహనాలను ఆశ్రయించవలసి వస్తుంది.ఆటోల్లో 4గురు ప్రయాణికులకు బదులు 12 మందికి తీసుకువెళ్లడంతో తరుచు రోడ్డు ప్రమాదాలు ఈ రహదారిలో చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను ఆర్టీసి అధికారులు దృష్టిలో పెట్టుకుని అనకాపల్లి నుండి తోటాడ,పరవాడకు, లంకెలపాలెం ఫార్మాసిటి ఎన్టీపిసి వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెంకు బస్సు సర్వీసులు వెంటనే ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.



# కాళీమాత ఆలయం నిర్మాణం

గొలుగొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త

చీడిగుమ్మల సమీలంలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన కాళి మాత అలయం నిర్మాణ పనులు వేగవంతగా సాగతున్నాయి. ఏర్రవరం చీడిగుమ్మలకు మద్యలో ఉన్న మెలోంపు కొండపై అలయం నిర్మాణంకు కమీటీ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ధాతులు సమకారంలో కాళిమాత అలయం పునాదులు దాటింది. ఇక్కడ కొండ దగువున కాళి మాత వెలసి అమ్మవారు భక్తులకు దర్శినం ఇస్తున్నారు. అలాగే అలయం నిర్మాణం కోసం దాతల వద్దనుండి విరాళాలు కోరుతున్నారు. గ్రామ పెద్దలు అలయ కమిటీ ఈ అలయం నిర్మాణంకు పూనుకోన్నారు. విరాళాలు అందించే దాతలు 9866648069నెంబరుకు పంప్రదించాలని కమిటీ కోరింది.

# దుర్గాదేవి మూడో వార్షికోత్సవ వేడుకలు

గొలుగొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త



జోగంపేట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ దూర్గదేవి అమ్మవారి మూడో వార్సికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి మూడు వసంతాలు కావస్తుండంతో గ్రామ పెద్దలు,ప్రజలు ప్రత్యే పూజలు నిర్వహించి అమ్మ వారి కానుకలు సమర్పించారు. అలయం నిర్మాణం జరిగి మూడు సంవత్సరాలు కావస్తుడటంతో అమ్మవారికి వార్సిక మహోత్సవం గ్రామస్తులు వైభవంగా జరిపించారు. భక్తులంతా అమ్మవారిని దర్సించుకోని అశీస్సులు పోందారు. పూజల్లో సర్పంచ్ జువ్వల లక్ష్మి,దేముడు,చిటికెల వరహలబాబు,వైస్ సర్పంచ్ లాలం స్వామినాయుడు, చినబాబులు,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గోన్నారు.

# పంచాయితీలకు కేంద్రం నిధులు



గొలుగొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంకు అందించే 15వ అర్ధిక సంఘం నిధులు పంచాయితీలకు చేరాయని బిజేపి పార్టీ కార్యదర్సి గాదె శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలను మెసంచేసి నిదులు కాజేస్తున్నదుని నేరుగా పంచాయితీలకు నిధులు కేటాయించారని అన్నారు. 15వ అర్ధిక సంఘం రెండవ విడత నిధులు పంచాయితీ కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. అలా కాకుండా ప్రభత్వుం కాజేయవద్దని హితవు పలికారు. పంచాయితీలో కనీసం పారిశుధ్యం పనులు కూడా నిర్వహించలేని స్దితిలో పంచాయితీ సర్పంచులు అవస్దలు పడుతున్నారని అన్నారు. కేంద్రం ద్వారా మంజూరైన నిదులు పూర్తిస్ధాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ఈ నిధులతోనైనా కోంత మేరైనా పంచాయితీలో పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

# అరకులోయలో ఘనంగా రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు

## వికాష్ ఆద్వర్యంలో వేడుకలు - గర్భిణీ స్త్రీలకు రొట్టెలు, పాలు, పళ్ళు పంపిణీ

అరకులోయ, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



అరకులోయ మండల కేంద్రంలో ఆదివారం మన్యప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెట్టి వికాష్ నేతృత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఆద్వర్యంలో సినీ హీరో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దీనిలో బాగంగా స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద వికాష్ నేతృత్వంలో హీరో ప్రభాస్ ఫ్యాన్స్ ప్రతినిధులు సంజు, అజారుద్దిన్, సాయి పవన్, ఉదయ్, వరుణ్, కిట్టు, రమేష్ నాయుడు, యశ్వంత్, కిశోర్, బాస్కర్, హిమమ్, డిజే బాలు, సోనాలి, లీలా, నాగ, సంగీత తదితరులు బారీ కేక్ కట్ చేసి హీరో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరిపారు. ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా పేదలకు ఆహార పొట్లాలను అందజేయగా, పలువురు గర్భిణీ స్త్రీలకు పల్లు,రొట్టెలు,పాలు ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మన్యప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ప్రభాస్ ఫ్యాన్స్ నాయకులు చెట్టి వికాస్ మాట్లాడుతూ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు ప్రభాస్ ఫ్యాన్స్, పర్యాటకుల మద్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యంగ్ రెబల్ స్టార్ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాదించాలని, రికార్డులు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు , పర్యాటకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చాలనుకోవడం సరికాదు

## అశాస్త్రీయమైన చర్యలతో ఆదివాసుల మనోబావాలను దెబ్బతీస్తున్నారు -ఆదివాసుల సకల సమస్యలకు పరిష్కార మార్గం స్వయం పాలన రాజ్యాదికారమే -డిఈఓ నాయకులు - మాణిక్యం, ఎల్బీ కామేశ్వరావు

అరకులోయ, అక్టోబర్ 23, ప్రభాతవార్త




బోయ వాల్మీకీ లను, బెంతి ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని దండకారణ్య ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సమ్మరెడ్డి మాణిక్యం, ఆర్గనైజేషన్ స్టేట్ చీఫ్, సెక్రటరీ ఎల్బీ కామేశ్వరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బోయ వాల్మీకిలను, బెంతి ఒరియాలను ఎస్టీ జాజితాలో చేర్చందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ డిఎల్‌ఓ, డిఎస్‌ఓ, డిఈఓ సంయుక్తంగా ప్రత్యేక సమావేశం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ బోయ వాల్మీకిలను, బెంతి ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలనుకోవడం సరికాదన్నారు. ఆదివాసీల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన బలమైన చట్టాలు స క్రమంగా అమలు కావడం లేదన్నారు. అశాస్త్రీయమైన చర్యలతో ఆదివాసీల మనోబావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. బోయ వాల్మీకిలను, బెంతి ఒరియా లను ఎస్టీ జాబితాలో చేర్చాలనుకోవడం రాజకీయ కుట్ర అని చెప్పారు. నేడు ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును చూసి దేశంలో ఆదివాసులు తీవ్రమైన అబద్రత బావంతో కంటి మీద కునుకు లేకుండా జీవిస్తున్నారని వారు ఆక్షేపించారు. కాగా తరతరాలుగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఉంటూ నేడు కొండ కుమ్మరులుగా పిలవబడుతున్న ఆదివాసీ బిడ్డలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అన్ని వర్గాల ఆదివాసీ ప్రజలు, వివిద రాజకీయ పార్టీలు దశాబ్దాలుగా ప్రభుత్వాలకు విన్నవిస్తున ప్పటికీ చలించని ప్రభుత్వాలు, నేడు ఆదివాసులు కాని బిసి తెగలకు చెందిన బోయ వాల్మీకీలు, బెంతి ఒరియాలను ఎస్టీ జాబితా లో చేర్చాలనుకోవడం ఎంత మాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. భారత దేశ ఆదివాసుల సకల సమస్యలు పరిష్కారం కావాలంటే అది స్వయం పాలన రాజ్యాదికారం తోనే సాద్యమని వారు తెలియజేసారు. ఆదివాసీలపై నేరుగా జరుగుతున్న దాడులపై రాజ్యాంగపర హక్కులు, చట్టాలపై జరుగుతున్న దాడులపై, ఆదివాసులు దేశంలో ఎక్కడ ఉన్నా ఆదివాసులే నని బావించి మానవత్వ దృక్పధంతో దేశంలోని ఆదివాసీ ముఖ్యమంత్రులు, పార్లమెంట్ లోని ఆదివాసీ సభ్యులు, వివిద రాష్ట్రాల్లోని శాశన సభా సభ్యులు ఎక్కడకక్కడ జాతి మనుగడను కాపాడాలని కోరుతామని, అలాగే స్వయం పాలన రాజ్యాదికార పోరాటాలకు సహకరించాలని కోరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఓ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసన్న కుమార్, డిఎల్‌ఓ జిల్లా కార్యదర్శి ఎస్ భీమేశ్వరరావు, డిఈఓ సెక్రటరీ పి సూర్య ప్రకాష్, డిఎస్‌ఓ రాష్ట్ర ఇంచార్జి ఎన్ జాన్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎం నారాయణ, డిఎల్‌ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీను, డిఎల్‌ఓ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ ఎం రమేష్ కుమార్, ఎల్ బి మంజునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అమర్‌నాధ్‌ను కలిసిన వైకాపా నాయకులు

నక్కపల్లి,అక్టోబర్23,ప్రభాతవార్త



రాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్‌నాధ్‌ను పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలానికి చెందిన వైఎస్సార్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా మంత్రి నివాసంలో కలిశారు. ఎస్.రాయవరం మండలానికి సంబంధించి రాజకీయ, ప్రజలకు చెందిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. పరిశీలిస్తానని, ఏ కార్యకర్తకు అన్యాయం జరగకుండా చూస్తానని మాటిచ్చారు. మంత్రిని కలసిన వారిలో మత్స్యకార సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతా గురునాధరావు, పిఏసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్రరాజు, సీనియర్ పార్టీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, మామిడి చంటి, గుమ్ములూరు శ్రీను, రాజారమేష్‌తో పాటు ఎస్.రాయవరం మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# చెక్కపై దివాళి కళారూపం

## - సూక్ష్మకళాకారుడు దార్లరవి






నక్కపల్లి, అక్టోబర్23, ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా మండలంలోని చినదొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మకళాకారుడు దార్ల రవి దీపావళి పండుగకు ద్వీపం రూపం ప్రతిబింబిచే విధంగా ద్వీపం కళారూపాన్ని చెక్కాడు. సూక్ష్మ కళాకారుడు రవి చెక్కతో అనేక రూపాయలను తయారుచేస్తూ, పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నారు. దార్లరవి చెక్కిన ఈ కళారూపం పలువురిని విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈద్వీపాకృతిని తయారు చేయడానికి 2 గంటలు పట్టిందని, సూక్ష్మ కళాకారుడు రవి స్థానిక విలేఖరులకు చెప్పాడు.

# యూత్ పార్లమెంట్‌కు ఎంపికైన భరత్‌కుమార్

అరకులోయ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 నుంచి 22 అక్టోబర్ న విశాఖపట్నంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్‌లో జరిగిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బి.కళ్యాణం పాల్గొని బెస్ట్ పోజీషన్‌లో అవార్డు పొందారు. ఢిల్లీలో నిర్వహించబోయే యూత్ పార్లమెంటుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలియజేశారు. కళ్యాణ్‌ను ఎన్ఎస్ఎస్ పీఓలు, పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు అక్టోబర్ 23 (ప్రభాతవార్త



దీపావళి వెలుగులు పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ సందర్భంగా పాడేరు నియోజక వర్గ ప్రజల కు అల్లూరి జిల్లా ప్రజలకు అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అందరి జీవితాలలో దీపావళి వెలుగులు విరజిమ్మాలని, చెడుపై జరిగిన పోరులో జయించిన మంచివలె, ప్రజలు చెడును జయించి ఆనందంతో పాటు ప్రశాంతంగా జీవించాలని కోరుతూ దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు అక్టోబర్ 23, (ప్రభాతవార్త



దీపావళి వెలుగులు పండుగ అని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ఇన్ చార్జి పిఓ వి.అభిషేక్ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలలో దీపావళి వెలుగులు విరజిమ్మాలని, చెడుపై జరిగిన పోరులో జయించిన మంచివలె, ప్రజలు చెడును జయించి ఆనందంతో పాటు ప్రశాంతంగా జీవించాలని కోరుతూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకాశాన్ని అంటిన టపాసుల ధరలు

తగరపువలస,అక్టోబర్ 23(ప్రభాతవార్త

దీపావళి టపాసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఏడాదికేడాదికి టపాసుల ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఈ దీపావళి పండుగ అంటేనే చిన్న పిల్లలు నుంచి పెద్దవాళ్ళు వరకు చేసుకున్న పండుగ. ముందు దీపావళి పండుగ మంగళవారం అనుకున్నారు. కాని సూర్య గ్రహణం కారణంగా సోమవారం చేసుకుంటారు. అయితే దీపావళి పండుగ నేపథ్యంలో రెండు రోజులు బాణసంచా దుకాణాలకు పర్మిషన్ ఇచ్చారు. భీమునిపట్నం పరిధిలో మొత్తం 25 దుకాణాలకు పర్మిషన్ ఇచ్చారు. వాటిలో భీమునిపట్నంలో 4, దుకాణాలు బీచ్ సమీపంలో, తగరపువలసలో 20 దుకాణాలు పాత బ్రిడ్జి శివాలయం దగ్గర, మజ్జివలస -1 దుకాణం ప్రారంభమయ్యాయి. కానీ ధరలు విపరీతంగా పెరగడంతో వినియోగదారులు అంతంత మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. పిల్లలు కోసమైనా తప్పక కొనాలి కదా అని వినియోగదారులు అంటున్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ కూల్చివేత పనులను నిలుపుదల చేసిన కార్మికులు

తగరపువలస, అక్టోబర్ 23 (ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ కార్మిక సంఘాలకు యాజమాన్యానికి జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా కూల్చివేత పనులు చేపట్టడంపై కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కూల్చివేత పనులను ఆదివారం నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన పూర్తి బకాయిలు చెల్లించకుండా యాజమాన్యం కూల్చివేత పనులను చేపట్టడం దుర్మార్గమైన చర్యని అన్నారు. మారు సేర్ల కార్మికులు, ఫిక్స్ డిపాజిట్ చేసుకున్న వారికి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన తరువాత మాత్రమే ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఒప్పందానికి వ్యతిరేకంగా పనులు చేపట్టడం తగదని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దల్లి అప్పల రెడ్డి, కైలాస్ రెడ్డి, ఎం.ఆది నారాయణ, కొండపు ఈశ్వరరావు, రామ్ పైడి, ఎం.దేముల్లు, రామారావు, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరకాసురుని వధ



భీమునిపట్నం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త

నరక చతుర్దశి సందర్భంగా స్థానిక శివాలయం వీధిలో నరకాసురుని వధ జరిగింది. ముమ్మిడి శెట్టి ఆదిత్యం ఆధ్వర్యంలో జరిగింది. ఆర్.సింగరా చార్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్ష కమిటీ మైలపల్లి షణ్ముఖ రావు, మధు పంతులు, ముమ్మిడిశెట్టి సత్యానందం, ముక్కామల కామేశ్వరరావు పాల్గొన్నారు.

## మాడుగులలో ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం


మాడుగుల అక్టోబర్ 23 (ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గత ఆరు రోజులుగా మాడుగుల పంచాయితీలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. పంచాయితీ పరిధిలో గల ఒకటో వార్డులో ఈనెల 18న ఎం గడబూరులో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఆదివారం 16వ వార్డున ఎం రామచంద్రపురంలో ముగిసింది. ఈ ఆరు రోజులు పాటు సుమారు 3600 గృహాలను సందర్శించిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి ఒక కుటుంబానికి అందిన ఆర్థిక సాయం వివరించారు. ప్రజల ద్వారా స్వీకరిస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా అధికారులను అప్రమత్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు మంత్రులు గడపగడపకు రావడం ప్రజల సమస్యలను గ్రామ సమస్యలను స్వయంగా తెలుసుకోవడం వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమం గొప్పదంటూ పలువురు ప్రశంసిస్తూ అనేక చోట్ల ఉప ముఖ్యమంత్రి సత్కారాలు చేశారు. మాడుగుల పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. గడపగడప కార్యక్రమంలో ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలన్నారు. మొత్తం మీద గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష లభించిందని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి రామధర్మజ, మండల ఉపాధ్యక్షులు పిఎ రాజా రాం, కొత్తపల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు విజయలక్ష్మి, మహేశ్వరి, ఉష్మా, వార్డు సభ్యులు వైసిపి నాయకులు, బి శ్రీనివాసరావు ఎస్ సత్తిబాబు జై వరహాలు ఎస్ జగన్ ఎస్ వాసు కె శ్రీధర్, ఎం అశోక్, వి గణేష్, వై హేమంత్, ఓన్ని ఎంపాలి నాయుడు, ఎండిఓ మీనా కుమారి, తహసిల్దార్ పీరీరత్నం, ఉపతహసిల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ ఏ ఈ సత్య నారాయణ, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నియమించండి

నక్కపల్లి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త



మండలంలోని సీతంపాలెం ఎలిమెంటరీ పాఠశాల లాక్కు తక్షణం ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ ఎండిఓ సెంకుకూరు సీతా రామ రాజుకు వినతిపత్రం అందజేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయులను నియమించాలని వినతిపత్రం అందజేశారు. పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వేంపాడులో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు

నక్కపల్లి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామంలో ప్రభాస్ ఫ్యాన్స్ అభిమానులు క్షత్రియ సేవా సంఘం సభ్యులు హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామాలయం వద్ద ఆదివారం రాత్రి యువ నాయకుడు అల్లంపూడి సురేష్ రాజు చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు పలు సేవా కార్యక్రమాలను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అభిమానులు క్షత్రియ సేవా సంఘం సభ్యులు పలు యువకులు పాల్గొన్నారు.

## మాడుగులని ఆదర్శంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

### పాతిక కోట్లతో అభివృద్ధి : ఉప ముఖ్యమంత్రి బూడి

మాడుగుల అక్టోబర్ 23 ప్రభాతవార్త



గ్రామాలలో ప్రజల తాలూకు సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా తమకు పూర్తి అవకాశం ఇచ్చిన మాడుగుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాడుగులలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా విలేఖర్లతో మాట్లా డుతూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఇష్టంగా, ప్రజల పట్ల బాధ్యతతో చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో కొన్ని సమస్యలు హృదయాన్ని కలచి వేశాయనీ, దీనావస్థలో ఉన్న వారిని ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అందుకుంటామన్నారు. అర్హతే ప్రామాణికంగా సాంకేతిక, వివక్ష పర



మైన సమస్యలు తొలగించి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మాడుగులలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రజలు సహకారం మోదకొండమ్మ ఆశీస్సులు కారణమని అన్నారు. 2014-19లో శాసనసభ్యుడిగా ఉన్నా కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మద్దతుకరు వైనందువల్ల ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను ఈ స్థానంలో ఉంచారు. అందుకే రెండింతల అభివృద్ధి దిశగా మాడుగు లను తీర్చిదిద్దుతానన్నారు. గడపగడప కార్యక్రమంలో తారస పడిన అభాగ్యులకు చేయుత నందిస్తానని, ఆర్థికంగా సహాయపడి, తల్లిదండ్రులు లేని వారి పూర్తి బాధ్యతలు స్వీకరిస్తున్నానని అన్నారు. గ్రామ వీధులలో పర్యటన సమయంలో సిసి రోడ్లు, డ్రైనేజీ అత్యవసర అభివృద్ధి పనులు కోసం రూ.60 లక్షలను మంజూరు చేస్తున్నామని అవి కాకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి కోసం మరింత ఆర్థిక సహకారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా మాడుగుల పట్టణంలో పూర్తి స్థాయిలో నాణ్యమైన డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలు ఏర్పాటు చేస్తా మని మాడుగుల పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. గదబూరులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మోదమాంబ కాలనీలో ఎంపీ భీశెట్టి సత్యవతి సహకారంతో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. మాడుగుల పట్టణ ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా పూర్తిస్థాయిలో నీటి సౌకర్యం కోసం రూ.6.50 కోట్లతో పనుల ప్రారంభిస్తున్నామని తెలిపారు. మాడుగుల ప్రజలు కోరుకున్న విధంగా మాడుగుల నుంచి సాగరం రోడ్డును రూ.6.20 కోట్లతో నిర్మాణం చేస్తు న్నామని స్థానిక సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో నాణ్యత ప్రమాణాలలో లోపం లేకుండా పూర్తి చేస్తామన్నారు. మాడుగులలో డిగ్రీ కళాశాల భవనానికి స్థల సేకరణ చేశామని త్వరలోనే కళాశాల భవనాన్ని నిర్మిస్తామని మాడుగులలో చేపట్టబోయే నిర్మాణాలు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నామన్నారు. ప్రజలకు వెతికి మంచి చేయాలనే ఆలోచనతో ఉన్నామని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సంక్షేమం అభివృద్ధి సమయ పాలనలో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు ఆర్థిక, ఆరోగ్యపరమైన సుపరిపాలన అందిస్తున్న సిఎం జగన్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని చెప్పారు. మొత్తం మీద గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాడుగుల అభివృద్ధికి సుమారు ఇరవై నుంచి ఇరవైఐదు కోట్లు కేటాయించి అన్ని విధాలా అభివృద్ధి చేయుటకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తీసుకున్న చొరవ ప్రశంసనీయమైన అభినందిస్తున్నారు.

## వరహానదిలో యువకుడు మృతదేహం

నక్కపల్లి, అక్టోబర్ 23,ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు కాలుజారడంతో వరహానది ప్రవాహానికి యువకుడు మృతి చెందిన సంఘటన. ఎస్.ఐ ప్రసాద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెనికి చెందిన సమ్మంగి రమణ (23) పాయకరావుపేట శ్రీప్రకాష్ పాఠశాలలో స్కూల్ బస్సుకు క్లీనర్‌గా పనిచేస్తున్నాడని, శనివారం కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న వరహానదికి వెళ్లగా కాలుజారిపడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రమణ మృతిచెందాడు. మృతదేహాన్ని ఆదివారం గుర్తించామని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో ఘన నివాళి

పాడేరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సూచనలు మేరకు విద్యార్థులతో కలిసి పోలీసులు కొవ్వొత్తులతో పాడేరు పట్టణంలో ఆదివారం రాత్రి ర్యాలీ నిర్వహించిఘన నివాళులు అర్పించారు. పోలీస్ అమరవీరులకు జోహర్లు అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు సర్కిల్ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్స్ లక్ష్మణరావు,రంజిత్ పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న వ్యక్తిపై హత్యాయత్నం

### బ్లేడుతో గొంతు కోసిన దుండగులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



నిద్రిస్తున్న వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు సమాచారం మేరకు ఆరిలోవ, ఆదర్శనగర్‌లో సామిరెడ్డి శ్రీను కూలి పనులు చేసుకొంటూ తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఇంటి బయట సెల్ఫ్ మీద నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు శ్రీను గొంతునే పదునాటి ఆయుధంతో కోసి పరారయ్యారు. దీంతో బాధితుడు అరుస్తూ కేకలు వేయంతో భార్యపిల్లలు తలుపులు తీసి తీవ్రంగా గాయపడిన శ్రీను ఆసుపత్రికి తరలించారు. తమకు గిట్టనివారు బ్లేడుతో గొంతుకోసి ఉంటారని తన భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన నేరస్తులకు కనిపెట్టి శిక్షించాలని శ్రీను భార్య రమణమ్మ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆరిలోవ సిఐ ఇమ్మాన్యుయేల్ రాజ్ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యాపారిని బెదిరించి రూ. 1.20 లక్షల దోపిడి

### ఆరుగురు నిందితుల అరెస్ట్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ఓ వ్యాపారిని బెదిరించి దోపిడీకి పాల్పడిన నేరస్తులకు పోలీసుల అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తిలో వినయ్ ప్యారడైజ్ సమీపంలో స్టాక్‌పాయింట్ ఉన్న బైలపూడి అప్పలకృష్ణ ఆనందపురం, పెందుర్తి ఆయ్యప్ప టెంపుల్ ప్రాంతాల్లో వ్యాపారం చేసుకుంటారు. ఈనెల 21న రాత్రి 9:30 గంటల సమయంలో రెండు లారీల్లో మెటీరియల్ తీసుకుని తన స్టాక్‌పాయింట్‌లో ఆన్‌లోడ్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. రాత్రి 11:30 నుంచి 12 గంటల మధ్య నంబర్ ప్లేట్ లేని స్విఫ్ట్ కారులో కొందరు గుర్తు తెలియని దుండగులు అక్కడకు వెళ్లారు. తాము విలేకరులమని చెప్పి వ్యాపారం చేసుకోవాలంటే రూ 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం అప్పలకృష్ణను కొట్టి రూ 1.20 లక్షలు బలవంతంగా తీసుకొని మిగిలిన సొమ్మురూ. 1.80 లక్షలు తర్వాత ఇవ్వాలని హెచ్చరిస్తూ అక్కడ నుంచి పరారయ్యాడు. దీంతో బాధితుడు అప్పల కృష్ణ పెందుర్తి పోలీసుల్ని ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం రోబరీకి పాల్పడిన నిందితులు బొద్దపు హేమంత్ కుమార్(22), సిద్ధాని గోపి (39), తంగేటి నానాజీ అలియాస్ నాని (68), గొర్లి గణేష్(26) నందపరపు ఈశ్వర సాయి (గాంరెడ్ల మహేష్‌లను అదుపులోకి తీసుకొని రూ 1.20 లక్షలను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## సత్తా ఉన్న వారు సీతంరాజు.. పట్టభద్రుల పక్షాన నిలబడతారు

5వపేజీ తరువాయి



ప్రచారాలను తిప్పికొట్టాలని, గ్రామగ్రామాన ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి ఓటు చేర్పించడమే కాకుండా, ఓటు వేసే వరకు తన వెంటే ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో చేస్తున్నారని, ఆ అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం సీతంరాజుకు సుధాకర్‌కు పాయకరావుపేట నియోజకవర్గమే నాంది కావాలని అందుకు ప్రతీ ఒక్కరూ రాత్రింభవల్లు కష్టపడాలని కోరారు. సీతంరాజు సుధాకర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని కానీ ప్రతిపక్షాలన తప్పుడు ప్రచారాలను తప్పికొట్టి, సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం అర్హత కలిగిన ప్రతీ ఒక్క ఓటరును ఓటరుగా చేర్పించి ఓటు వేయాలని కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్ది



సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అపారమైన నమ్మకంతో ఎంపికి చేశారని, వారికి ధన్యవాదాలు తలుపుతూ, ఉత్తరాంధ్ర పట్టబధ్రుల కోసం వారి సమస్య పరిష్కారానికి కష్టపడి పనిచేస్తానని అభివృద్ధి అంటూ చూశామంటే వైఎస్సార్ ప్రభుత్వంలోనే చేశామన్నారు. ఉచిత పధకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెలీ స అభ్యర్తగా అర్హత కలిన ప్రతీ ఒక్కరూ నమోదు చేయించుకోవాలని, పనిచేసే ఉద్యోగులు పరవాలేదని, వారు ఉద్యోగం చేసే గుర్తింపుకార్డు ఉంటే, వారు ఓటరుగా అర్హత పొందవచ్చని చెప్పారు. వేగవంతంగా గ్రామాలు వారిగా పట్టభద్రులను కలిసి ఓటర్లుగా చేర్పించాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న నాయకులు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి లంక



సూరిబాబు, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర వైకాపా అదనపు కార్యదర్శి, రైల్వేబోర్డు మెంబర్ దత్తుడు రాజు, మత్స్యకారులు సొసైటీ జిల్లా అధ్యక్షులు మాతా గురనాధరావరు, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, మండల పార్టీ నాయకులు ధనిశట్టి బాబు, గూటూరు శ్రీనివాసరావు, విసరపు తాతారావు, లొడగల చంద్రరావు, దగ్గుపల్లి సాయి, శీరం నర్సింహమూర్తి, జగతా శ్రీను, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, ఎ.నూకినాయుడు, మాజీ ఎంపిపి బొల్లంబాబ్జీ, గొర్ల నర్సిం హమూర్తి, కె.సుందరలత, మార్కెట్ చైర్మన్ మామిడి చంటి, పిఎసిఎస్ అధ్యక్షులు చేకూరు శ్రీరామచంద్రరాజు, సర్పంచ్ లోవరాజు, రాజా కన్నా, వంగలపూడి రాముతో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో డీసీపీ దురుసుగా ప్రవర్తించలేదు

5వపేజీ తరువాయి

లెటర్ ద్వారా పర్మిషన్ అడగడం జరిగిందన్నారు. కానీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నప్పటికీ ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా భారీఎత్తున ప్రజలు ఎయిర్పోర్టుకు తరలించారు. అక్కడ అదే సమయానికి విశాఖ గర్జన సభను ముగించుకుని ఎయిర్పోర్టుకు చేరుకున్న మంత్రులు రోజా, జోగి రమేష్, విడదల రజనీతో పాటు ఎమ్మెల్యే అదీప్‌రాజు, టిటిడి ఛైర్‌పర్సన్ వైవి సుబ్బారెడ్డి వాహన శ్రేణిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడమే కాకుండా అక్కడ ఉన్న ప్రభుత్వ ఆస్తులు కూడా పెద్దఎత్తున ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఆ దాడిలో రోజా పి.ఎ దిలీప్ కుమార్‌కు, పెందుర్తి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలు కావడంతో వారు ఇచ్చిన ఫిర్యాదులోని సమాచారం మేరకు జనసేన నాయకులు, కేడర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ దాడిలో దిలీప్ కుమార్‌కు తలపై పదునైన ఇనుప వస్తువుతో కొట్టడం వల్ల తగిలిన లోతైనా గాయం వల్ల పలు స్టిచస్ కూడా వేయడం జరిగిందని, ఈ దాడి మంత్రి రోజాని టార్గెట్ చేసి చేయడం జరిగినది కానీ వారి మధ్యలో దిలీప్‌కుమార్ ఉండటం వల్ల అతనికి తలపై తీవ్రగాయం అయ్యిందని స్పష్టం చేశారు. పోలీస్ విచారణలో మంత్రులు, ఇతర నాయకులు పైన వివిధ సమూహాలుగా వ్యక్తులు, వేరువేరు నాయకులను టార్గెట్ చేస్తూ వివిధ రకాలుగా దాడి చేయడం జరిగిందని నిరూపణ అయిందని సిపి పేర్కొన్నారు. ఇది కేవల అప్పటికపుడు నిర్ణయించుకుని చేసిన దాడిగా బావించలేము కనుక దీని వెనక ఇతర నాయకులు ఉండి ఖచ్చితమైన పథక రచన ద్వారా దాడులు చేసినట్టు విచారణంలో తెలియడంతో అదేరోజు 70 మంది నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపర్చడం జరిగిందని చెప్పారు. రిమాండ్ రిపోర్టులో ఉన్న అంశాలను పరిశీలించి న్యాయస్థానం 9 మందికి రిమాండ్ విధించడం జరిగిందనీ, మిగిలిన వారిని స్తొ పూచీకత్తుమీద విడుదల చేయడమైనదన్నారు. ఈనెల 15న పవన్ కళ్యాణ్ భారీ ర్యాలీ సందర్భంగాపై దాడులే కాకుండా జాతీయ రహదరిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో నిత్యావసర సేవలకు అంతరాయం కలగడమే కాకుండా విశాఖ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. ఈ సందర్భంలో 30 మంది విమాన ప్రయాణికులు సకాలంలో అంతరాయం కలగడమే కాకుండా విశాఖ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి స్పష్టం చేశారు. ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని తేదీ 16న పవన్ కళా ్యణ్ మరలా ర్యాలీగా జనవాణి కార్యక్రమం కోసం పోర్ట్ స్టేడియంకు వెళ్ళుతున్నారన్న సమాచారం మేరకు వారికి ర్యాలీలు బహింగ సభలు నిర్వహించాలని ఉంటే ముందుస్తు గా పోలీస్ అనుమతి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం తీసుకోవాల్సి ఉంటుందని మాత్రమే తెలియజేశామని చేప్పామే తప్ప వారిని జనవాణి కార్యక్రమంలో పాల్గొనకుండా ఎక్కడా నివారించలేదన్నారు. తమ నాయకులు జైల్లో ఉండగా తాను జనవాణి కార్యక్రమంలో పొల్గొనలేనని తెలియజేస్తూ వారు తమ పార్టీ నాయకులు వరప్రసాద్ ద్వారా జనవాణి కార్య క్రమం పోర్టు స్టేడియంలో నిరాటంకంగా కొనసాగించం జరిగిందనా ్నరు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా వారికి తగినంత పోలీసు భద్రతా ఏర్పాట్లను కూడా చేయడం జరిగిందన్నారు. లా అండ్ ఆర్డర్, క్రిమెస్ డీసీపీలు వారి సిబ్బంది అందరూ కూడా వారి పర్యటనలో ఆ మూడు రోజులు బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నారు. వారి ర్యాలీకి పర్మిషన్ లేనందునే ఆ విషయాన్ని లా అండ్ ఆర్డర్ డీసీపీ స్వయంగా పవన్ కళ్యాణ్‌కి తెలియజేసి వారిని ర్యాలీ నిలిపివేసి హోటల్‌కు చేరుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగిందే తప్పా ఎక్కడా పవన్ కళ్యాణ్‌తో దురుసుగా ప్రవర్తించడం జరగలేదని స్పష్టం చేశారు. జనసేన నాయకులు ఆరోపణలు పూర్తి అసత్యాలని వారి కేడర్, నాయకులు మంత్రులు, ఇతరులపై చేసిన దాడి కారణంగానే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు ప్రజలు, ముఖ్యంగా యువకులు ఇటువంటి చర్యల ద్వారా క్రిమినల్ కేసులలో ఇరుక్కొని తమ బండారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీపీ సూచించారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణలో అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఆవశ్యం

5వపేజీ తరువాయి

తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై 90 నుంచి 95శాతం మంది ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలు ఏకమైతేనే అది సాధ్యమవుతుందన్న భావన ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎవరైనా ఈ విషయాన్ని గుర్తించాలని, గుర్తించాల్సి ఉందన్నారు. సొంత ఎజెండాలను పక్కన పెట్టాలని, పార్టీ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకోసమైనా పొత్తులతోనే 2024 ఎన్నికలకు వెళ్ళాలని ఆయన వ్యాఖ్యానించారు.

**వైసీపీ అరాచకాలపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి.. కేంద్రానికి నివేదిక పంపాలి**

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అరాచకాలు మితిమీరిపోతున్నా యని గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని, కేంద్రానికి నివేదిక అందించాలని విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. 2024 తరువాత రాష్ట్రంలో బూతులు మాట్లాడే మంత్రులు కనుమరుగవుతారని జోష్యం చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే డైరెక్షన్ మేరకు రాష్ట్ర మహిళా కమిషనర్ నడుచుకుంటోందని ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్‌కు నోటీసులు జారీ అయ్యాయన్నారు. మహిళలను కించపరిచే విధంగా నిత్యం బూతులు మాట్లాడే మంత్రులకు, నగ్న వీడియోల్లో అడ్డంగా బుక్కయిన ఎంపి గోరంట్ల మాధవ్‌కు ఇంతవరకూ ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ఆయన మహిళా కమిషన్‌న్ను నిలదీశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకోవడం దారుణమన్నారు. 40 రోజులుగా ఐడీ కార్డులు అడగని ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు అడుగుతోందని నిలదీశారు. టిడ్కో ఇళ్ళకు నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో దీపావళి వెలుగులు తెచ్చామని మంత్రి సురేష్ గొప్పలు చెప్పారని కాని కొంతమంది జీవితల్లో చీకట్లు నింపారని ఆరోపించారు. అర్హులైన వారికి అలాట్‌మెంట్లు ఇచ్చిన తరువాత వాటిని రాజకీయ దురుద్ధేశ్యంతో రద్దు చేయడం దారుణమన్నారు. ఇళ్ళు ఇవ్వలేదని, అయితే వారి బ్యాంకు ఎకౌంట్ల నుంచి నెల నెలా ఈఎంఐలు వాయిదాలు కట్ అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై తాను జీవీఎంసీకి లేఖలు రాసినా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇళ్ళు రాకపోవడంతో ఉత్తర నియోజకవర్గంలోని రాధ అనే మహిళ మనోవేధనకు గురై గుండెపోటుతో మరణించిందన్నారు. టిడ్కో ఇళ్ళ కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న స్థలాలు ఊరికి దూరప్రాంతాల్లో ఇళ్ళు కేటాయించారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శరభ వేమనబాబుపై ఇనుపరాడ్డుతో దాడి..తలపై తీవ్ర గాయం

పాడేరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త



భారతీమ జనతాపార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శరభ వేమనబాబుపై అమ్మఆర్ట్స్ కాము ఇనుప రాడ్డుతో దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచారని దాడికి పాల్పడిన అమ్మఆర్ట్స్ రామును పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని బిజెపి ఎస్సీమోర్చ జోనల్ ఇర్‌చార్జి పెనుమాక రవికుమార్ డిమాండ్ చేశారు. తలకు తీవ్రంగా గాయపడిన వేమనబాబును మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించినట్టు రవికుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా బిజెపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శరభ వేమన బాబుపై ఇనుపరాడ్డుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన అమ్మఆర్ట్స్ రాముపై చర్యలు తీసుకోవాలని కొండపల్లి రాంబాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు పాడేరు పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయనున్నామని అయితే పార్టీలకు సంబందించిన గొడవలు కాదని వీరిద్దరి మధ్య వ్యక్తిగతంగా ఉన్న ఆర్థిక లావాదేవీల్లో భాగంగా ఈ ఘర్షణ చోటుచేసుకుందని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శరభవేమనబాబు, అమ్మఆర్ట్స్ రాముకు ఆదివారం సాయంత్రం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్టు పేర్కొన్నారు.



నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్న దృశ్యం

## ఎదురెదురుగా ఆర్టీసి బస్సు, ఆటో ఢీ

### ముగ్గురు మృతి.. ఆరుగురికి గాయాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని జమిస్తాపూర్ గేటు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ వస్తున్న ఆర్టీసి బస్సు నాగర్‌కర్నూల్ వైపు నుండి శ్రీశైలం క్షేత్రానికి వెళుతున్న అటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోడ్రైవర్‌తోపాటు వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లికి చెందిన భీమప్ప కుటుంబసభ్యులతో కలిసి అదే గ్రామానికి చెందిన రామకృష్ణ ఆటోను అద్దెకు తీసుకుని శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళు తుండగా మార్గమధ్యంలో జమిస్తాపూర్ గేటు సమీపంలో అచ్చంపేట నుండి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆర్టీసి బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్ రామకృష్ణ (25) మణెమ్మ (61) మృతి చెందారు. 108 అంబులెన్స్‌లో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భీమప్పను అతని భార్య నర్సమ్మతోపాటు కుమారులు సురేష్, మహేందర్, కోడలు కవితను చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కవిత (26) మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్సై విజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వారి నుండి సంఘటన వివరాలు సేకరించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో తీవ్రవిషాదం నెలకొనింది. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాలను ఆదివారం మధ్యాహ్నం స్వగ్రామనికి తరలించారు.

## మునుగోడు ఉపఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నాం: సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** మునుగోడు ఉప ఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ విషయమై ఆయన ఆదివారం మీడియాతో ఈవీఎంలు,పోస్టల్ బ్యాలెట్ల కోసం బ్యాలెట్ పేపర్ల ముద్ర పూర్తయిందన్నారు. 35శాతం అదనపు ఈవీఎంలు,వీవీ ప్యాట్లు రిజర్వ్ అధికారికి కేటాయించామని తెలిపారు. అవసరమైన సంఖ్యలో పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. మునుగోడులో ఇప్పటి వరకు 12 కేసులు నమోదయ్యాయని, అక్రమంగా తరలిస్తున్న 2.49 కోట్లు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. సమాచారం కోసం 0868-2230198 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 3న జరుగునున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఉప ఎన్నిక సందర్భంగా స్థానిక సెలవు ప్రకటించింది. పోలింగ్ కేంద్రాలు ఉన్న కార్యాలయాలు, సంస్థలకు పోలింగ్ ముందు రోజు కూడా సెలవు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేసే కార్యాలయానికి లెక్కింపు రోజున కూడా సెలవు ఇవ్వాలని ఆదేశించింది.

## ఆర్టీసి కార్మికులకు పిఆర్సీ

### కంటికి రెప్పలా కాపాడుకుంటాం: సంస్థ ఛైర్మన్ గోవర్ధన్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్టీసీ) కార్మికులకు పీఆర్సీ అమలు చేసేందుకు నిర్ణయించింది. అంతే కాకుండా రూ. 100 కోట్లమేర పెండింగ్ బకాయిలు ఇచ్చేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ అంగీకరించినట్లు సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించిన నియమావళి అమల్లో ఉన్నందున ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపు విషయమై అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. ఎన్నికల సంఘం నుండి అనుమతి రాగానే ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ, బకాయిలను చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో సంస్థ ఉద్యోగులకు బస్ భవన్ సాక్షిగా 100 కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు, దీపావళి పండగ అడ్వాన్సులు ప్రకటించినట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ అన్ని విధాలుగాను సహాయ, సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఉద్యోగుల పీఆర్సీపై కూడా చర్చించడం జరిగిందన్నారు. 2017 సంవత్సరం నుండి ఆర్టీసీలో పీఆర్సీ పెండింగ్‌లో ఉందని, దీనిపై సంస్థ ఎండి సజ్జనార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రక్రియ ప్రారంభించడానికి ప్రభుత్వానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరినట్లు వివరించారు. ఎన్నికల ప్రధాన అధికారి నిర్ణయం తర్వాత కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పీఆర్సీ అమలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. సంస్థ కార్మికులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## కనువిందు చేస్తున్న సదర్ దున్నలు



సదర్ దున్నలతో ఎడ్ల హరిబాబుయాదవ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 27న నిర్వ హించబోయే సదర్ ఉత్సవానికి సిద్ధంగా ఉన్న దున్నలు ముషీరాబాద్ ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. ముషీరాబాద్‌కు చెందిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ దాదాపు రెండు వేల కిలోమీటర్ల దూరం నుండి శ్రీకృష్ణ దున్నను సదర్‌లో ప్రదర్శించేందుకు ముషీరాబాద్‌కు తీసుకువచ్చారు. హరియాణా రాష్ట్రం లోని ఇసార్ జిల్లా జుగ్లన్ గ్రామానికి చెందిన ఈ శ్రీకృష్ణ దున్న ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1800 కిలోల బరువుతో, ఏడు అడుగుల ఎత్తుతో, 18 అడుగుల పొడవుతో ఆకర్షనీయంగా ఉంది. శ్రీకృష్ణ దున్నకు ప్రతి రోజూ ఐదు వేల రూపాయల విలువైన ఆహారం అందిస్తారని, ఉదయం పది లీటర్లపాలు, డ్రైఫ్రూట్స్, పండ్లు, నెయ్యి, బెల్లం తదితర వాటిని ఆహారాన్ని ఉదయం, సాయంత్రం పెడతారని ఎడ్ల హరిబాబు యాదవ్ తెలిపారు. అంతే కాకుండా ఆవనూనెతో మసాజ్ చేయటంతోపాటు, షాం పూతో స్నానం, దీని ఆలన, పాలన చూసేందుకు ఇద్దరు పనివాళ్లు, ఇది పడుకోవ టానికి ప్రత్యేక మ్యాట్, ఫ్యాన్‌లు ఉంటాయని తెలిపారు. సదర్‌లో పాల్గొనేందుకు శ్రీకృష్ణ దున్న తోపాటు పంజాబ్ రాష్ట్రానికి చెందిన కింగ్ దున్న, తెలంగాణ పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు చెందిన తలసాని అర్జున్ యాదవ్ దున్న, నగరానికి చెందిన భీమ్ దున్నలు సైతం సిద్ధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. కింగ్ దున్న కూడా ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1600 కిలోల బరువుతో, ఆరున్నర అడుగుల ఎత్తుతో ఆరు ఫీట్ల పొడవుతో ఆకర్షణీయంగా ఉందని, అదేవిధంగా తలసాని అర్జున్‌యాదవ్ దున్న నాలుగు సంవత్సరాల వయ సు కలిగి, 1500 కిలోల బరువుతో ఆరుఫీట్ల ఎత్తుతో, 15 ఫీట్ల పొడవుతో బాహు బలి దున్నగా కనిపిస్తుందని వివరించారు. ఈ దున్నలు 27న జరిగే సదర్ ఉత్సవంలో సందడి చేయనున్నాయని తెలిపారు.

## తెలంగాణలో టిఎన్జీఒ ఉద్యోగుల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తా

● ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఎన్జీఒ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సొసైటీ సభ్యుల స్థల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉందని, ముఖ్యంగా ఫిట్మెంట్‌కు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కరించడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లోఉన్న సమస్యలు కూడా ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. టిఎన్జీఒ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో సొసైటీకి భూములు కేటాయించడం జరిగిందని, కోర్టు పరిధిలో ఉన్న సొసైటీకి సంబంధించిన సమస్యను కూడా పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం భూములు కేటాయింపు విషయంలో సొసైటీ సభ్యులకు న్యాయం జరిగే విధంగా కృషిచేస్తున్నామన్నారని, సభ్యుల సహకారం ఇందుకు చాలా అవసరమని అన్నారు. సొసైటీ కార్యదర్శి జి.మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు జి.రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి టి.రాజేందర్, కోశాధికారి ఎ.శ్రీనివాస్, టిజీఒ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్‌లు ఎం.శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, సాధిక్, శ్రీధర్‌రెడ్డి, దామోదర్, సంధ్యారాణి, అమరజ్యోతి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహరాజు, కేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

## పిఎం కిసాన్ యోజన కింద రైతులకు సగం ధరకే ట్రాక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ట్రాక్టర్ అద్దెకు తీసుకుని లేదా ఎద్దుల సాయంతో వ్యవసాయం చేస్తున్న రైతులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ట్రాక్టర్ యోజన పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రైతులకు ట్రాక్టర్ సగం ధరకే లభిస్తుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. రైతులకు ట్రాక్టర్లు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుంది. దీని కింద రైతులు ట్రాక్టర్లను కంపెనీ నుండి సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. మిగిలిన డబ్బును ప్రభుత్వం సమకూర్చుతుంది. ఇది కాకుండా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత స్థాయిలో రైతులకు ట్రాక్టర్లపై 20 నుండి 50 శాతం సబ్సిడీని కూడా ఇస్తున్నాయి. కేంద్రం ఒక రైతుకు ఒక్క ట్రాక్టర్‌పై మాత్రమే సబ్సిడీని ఇస్తుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఆధార్‌కార్డు, ల్యాండ్ పేపర్, బ్యాంక్ వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో కలిగి ఉండాలి. ఈ పథకం కింద రైతులు సమీపంలోని ఏదైనా సిఎస్సీ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించింది.

## ఆందోళనలో డిఎవి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని దయానంద్ ఆంగ్లో వేదిక్(డీఏవీ) స్కూల్ గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో పాఠశా లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశా లల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. విద్యాసంవత్సరం మధ్యలో పాఠశాల గుర్తింపును రద్దుచేసి.. పాఠశాలను మూసివేయడం సరైంది కాదని.. పాఠశాలను కొనసాగిం చాలని.. పాఠశాల నిర్వహణనకు ప్రభుత్వమే తీసుకోవాలని ఆదివారం జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు తీర్మానించారు. స్కూల్‌లో చిన్నారిపై జరిగిన లైగింకదాడి నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాల గుర్తింపును రద్దు చేసిన విషయం తెలిసిందే. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను దగ్గరలోని ఇతర పాఠశాలల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైంది కాదన్నారు. పాఠశాలలో చదువును యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులున్నారని.. వారిని ఇతర పాఠశాలల్లో చేర్చితే ఇదే విధమైన విద్యను అందించలేరని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్చుతారు సరే.. మరి అక్కడ పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 600 మంది వరకు సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లో ఉన్న డీఏవీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించామని.. ఇదే విషయాన్ని హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈవో)కి విద్యా శాఖ కార్యదర్శికి, విద్యా శాఖ మంత్రికి కూడా చెప్పాలని నిర్ణయించారు. త్వరలోనే వారిని కలిసి విజ్ఞప్తి చేయనున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసినంత మాత్రానా సమస్యకు పరిష్కారం దొరికినట్టు కాదు కదా అనే అభిప్రాయాన్ని కూడా కొందరు తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. అయితే జరిగిన ఘటన నేపథ్యంలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవల్సిం దేనని తల్లిదండ్రులు ముక్తకంఠంతో నిర్ణయించారు. కానీ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న స్కూల్‌ను ఇప్పుడు మూసివేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్పిస్తే.. అక్కడ ఫీజులు ఎవరు చెల్లించాలి.. ఏ స్కూల్‌లో చేర్పిస్తారు.. అక్కడ విద్య ఎలా బోధిస్తారు.. ఇలాంటి సమస్యలన్నీ ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వం పాఠశాలను స్వాధీనం చేసుకొని నిర్వహణను ప్రభుత్వమే చూసుకుంటూ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నారు. ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసి తమ పిల్లలను ఇతర పాఠశాలల్లో చేర్పించడం కంటే అక్కడే విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రజా సంఘాలు కూడా పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని.. ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పాఠశాలను కొనసాగించాలని తల్లిదండ్రుల సమావేశం తీర్మానం**

## యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాజీనామాకు ఆమోదం

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాజీనామాను ఆమోదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆ మేరకు పర్యాటక, సాంస్కృతికశాఖ గురువారం గెజిట్ విడుదల చేసింది.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును రాజశేఖరరెడ్డి హెల్త్‌యూనివర్శిటీగా మార్పు చేసినందుకు నిరసనగా తాను పదవులకు రాజీనామా చేసినట్లు తెలిపారు.అయితే తాను జగన్ హీరోగా అభిమా నిస్తానని ఆయన ప్రకటించారు.తాను రాజకీయాల్లో లేనని ఆయన చెప్పుకుని వచ్చారు.నిజానికి రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో హిందీ అకాడమి ఛైర్మన్‌గా పనిచేసిన వైఎల్‌పి ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉన్నారు.జగన్‌ను ఆయనకు అధికార భాషా సంఘం అధ్యక్షునిగా నియమించారు. తెలు గుభాషా ప్రాధికార సంస్థ ఏర్పాటుచేసి ఆయనకే బాధ్యతలు అప్పగించారు.అయితే వైఎల్‌పిని ఈ పదవిలో కొనసాగించడం పట్ల గత ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, అధికారభాషా సంఘా లపై పెత్తనాలు సాగించి లబ్ధప్రతిష్ట కవులను అవ మానించిన వ్యక్తులకే యార్లగడ్డ అనుకూల రీతిలో వ్యవహరించాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దాదాపు 40 ఏళ్ళగా కవులు కళాకారులకు అంది స్తున్న హంస,కళారత్న,ఉగాది పురస్కారాలను నిలిపివేసిన యార్లగడ్డ స్పందించలేదనే ఆరోపణలు వచ్చాయి.ఈ క్రమంలో యార్లగడ్డ ఇటీవల గిడుగు శ్రీరామమూర్తి అవార్డులను తన కోటరీకి ముఖ్యం గా ప్రభుత్వం ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడు తుంటే.నేరుగా సీఎంపై ఆరోపణలు ఇచ్చారనే ఆరో పణలు వెల్లువెత్తాయి.అంతే కాకుండా ఆ గుంపునకు చెందిన ఆర్థికంగా స్థితిమంతులైప 11 మందికి ఆయన అవార్డులు ఇచ్చారనే మూట కట్టుకున్నారు. వైఎల్‌పితో సాటు సాంస్కృతిక,సృజనాత్మకశాఖ కుడా ప్రభుత్వపాలసీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి అవకాశం ఇవ్వడాన్ని సీఎం తప్పుపట్టారంటున్నారు. ఏపీ సాంస్కృతిక కుడా పాద సాహిత్య పెత్తందారులను పిలిచి మరి పెత్తనం అప్పగించడంపైన విమర్శలు తలెత్తాయి.

ఈ క్రమంలో కొందరు వైఎల్‌పిపై సీఎం జగన్‌కు పలు ఆరోపణలు చేస్తూ లేఖలు పంపారు.ఈ పరిస్థితులన్నింటి సమీక్షించిన సీఎం జగన్ యార్లగడ్డ వద్ద కొంత అసహనం వ్యక్తం చేసారంటున్నారు. దాంతో హెల్త్ విశ్వవిద్యా లయం పేరు మార్పు సాకుతో తన పదవులకు రాజీనామా చేసారు.ప్రస్తుతం భాషా సాంస్కృతిక శాఖలన్నింటిని మాట రాకుండా పర్యవేక్షించాలని సీఎం జగన్ ఆదేశించారంటున్నారు.గత తెలు గుదేశంపార్టీ హయంలో అధికార భాషా సంఘానికి అధ్యక్షుడే లేరు.పొట్లూరి హరికృష్ణను పెట్టినా అప్పటి ప్రభుత్వం జీవో ఇవ్వలేదు.తాజా అధికార భాషా సంఘానికి అంగీకరిస్తే కొలకలూరి ఇనాక్, రాచపాలెం చంద్రశేఖరరెడ్డిలను నియమించే అవకాశం ఉందంటున్నారు.

## యాసంగి సీజన్‌లో విత్తనాలపై దృష్టి

### సబ్సిడీలు ఎత్తివేత.. రైతులకు భారంగా సీడ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** యాసంగి సీజనులో వరి సాగు చేయవద్దని చెబుతున్న వ్యవసాయ శాఖ ప్రత్యమ్నాయ సాగుపై దృష్టి సారించింది. ఈ నేపథ్యం లో అందుకు అవసరమైన విత్తనాలను అందు బాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. యాసంగిలో 9 రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు సూచించింది. వేరుశెనగ, శెనగ, నువ్వులు, కుసుమ, పొద్దుతిరుగుడు, మినుము, పెసర, ఆవాలు, ఆముదం తదితర విత్తనాల సేకరణలో విత్తనాభివృద్ధి సంస్థ నిమగ్నమైంది. వీటికి అవసరమైన టెండర్ల ప్రక్రియలో నిమగ్నమైంది. కాగా ఈ నెల మొదటి వారం నుండి ప్రారంభమైన యాసంగి సీజను నిమిత్తం రైతులు అప్పుడే విత్తనాలను సేకరించే పనిలో ఉన్నారు. కాగా తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. వచ్చే యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తి వేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది.

## వరికి వివిధ రకాల తెగుళ్లు

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంటకు వివిధ తెగుళ్లు వ్యాపించడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా వరి చేలుకు అగ్గి తెగులు సోకిందని చెబుతున్నారు.ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రైతాంగం వరి పంటకు అగ్గి తెలుగు సోకినట్లు రైతులు వాపోతున్నారు.

## రేపటి నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 పేరుతో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా రేపటి(మంగళవారం) నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 28 వరకు నిర్వహించనున్నారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమేనని అవకాశమిచ్చారు. 26 నుంచి 28 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 28న స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది.

## రాష్ట్రంలో మూడు రోజులు పొడి వాతావరణం

● తెలంగాణ ప్రాంతానికి తప్పిన తుపాన్ ముప్ప

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** గత వారం రోజులుగా వ్యవసాయ రంగాన్ని ఆందోళన గొలుపుతూ వచ్చిన తుపాన్ ముప్పు తెలంగాణ ప్రాంతానికి తప్పిపోయింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వరికోతల పనుల్లో ఉన్న రైతులకు వాతావరణ కేంద్రం చేసిన ప్రకటన పెద్ద ఊరట నిస్తోంది. రాష్ట్ర మంతటా వానాకాలం సాగు చేసిన పలు రకాల పంటలు కోత దశలో ఉన్నాయి. కాగా. గత వారం రోజులుగా రాష్ట్రంలో ప్రతికూల వాతావరణం,వర్షాలు,తుపాన్ హెచ్చరికలతో వ్యవసాయంగం కలవరపడుతూ వచ్చింది. పొడి వాతావరణం ఇదే రీతిలో మరో వారం రోజుల పాటు కొనసాగితే రాష్ట్ర మంతటా పంట కోతలు ఊపందుకోనున్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుంచి కూడా నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించటంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. గత 24 గంటలుగా వాతావరణ కొంత తెరపినిచ్చింది. రాష్ట్ర మంతటా పొడివాతావరణం మరో మూడు రోజుల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నందున వరి కోతల పనులు ఒక్కసారిగా ఊపం దుకుంటున్నాయి.

### 24న తీరం దాటనున్న వాయుగుండం

తెలంగాణ రాష్ట్రానికి తుపాను ముప్పు తప్పిటన్టే అని అధికారులు చెబుతున్నారు. ఈనెల 22న తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఒక మోస్తరు నుంచి తేలికపాటి జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలతో వ్యవసాయం రంగం కొంత ఆందోళనకు గురయినా తుపాను తేలిపోవటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. శనివారం నాటి వాయుగుండం బలపడి వాయువ్యదిశగా ప్రయాణించింది. ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతూ సాగర్ ద్వీపానికి 670 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తీవ్ర వాయుగుండం వాయువ్య దిశగా కదిలి రాగల 12 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఇది తన దిశను మార్చుకుని ఉత్తర ఈశాన్య దిశగా కదలి బంగ్లాదేశ్ తీరంలోని తింకోన ద్వీపం, శాండ్విప్ మధ్యలో బరిసల్‌కి దగ్గరల్లో ఈ నెల 25న ఉదయానికి తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## తెరుచుకున్న హరివిల్లు రిసార్ట్

### రిసార్ట్ దారి కొనసాగింపుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**వికారాబాద్, అక్టోబరు 23, ప్రభాత వార్త:** అనంతగిరిలోని హరివిల్లు రిసార్ట్ ప్రవేశ ద్వారానికి అటవీ శాఖ అధికారులు అడ్డంగా కందకం తవ్వడంతో హరివిల్లు రిసార్ట్ మూతపడిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై హరివిల్లు రిసార్ట్ యజ మాని గంగాధర్‌రావు హైకోర్టును ఆశ్రయించగా.. ప్రవేశద్వారం దారి యధావిధిగా కొనసాగించాలని హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు (స్టేటస్‌కో) జారీ చేసింది. ఈ విషయమై ఆదివారం హరివిల్లు రిసార్ట్ ప్రొప్రైటర్ గంగాధం రావు మీడియా సమావేశం నిర్వహించారు. హరివిల్లులో తప్పుడు పనులకు తావులేదని, సంబంధిత శాఖ అధికారులు ఎప్పుడైనా వచ్చి తనిఖీలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. రిసార్ట్‌లో తప్పుడు పని జరిగినట్లు నిర్ధారణ అయితే మరుసటిరోజు నుంచి హరివిల్లు రిసార్ట్‌ను తామే మూయించేస్తామని ఆయన స్పష్టం చేశారు. అటవీ భూమి హరివిల్లు రిసార్ట్‌లో ఉన్నట్లు భావిస్తే జాయింట్ సర్వే నిర్వహించి, అటవీ భూమి ఉన్నట్లు నిర్ధారణ అయితే నిరభ్యంతరంగా తీసుకోవచ్చని అటవీశాఖ అధికా రులకు సూచించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, న్యాయస్థానంపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన తెలిపారు. మా వైపు న్యాయం ఉన్నందునే హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న హరివిల్లు రిసార్టు యజమాని గంగాధర్‌రావు

## ఆర్టీసిలో సిసిఎస్, పిఎఫ్ సంస్థల బకాయిలను చెల్లించాలి

**యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి**

**సిఎం కెసిఆర్‌కు సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ**

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సీసీఎస్, పీఎఫ్ సంస్థల బకాయిలను వెంటనే చెల్లించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు ఆదివారం లేఖ రాశారు. ఆర్టీసీ సంస్థ రక్షణ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సెప్టెంబర్ 3న తమ పార్టీ తరపున వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు.

అనంతరం సెప్టెంబర్ 23న సమస్యలపై చర్చించారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏల్లో రెండింటిని ఈ నెల జీతంతో అమలు చేస్తామని, సకలజనుల సమ్మె కాలం జీతం చెల్లింపు, ఉద్యోగ విరమణ చేసిన వారి టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుకు నిర్ణయించడం అభినందనీయమని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. కార్మికులకు బకాయి ఉన్న రెండు వేతన ఒప్పందాల్లో ఒకదాన్ని నిర్ణయించడానికి మునుగోడు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు కావాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ లేఖ రాయడం సంతోషమన్నారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చిన వెంటనే కార్మిక సంఘాలతో చర్చించి గౌరవప్రదమైన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని లేఖలో కోరారు. ఆర్టీసీ కార్మికులు నిర్వహించుకుంటున్న సీసీఎస్‌కు చెల్లించాల్సి న బకాయిలతోపాటు పీఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సి న బకాయిలను చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఆర్టీసీ యాజమాన్యాపు వేధింపులను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. అదేవిధ:గా ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## సీలింగ్ ఫ్యాన్ బహుకరణ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలం బూర్జపాడు గ్రామానికి చెందిన గ్రామ మండపానికి సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు. ఇటీవల గ్రామంలో జనసేన నియోజకవర్గ నాయకులు లోళ్ల రాజేష్ పర్యటించడంతో స్థానిక గ్రామస్తుల కోరిక మేరకు సీలింగ్ ఫ్యాన్‌ను జనసైనికుల చేత అందజేశారు.

## పరిశుభ్రం చేసిన నీలకోనేరు చెరువు



సంతకవటి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో సోమన్నపేట గ్రామంలో నేలకోనేరు చుట్టూ కంపలు, నాచు పెట్టడం వల్ల ఈ చెరువులో ఎవరూ స్నానం చేసేవారుకాదు. ఇప్పుడు ఎవరు కూడా స్నానం చేయడానికి ఇబ్బందికరంగా ఉండేది. గత పది సంవత్సరాల కిందట ఈ చెరువుకి నీరు ఎవరు త్రాగినా రోగాలు రావు అనే నమ్మకం ఉండేది. అలాంటి చెరువు ఈ సంవత్సరం చెత్తపెంటలా తయారైంది. నాచు మరియు చెత్తా చెదారంతో నిండి ఉంది. సర్పంచ్‌కు చెప్పి దీని బాగుచేయమని చాలాసార్లు విన్నవించడం జరిగింది. అయినా సర్పంచ్ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే చందాలు వేసుకుని చెరువుని బాగు చేయడం జరిగింది. కార్తీకమాసం రావడంతో చెరువులో స్నానాలు, దీపాలు వదలడం వంటివి ఈ చెరువులో చేస్తారు. అలా చేయడం వల్ల ఎంతో పుణ్యం వస్తుందని గ్రామస్తుల నమ్మకం. అందుకే చెరువుని పరిశుభ్రం చేయడం జరిగింది.

## వడ్డితాండ్రలో వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ ప్రారంభం



సంతబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

దండుగోపాలపురం పిహెచ్‌సి పరిధి వడ్డితాండ్రలో వైద్యాధికారి డాక్టర్ బి.సుధీర్ ఆధ్వర్యంలో సర్పంచ్ అట్టాడ తిరుపతిరావు శనివారం వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌ని ప్రారంభించారు. విలేజ్ క్లీనిక్ కోసం నూతన భవనం నిర్మించినప్పటికి ప్రారంభం కాకపోవడంతో ప్రస్తుతానికి అద్దె భవనంలో ఈ సేవలు అందించనున్నారు. 30మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య సేవలను గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి పేదవారికి ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే 104 వాహనం సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోత సతీష్, చాట్ల అప్పలస్వామి, 104 వైద్యాధికారిణి డాక్టర్ కె.అలేఖ్య, డిఈఓ పూర్ణచంద్రరావు, ఎంపిహెచ్ఈఓ ప్రసాదరావు, ఫార్మాసిస్ట్ సుబ్రహ్మణ్యం, హెల్త్ సూపర్‌వైజర్ గణేష్, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి మాధవి, ఎఎన్ఎం నాగవేణి, ఆశలు రాంభాయి, రూప తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లేని రోడ్డు పనులు



ఆమదాలవలస, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పురుషోత్తపురం నుంచి రొట్టవలస గ్రామానికి వెళ్లే ఆర్అండ్‌బి రహదారి పనులు ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణ లేకుండా జరుగుతున్నాయ. పది కిలోమీటర్ల మేర నిర్మించే ఈ రహదారి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడం వలన ప్రయాణీకులు, పలు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రహదారి పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత జేఈ పర్యవేక్షణలో పనులు జరగాలి. ప్రస్తుతానికి పురుషోత్తపురం రహదారి పనులు బిటిరోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయి. బీటీరోడ్డు నిర్మాణం జరిగే సమయంలో జరగాలని నిబంధనలు పక్కాగా ఉన్నాయి. ఈ నిబంధన పట్టించుకోని అధికారులు నిర్లక్ష్యం వలన రోడ్డుపనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాలకు ఆర్అండ్‌బి నుంచి ఒక్క జేఈ మాత్రమే ఉండడం వలన పనులు పర్యవేక్షణ అంతంత మాత్రమే చెప్పుకోవచ్చును. దీంతోకూలీలు ఇంజనీర్లుగా అవతారం ఎత్తి రహదారి పనులు జరుగుతున్నాయి. ఇలాంటి పర్యవేక్షణ లేని పనులు జరపడం వలన రోడ్డు మూణ్ణాళ్ల ముచ్చటగా తయారవుతుందని పాలవలస, రొట్టవలస, పురుషోత్తపురం, పెద్దపాలెం, చిన్నపాలెం, రావివలస, వెంకటపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీ హయాంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం



రాజాం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలోని పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టీడీపీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ పిలుపు నిచ్చారు. ఆదివారం రాజాం బస్టాండ్ సమీపంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్‌కుమార్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటర్లు నమోదుకు సంబంధించి ప్రత్యేక శిబిరాన్ని కోండ్రు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో సుమారు 30వేలు మంది పట్టభద్రులు ఉన్నారని, వీరంతా తమ ఓటు హక్కును వినియోగించుకుని వచ్చే పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థికే మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పొట్టా చిట్టిబాబు, వర్కింగ్‌కమిటీ ప్రెసిడెంట్ టంకాల కన్నంనాయుడు, అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, జి.నారాయణరావు, కె.అశోక్, శిమ్మ జగన్నాధం, శాసపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



మందస, అక్టోబర్ 23 ప్రభాతవార్త

హస నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఎంపీపీ డొక్కర దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ మందస ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అప్పలరాజు జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో దీపావళి వేడుకలను ప్రతి ఇంటా రంగ రంగ వైభవంగా జరుపుకోవాలని సూచించారు.

## కిడ్నీ వ్యాధితో మహిళ మృతి



సోంపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సోంపేట మండలం సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామానికి చెందిన రట్టి భానుమతి కిడ్నీ వ్యాధితో గత పది సంవత్సరాలుగా బాధ పడుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. ఆమె భర్త కొన్ని రోజుల క్రితం అండమాన్‌లో అకస్మాత్తుగా మరణించారు. అప్పటినుంచి ఆమె ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు శారీరక వికలాంగుడు. ఆమె మృతి పట్ల గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అన్నదాత శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యం



కొత్తూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

దేశానికి అన్నం పెట్టే అన్నదాత శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆట స్థలంలో జరిగిన వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ ఆర్థిక నగదు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం ఆహర్నిశలు పాటు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని ఈ సందర్భంగా ఆమె సిఎం జగనన్నకు కితాబిచ్చారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రైతు సంక్షేమం కోసం తండ్రిని మించిన తనయుడిగా జగనన్న చరిత్రకెక్కడం విశేషమని గుర్తు చేశారు. ఈ మేరకు మండలంలోని రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్‌కింద రూ.2కోట్ల 44లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని నమూనా చెక్కు రూపంలో ఆమె రైతులకు అందజేశారు. అంతకంటే ముందు మండలంలోని ఓంద్రుజోల పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం గ్రామ సచివాలయ భవన సముదాయాలను ఆమె రైతులందరితో కలిసి సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆమె వెంట కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, జెడ్పీటిసి కామక భాగ్యవతి, సర్పంచ్‌లు కృష్ణవేణి, జి.ఈశ్వరి, కె.రత్నం, వై.ధర్మారావు, బి.సింహాద్రినాయుడు, ఎ.శంకరరావు, ఎస్.కోటేశ్వరరావు, ఎన్.వెంకటరావు, వైకాపా జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, కొత్తూరు వైకాపా కీలక నేతలు పి.లక్ష్మణరావు, కె.రమేష్, జి.ఆనందరావు, ఎం.చక్రపాణి, వి.శ్రీనివాసరావు, ఎల్.తిరుపతిరావు, కె.త్రినాధరావు, ఎల్.జనార్ధనరావు, కె.నూకరాజు, వై.గోవిందరావు, జె.రామకృష్ణ, పంకజ్‌దాస్, తమ్మినాయుడు, పారాపురం మాజీ సర్పంచ్ జి.రామారావు, ఎడిఎ బి.రాజగోపాల్, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, ఎఓ స్వర్ణలత, కార్యదర్శి ఢిల్లేశ్వరరావు, విఆర్వో హరి, సచివాలయ సిబ్బంది, మండల విఎఎలు పాల్గొన్నారు.

## బ్రహ్మాస్త్రం సామూహిక తయారీ విధానంపై మహిళా రైతులకు అవగాహన



కొత్తూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామానికి చెందిన మహిళా రైతులకు ఆదివారం సామూహిక పద్ధతిలో బ్రహ్మాస్త్రం తయారీ విధానంపై జెడ్పీ ఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ అవగాహన కల్పించారు. ఈ మేరకు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మాస్త్రం కషాయం వలన వరిలో కాండం తొలిచే పురుగుల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే బ్రహ్మాస్త్రం కషాయాన్ని ఆరునెలల వరకు నిల్వ చేసుకోవచ్చన్నారు. అదే మాదిరిగా వరిలో వచ్చే మెడ విరుపు తెగుళ్లకు సంబంధించిన అంశాలు పట్ల కూడా ఆయన మహిళా రైతులకు అవగాహన పెంచారు. పుల్లటి మజ్జిగ ద్రావణం తయారీ విధానాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పిలు ధనలక్ష్మి, చిన్నమ్మి, ఐబి ఐసిఆర్‌పి చల్ల పూనమ్, కె.రూపలతో పాటు కుద్దిగాం మహిళా రైతులు కూడా పాల్గొన్నారు.

## ప్రతిపక్షం లేకుండా పోతుంది



జలుమూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

జలమూరులో శనివారం విలేకర్ల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాలు లక్ష్యంగా పని చేస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని భగవంతుడి ఆశీస్సులు లభించి రాష్ట్రంలో ప్రతిపక్షం హోదా లేకుండా తుడిచి పెట్టుకుపోవడం ఖాయమని శిష్టకరణాలు కార్పోరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ ప్రతినిధి కణితి కృష్ణారావులు అన్నారు. శనివారం వీరు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం పర్యటనలో భాగంగా జలుమూరులో విలేకర్లు సమావేశంలో పాల్గొన్నారు. వికేంద్రీకరణ పాలనకు విశాఖపట్నం పరిపాలన రాజధానికి మద్ధతుగా ప్రథమంగా నరసన్నపేట శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు, యువనాయకులు పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్యల నాయకత్వంలో జిల్లాలో ప్రథమంగా నరసన్నపేటలో చేపట్టిన నిరహారదీక్షలు ఫలితాన్నిచ్చాయని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు అన్ని ప్రాం తాల అభివృద్ధి, వికేంద్రీకరణ పాలన కోరుకుంటున్నారని తెలుగుదేశం నేతలు గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్, మండల కన్వీనర్‌గా వాసునాయుడు, వినోద్‌కుమార్, దిలీప్



వంగర, అక్టోబర్ 23 ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్‌గా రుషింగి గ్రామానికి చెందిన యలకల వాసునాయుడు, వంగర గ్రామానికి చెందిన ఆవు వినోద్‌కుమార్, కొత్తవలస గ్రామానికి చెందిన పెంకి దిలీప్‌కుమార్‌లను వైకాపా సోషల్ మీడియా కోకన్వీనర్‌గా నియమించడం పట్ల సిఎం జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు, వంగర ఎంపిపి యు.సురేష్‌ముఖర్జీ, జెడ్పీటిసి ప్రతినిధి కరణం సుదర్శనరావులకు అభినందనలు తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తామని వారు తెలిపారు. రాజాంలో సంబంధించిన నాయకులను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఘనంగా శ్రీధన్వంతరి జయంతి ఉత్సవాలు



కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామంలో నాయీబ్రాహ్మణుల కులదైవమైన శ్రీధన్వంతరి జయంతి ఉత్సవాలు బొమ్మాళి కృష్ణారావు, పి.భాస్కరరావుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా శ్రీధన్వంతరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కె.సిమ్మయ్య, టి.రవి, సిహెచ్.ఆనందరావు, టి.రామదాసు, కె.నారాయణ, ఆర్.ఎండువాడు, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా మందు సామగ్రి అమ్మితే చర్యలు తప్పవు

గార, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో ఎక్కడైనా లైసెన్స్ లేకుండా మందుగుండు (దీపావళి సామాగ్రి) అమ్మితే చర్యలు తప్పవని గార ఎస్సై పి.మధుసూదనరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మూడు దుఖాణాలకు లైసెన్స్‌లు మంజూరయ్యాయి. ఒకవేళ ఎక్కడైనా లైసెన్స్ లేకుండా మందుగుండు సామాగ్రి అమ్మితే గార పోలీస్‌స్టేషన్ 2331133 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## అభిమానాన్ని చాటుకున్న తెలుగుదేశం కార్యకర్త




కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ బావాజీపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వాన శశిభూషణరావు రాజధాని రైతులకు మద్ధతుగా తన అభిమానాన్ని తెలియజేస్తూ తన కుడిచేతిపైన జైఅమరావతి, జై తెలుగుదేశం అని పచ్చబొట్టు వేయించుకున్నారు. టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో శశిభూషణరావు అభిమానం చాటుకున్నందుకు ఆయనను అభినందించారు. అలాగే నందిగాం మండలంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వాలు వెయ్యి పూర్తి చేసినందుకు ఐటిడిపి కోఆర్డినేటర్ బందాపు బాలకృష్ణను ఆయన అభినందించారు. సంతబొమ్మాళి మండలం పాలతలకం, చిన్నతుంగాం, గోవిందపురం, మరువాడ గ్రామాలకు చెందిన, గార మండలం శ్రీకూర్మం, కోటబొమ్మాళి మండల కేంద్రంలోని కార్యకర్తలతో పాటు కురుడు, యలమంచిలి, విశ్వనాధపురం, చీపుర్లుపాడు, అలాగే టెక్కలి మండల కేంద్రం నాయకులు, కార్యకర్తలతో పాటు భగవాన్‌పురం, చిన్ననారాయణపురం తదితర గ్రామాలకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆదివారం అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## రోడ్లు మరమ్మతు చేయాలి



సారవకోట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సారవకోట మండలం సవర బొంతు గూడెం, చిన్నకిట్టాలపాడు పంచాయతీ గూడెం గ్రామ ప్రజలకు రోడ్లు మరమ్మతులు చేయాలని, కాలనీ ఇళ్లు మంజూరు చేయాలని గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు కె.బొడ్డన్న తదితరులు కోరారు.

## తుఫాన్ హెచ్చరికలతో అప్రమత్తమైన మత్స్యకారులు



సోంపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సోంపేట మండలంలో మత్స్యకార గ్రామమైన ఎర్రముక్కాంలో తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తమ వలలు, పడవలు, తెప్పలు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. గతంలో జరిగిన తుపాన్ వల్ల లక్షల్లో ఆస్తినష్టం జరిగినప్పటికి ప్రభుత్వాలు ఎటువంటి సహకారం అందించని నేపథ్యంలో ఇటువంటి తుపానులు వలన ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకోవడం అమానుషం

పాలకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త



అమరావతి రైతులు చేస్తున్న శాంతియుత పాదయాత్రను వైసిపి నాయకులు అడ్డుకోవడం, ఆటంకం కలిగించడం అమానుషమని పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పాలకొండ పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజదాని కోసం మహిళలు పాదయాత్ర చేస్తే వారిపై దురుసుగా, అసభ్యకంంగా ప్రవర్తిస్తూ వాళ్లపై పెట్రోల్ దాడి చేయడంపై టిడిపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కోర్టు అనుమతితో రైతులు పాదయాత్ర చేస్తుంటే వాళ్లని అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. వైసిపి పార్టీకు త్వరలో తగిన శాస్తి చేస్తారని, ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఎద్దేవా చేశారు. అమరావతి నుండి అరసవిల్లి వరకు చేస్తున్న పాదయాత్రకు ప్రజలనుండి అన్ని వర్గాల నుండి అనూహ్య స్పందన రావడం ఓర్వలేకున్న ప్రభుత్వం వారికి ఎన్నో అడ్డంకులు, ముళ్లతోవలు చూపుతున్నారని, ఏది ఏమైనా వారి పాదయాత్రను సజావుగా సాగేందుకు తాము వెన్నంటి వుంటామని భరోసా ఇచ్చారు. అనాడు అసెంబ్లీ సాక్షిగా ఏకైక రాజధాని అమరావతి అని ఒప్పుకుని ఇప్పుడు మూడు రాజధానులు అనడం అన్యాయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, నాయకులు కిమిడి కాశింనాయుడు, కరణం వరహాల నాయుడు, కోట సంగం నాయుడు, కోడి శ్రీహరి, సురవన్న సుందరరావు, సిరిపురపు జగదీష్, కిమిడి బంగారు నాయుడు, వాకముడి వెంకటేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ దీపావళి శుభాకాంక్షలు

వీరఘట్టం, అక్టోబర్ 23 ప్రభాతవార్త



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే దీపావళి అని, చీకట్లను పారద్రోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తెలిపారు. సరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణాసంచాల జిగేలుతో కుటుంబాలు సంతోషాలతో వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. కోటి కాంతుల చిరునవ్వులతో జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని, సురక్షితంగా బాణాసంచాను కాల్చి పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని విక్రాంత్ చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలంతా దీవెనలు ఇవ్వాలని, ఆశీర్వాదాలు పలకాలని విక్రాంత్ కోరారు.

విజయనగరం వార్త

# పిల్లల విషయంలో రాజకీయాలు వద్దు

## మానవతా దృక్పథంతో సాయం అందించండి-బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం : రాష్ట్ర చైర్‌పర్సన్ కేలి అప్పారావు

విజయనగరం (ప్రభాతవార్త)

పిల్లల విషయంలో రాజకీయాలు చేయొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు కోరారు. పిల్లలకు మానవతా దృక్పథంతో సాయం అందించాలని సూచించారు. స్థానికంగా ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం నెల్లిమర్లలో తల్లిదండ్రుల ఆదరణ కరువై, అనాథలుగా మిగిలిన ముగ్గురు బాలికలకు సంరక్షణ కల్పించడంలో బాలల హక్కుల కమిషన్‌తో పాటు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేశారని చెప్పారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వెంటనే స్పందించి వారికి అండగా నిలిచి, బాలికల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసకున్నారని తెలిపారు. అనధికారికంగా వారిని కలవడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని, వారికి చిరు సాయం చేస్తూ, ఫటోలు దిగి ప్రచారం చేసుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల ఆ బాలికలకు, తోటి పిల్లలకు కూడా ఇబ్బంది కలుగుతుందని స్పష్టం చేశారు. బాలికలను ఆదుకొనేందుకు చాలా మంది ముందుకు వచ్చారని, ఇప్పటికే వారందించిన ఆర్థిక సాయాన్ని ఆ బాలికల పేరిట బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. అనధికార వ్యక్తులు పిల్లల విషయంలో జోక్యం చేసుకుంటే అటువంటి వారిపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి ఈడు పిల్లలంతా బడిలో ఉండి చదువుకోవాలన్నది రాష్ట్ర మఖ్యమంత్రి ఉద్దేశమని, దీని కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. వేలాది కోట్ల రూపాయలతో నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు. ఐదు నెలల క్రితం తాను చైర్మన్, ఐదుగురు సభ్యులతో ఏర్పాటైన రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్, పిల్లల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దీని కోసం అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ విద్యా సంస్థలను, ప్రైవేటు సంస్థలను, వసతి గృహాలను, పిల్లల హోమ్‌లను తనిఖీ చేయడం జరుగుతో ఒదన్నారు. బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులపైనా సంస్థలపైనా కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. చదువుల పేరుతో పిల్లలపై శారీరక వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. దీనిపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యాహక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం ద్వారా పేదల పిల్లలకు విద్యనందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. కోవిడ్ కారణంగా గత రెండేళ్లు బాలల దినోత్సవాన్ని నిర్వహించలేదని చెప్పారు. ఈ నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఉత్తరాంధ్రలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర విద్యాశాఖామంత్రిని కోరడం జరిగిందన్నారు. ఎక్కడైనా బాలల హక్కుల పరిరక్షణకు భంగం వాటిల్లుతున్నట్లయితే తమకు గానీ, 1098 కాల్ సెంటర్‌కుగానీ, సచివాలయాలకుగానీ తెలియజేయాలని చైర్‌పర్సన్ కోరారు.

# విశాల్ మార్ట్‌లో భారీ అగ్నిప్రమాదం



విజయనగరం (ప్రభాతవార్త)

విజయనగరంలోని విశాల్ మార్ట్‌లో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మార్ట్‌లో బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కువగా ఉండటంతో మంటలు భారీగా వ్యాపించాయి. తొలుత మొదటి అంతస్తులో మొదలైన మంటలు నెమ్మదిగా మూడో అంతస్తుకు వ్యాపించాయి. ప్రమాదంలో సుమారు రూ.3 కోట్ల ఆస్తి నష్టం వాటిల్లినట్లు విశాల్ మార్ట్ యాజమాన్యం తెలిపింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అగ్నిమాపక శాఖ అధికారి కె.వినయ్, విజయనగరం డిఎస్పీ టి.త్రినాథరావులను ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# సచివాలయ ఉద్యోగులకు ఏపీజీఎల్ఐ బాండ్లు ఇవ్వాలి

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు తక్షణమే ఏపీజీఎల్ఐ బాండ్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.రామచంద్రరావు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా డ్రైవర్ల సంఘ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల జీతాల నుండి ప్రీమియంను మినహాయించుకున్నప్పటికీ బీమా బాండ్లు ఇవ్వకపోవడం సరికాదన్నారు. అలాగే ఇహెచ్ఎస్ సౌకర్యం విషయంలో కూడా సచివాలయ ఉద్యోగులకు నష్టం జరుగుతుందన్నారు. జిల్లా కార్యదర్శి కంది వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎల్.వి.యుగంధర్, జిల్లా అయోసియేటెడ్ ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ బాణసంచా పట్టివేత

వేపాడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని ఒబలయ్యపాలెం గ్రామంలో వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ సారథ్యంలో దీపావళి సందర్భంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన రొంగలి అర్జున (55 అనుమతులు లేకుండా ఎరుకులపేటలో అక్రమంగా బాణసంచా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆయన వద్ద నుంచి రెండు కేజీల సురాకారం, ఉక్కుబిడ్డలు, స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేసిన అమ్మినా నేరము కింద చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చదువుకు సెల్యూట్ విద్యార్థికి ఆర్థిక సాయం : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పేద చదువులను పేదరికం అడ్డురావడంతో ఆర్థిక ఇబ్బందులు వలన చాలా మంది నిరుపేదలు చదువుకు దూరమవుతున్నారు. ఇక నిరుపేద చదువులు ఆశలు ఆకాశానికే మిగిలిపోతున్నాయి. ప్రస్తుత సమాజంలో పేద చదువులు కోసం నిరో ఎవరును ప్రోత్సహించడంలో చాలా అరు దు. అయితే మేము చదువుకో పోయినా ఫర్వా లేదు ఒక నిరుపేద పెద్ద చదువుకు తనవంతు ఒక విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. ఒక మహారాజు, ఆయనే ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎస్.కోటలోని ఎస్.సి కాలనీలో నివాస ముంటున్న పోలిపల్లి జాహ్నవి అనే విద్యార్థిని ఐఐటి ఎంట్రన్స్ లో అలిండియా కేటగిరి ర్యాంకు 9164 సాధించింది. అయితే జాహ్నవి కుటుంబం చాలా పేదరికం. కనీసం ఫీజులు కట్టుకోలేని పరిస్థితి. అయితే ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రఘురాజు మనసు చలించి ఆదివారం మండలంలో బొడ్డవరలోని ఆయన నివాసంలో జాహ్నవికి 20 వేల రూపాయలను రఘురాజు ఆర్థిక సహాయం అందించారు. బాగా చదవు కోవాలని.

# యోగా సాధనే ఆరోగ్యానికి మూలం



గరివిడి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

యోగా అభ్యసనం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలకు దూరమయ్యే అవకాశం ఉంటుందని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యులు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. ప్రతీఒక్కరూ యోగా చేయాలని సూచించారు. గరివిడి వాసవి యోగ పీఠం 85 వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో యోగా గురువు అల్లం కనకేశ్వరరావు, ఎ.సత్యశ్రీనివాస్ దంపతులకు యోగా అభ్యాసకులు తరపున జడ్పీటీసీ వాకాడ దుశ్శాలువ కప్పి సన్మానించి వారి సేవలను కొనియాడారు. మారిన కాలం, పెరిగిన వత్తిళ్లు, యాంత్రిక జీవనంలో సగటు మనిషి దేహం పట్ల శ్రద్ధ కనబరచకపోతే అనారోగ్యాలు కొనితెచ్చుకునే పరిస్థితి ఉంటుందన్నారు. యోగాకే మనిషి ఆరోగ్య పరిరక్షణకు, మానసిక ప్రశాంతతకు మూలమన్నారు. ఈ కార్యక్రమంలో యోగా పీఠ వ్యవస్థాపకులు వి.వి.ఎస్.ఎస్.ఎస్.గుప్తా, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు, కొండపాలెం ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, జమ్ము మహాలక్ష్మినాయుడు, తదితరులు పాల్గొన్నారు. యోగా ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరించారు.

# బెట్టింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

రామభద్రపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కొండకెంగువ గ్రామంలో ఎస్.ఐ సురేంద్రనాయుడు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోన్ యాప్‌లను దూరంగా ఉండాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చయవద్దన్నారు. అసాంఘటిత కార్యక్రమాలు నిర్వహించవద్దన్నారు. అలా నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. యువత బెట్టింగ్‌లకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు.

# వైశ్యులు రాజకీయాల్లోకి రావాలి

గజపతినగరం, అక్టోబర్ 23 ప్రభాతవార్త



ఆర్యవైశ్యులు వ్యాపారాలకే పరిమితం కాకుండా, రాజకీయాల్లోకి రావాలని విజయనగరం ఎమ్మెల్యే, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. గజపతినగరం ఆర్య వైశ్య సంఘం ఆదివారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో వీరభద్రస్వామికి ఘన సన్మానం చేపట్టింది. అంతకుముందు మూడు స్థానిక నాలుగురోడ్ల కూడలి నుంచి భారీ ఊరేగింపుగా కోలగట్లను వేదిక వద్ద తీసుకొచ్చారు. పూలమాలలు, శాలువలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా సభలో కోలగట్ల మాట్లాడుతూ వ్యాపార లక్షణాలు, దానగుణం, సేవాతత్పరతగల వైశ్యులు రాజీయాల్లో చురుకైన పాత్ర పోషించి మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాపార పనుల నిమిత్తం వేరే నాయకుల దగ్గరకు వెళ్ళే వైశ్యులు నాయకులుగా ఎందుకు ఎదగలేరని ప్రశ్నించారు. తనకు ఉన్న పదవి కట్టబెట్టడం ద్వారా జగన్మోహన్‌రెడ్డి వైశ్యులు పట్ల తనకున్న గౌరివాన్ని చాటి చెప్పారన్నారు. ఆర్యవైశ్యులకు గతంలో ఏ ప్రభుత్వాలు చేయని మేలు జగన్మోహన్‌రడెడ్డి చేస్తున్నారన్నారు. వ్యాపారులు హాయిగా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. చింతామణి నాటకాన్ని బ్యాన్ చేసి ఆర్యవైశ్యులు గౌరవాన్ని ప్రభుత్వం కాపాడిందన్నారు. ఎండోమెంటు ఆదీనంలో ఉన్న వాసవీ మాత గుడులు, వైశ్య సంత్రాలు వైశ్యులకు అపపగించడం ఎతో గొప్ప నిర్ణయమన్నారు. జగనో మ్మహన్‌రెడ్డి సమదృష్టి గల నాయకుడన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. అప్పల నర్సయ్య లాంటి నాయకుడు ఇక్కడ ఎమ్మెల్యే కావడం ఈ నియోజకవర్గ వైశ్యుల అదృష్టమన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. అన్ని కులాలు, అన్ని మతాలకు ఉన్న స్థానం కల్పిస్తున్న ప్రభుత వ్ం తమదేనన్నారు. కోలగట్ల ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారన్నారు. వైశ్యులకు రోశయ్య తరువాత ఆ స్థాయి నాయకుడు కోలగట్ల వీరభద్రస్వామేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమతస సురేష్ బాబు, చాంబర్ కామర్స్ జిల్లా అద్యక్షులు రాంపడు, వైశ్య సంఘం జిల్లా అద్యక్షులు ముప్పిడి సత్యనారాయణ, స్థానిక వైశ్య నాయకులు ఆరిశెట్టి శంకరరావు, ఆరిశెట్టి బాబ్జీ, అప్పల ఈశ్వరరావు, పూసర్ల మోహన్, కోట్ల సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మందుగుండు సామగ్రి షాపుల్లో భద్రత చర్యలు



కురుపాం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

దీపావళికి మందుగుండు సామాగ్రి అమ్మకాలు జరుపుతున్న దుకాణాల్లో భద్రత చర్యలు చేపట్టాలని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అన్నారు. ఆదివారం కురు పాం, చినమేరంగి, పుతికవలస గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుకాణాలు పరిశీలించారు. దీపావళి మందుగుండు సామాగ్రి దుకాణాల దగ్గర ఫైర్ సెఫ్టీ, డ్రమ్ములతో నీరు, నోస్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సి.ఐ అన్నారు. ప్రభుత్వం వద్ద తీసుకున్న అనుమతి పత్రాలు పరిశీలించారు. సామాగ్రి అమ్మేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని దుకాణదారులకు సూచించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కురుపాం ఎస్.ఐ సి.హెచ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# చదవడం మాకిష్టంను సద్వినియోగం చేసుకోవాలి

మెంటాడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త



మెంటాడ శాఖ గ్రంథాలయంలో ఆదివారం జరగనున్న చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను చదివించడం, నూతన కథలు పుస్తకాలు ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మరడాన త్రినాథరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గ్రంథాలయాల ద్వారా విద్యా ర్థులు విజ్ఞానంను పెంపొందించ వచ్చునన్నారు. గ్రంథాలయంలో 250 కథలు పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు రావడం జరిగింని, వీటి ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించవచ్చునని ఆయన పేర్కొన్నారు. శెలవు రోజుల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని జగనన్న ఆదేశాలను ఆదరించడం జరుగుతుం దని తెలిపారు. పుస్తక ప్రదర్శనపై విద్యార్థులు ఆహ్లాదంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాఠకులు ఎక్కువ సంఖ్యలో హాజరైనట్లయితే గ్రంథాలయం అబివృద్ధి చెందుతుందని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ వలంటీర్లు తాడ్డి నాగమణి, బొద్దల రామునాయుడు, వర్రి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ పాలనకు చరమగీతం పాడాలి : సంధ్యారాణి



సాలూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి లేదని, మహిళలకు రక్షణ కరువైందని శాంతిభద్రతలు అసలే లేవని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యురాలు జి. సంధ్యారాణి ఆరోపించారు. ఆదివారం ఉదయం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏపిలో ఆరాచక పాలన నడుస్తోందని మూడున్నరేళ్ళగా సరైన పాలనా లేదని, జగనో మ్మహన్‌రెడ్డి ఆరాచక విదానాలు, అటవిక పాలనతో తెలుగుతల్లి మౌనంగా రోదిస్తోందని ఆవేదన చెందారు. అంతేకాకుండా కుల, మత, ప్రాంతాల మద్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బంగడపుతున్న జగన్ స్వార్థ రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేతగానితనంతో ఆంధ్రప్రదేశ్ నానాటికి దీన స్థితికి చేరుకుంటుందని, రోడ్లు లేవని పరిశ్రమలను తరిమేశారని, పారిశ్రామికవేత్తలను బెదిరించి జేటాక్స్ వసూలు చేస్తున్నారని, నిత్యావసర ధరలు, పెరిగాయని పన్నులు బాది సామాన్యుల నడ్డి విరుస్తున్నారని చెత్త పాలనతో చెత్త పన్నులో ప్రజలను రోడ్డు కీడిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమగీతం పడాల్సిన సమయం అసన్నమైందని పిలుపునిచ్చారు. పట్టణ అదయక్షుడు చిట్టి, కూలిశెట్టి బీమారావు, హర్షవర్థన్, చిన్ని, శోభారాణి, చిరంజీవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలకులకు బుద్ధి చెప్పండి







విజయనగరం (ప్రభాతవార్త)

ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలిస్తున్న వైసీపీ పాలనకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. నగరంలోని 43వ డివిజన్‌లో ఆదివారం నగర పార్టీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్‌నగర్, ఆర్టీసీ కాలనీ, ముత్యాలమ్మగుడి ప్రాంతంలో ప్రజలను కలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోకి తెక్కిందన్నారు. సంక్షేమ పథకాలు గత ప్రభుత్వ హయాంలో చేసినవే అమలు చేస్తుందని, పేర్లు మారుస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. అన్ని ధరలు పెరిగిపోయాయని ఆరోపించారు. రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలన జరుగుతోందన్నారు. ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, పార్టీ నాయకులు పొగిరి పైడిరాజు, పట్నాన రాజ్యలక్ష్మి, చిట్టిబాబు, 43వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గజరాజుల హల్‌చల్

బొబ్బిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



మూడు జిల్లాలో పులి .ఏనుగులు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అదుగోపులి - ఇవిగో అడుగులు, ఏనుగులు పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలో గత 4సంవత్సరాలుగా జర్నలిస్టులు, సామాన్యప్రజలను పొట్టను పెట్టుకున్నాసంఘటనలు కోకొల్లలు అయిన జిల్లాస్థాయి యంత్రాంగం పాదముద్రలు, ఆనవాల్లు ఎన్ని రోజులు సేకరించుతారో ఆదేవుడికే ఎరుక, ప్రభుత్వం కోట్లాది రూపాయులతో ఫారెస్టు యంత్రాంగం నియమించింది. ప్రభుత్వం పారెస్టు అధికార్లుకు అన్నివిధాలుగా రక్షణ కల్పించే విధంగా శిక్షణ ఇస్తారు. రోజు ఏనుగులు వస్తే పొటోలు తీసి ఉన్నతాదికారులకు పంపిచండమేతప్ప మేము సంఘటన స్థలానికి చేరుకొన్నామని చెప్పడానికే అని అరోపనులు వినిపిస్తున్నాయి. ఎక్కడ పాతకథ మొదలైయింది. ఇటీవల పులి ప్రస్తుతం ఏనుగులు మన్యంజిల్లా బలిజిపేట మండలంలో పరిసర ప్రాంతాలో ఎడు ఏనుగు వరిచేనులు నాశనం చేస్తుయి.అయన సంబందిత అధికార్లు, డిఎప్ సంఘటణ స్థలానికి చేరకుండా క్రింద స్థాయి సిబ్బందితో కాలం గడుపుతున్నారు. ఈప్రాంత ప్రజలు బయాందోళలనకు గురవుచున్నా జిల్లాస్థాయి అదికార్లు చర్యలుతీసుకొకపోవడం చూస్తే పారెస్టు అధికార్లు అంటే షామిషన్, పర్యావరణ అనుమతులు పీసీలు తీసుకొని ఇవ్వడడానికే అను ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదికూడా స్థానిక ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్నా అధికార్లు వచ్చి ప్రజలను భయాంధోళన నుండి విముక్తి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. జిల్లాస్థాయి అధికార్లు రాష్ట్ర అధికార్లుకు తెలియ జేసి పులి, ఏనుగులు కధలకు చరమగీతం పాడకపోతే ప్రజా ఆగ్రహం చవి చూడవలసి వస్తుందని పలూరోపనులు వస్తున్నాయి.డిఆర్ఓ గణపతిరావును వివరణ కోరగా ఏనుగులువచ్చాయి ఆవి ఎంతకాలం ఉండవు వరిచేళ్ళు తినవు అని వివరణ ఇచ్చారు. స్థానికులు భయపడవలసిన పనిలేదని అంటున్నారు.

# ఆ చిన్నారులు కస్తూరిబా పాఠశాలకు అప్పగింత

నెల్లిమర్ల, అక్టోబరు 23 ప్రభాతవార్త



నెల్లిమర్లకు చెందిన వైసి పిల్లి గంగ, చినతల్లి, సరస్వతి అనే చిన్నారులను ప్రభుత్వం నెల్లిమర్ల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చేర్పించింది. ఈ మేరకు చిన్నారులు ముగ్గురిని పాఠశాలలో చేర్చుకోవాల్సిందిగా ఆ విభాగం రాష్ట్ర అధికారులు జారీ చేసిన ఉత్తర్వులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సమగ్ర శిక్ష జల్లా అదనపు పథక అధికారి స్వామినాయుడు ఆ చిన్నారులను నెల్లిమర్లలోని కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి ఉమకు అప్పగించారు. ఆ చిన్నారుల్లో గంగకు 8వ తరగతిలో వెంటనే ప్రవేశం కల్పించాలని, మిగిలిన ఇద్దరు చిన్నారులకు వసతి కల్పించాలని అధికారులు ప్రత్యేక అధికారికి సూచించారు. ఈ మేరకు రాష్ట్ర అధికారుల ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. అలాగే వారికి అవసరమైన పాఠశాల బ్యాగ్‌లను, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఐసిడిఎస్ జిల్లా ప్రోజక్టు డైరెక్టర్ శాంత కుమారి, మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్మన్ మాధవి వర్మ, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ హిమబిందు, ఎంఇఒ ఎ.కృష్ణారావు, చైల్డ్ లైన్ సిబ్బంది దుర్గ, అనిల్‌పాల్గొన్నారు.

## ముందుకు వస్తున్న దాతలు

చిన్నారులకు ఆర్థిక సాయం అందించేందుకు వివిధ ప్రాంతాల నుంచి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నారు. విజయనగరానికి చెందిన ధీర ఫౌండేషన్ నుంచి బొత్స సందీప్ సమకూర్చిన 20 వేల రూపాయిలను బాలల హక్కుల పరిరక్షణచైర్మన్ కేసలి అప్పారావు తదితరులు ఆ చిన్నారులకు అందజేశారు. అలాగే మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన యువకులు సమకూర్చిన 13,500 రూపాయిలను జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు అందజేశారు. కొత్తపేట గ్రామానికి చెందిన పంచాది సాయి సమకూర్చిన 8000 రూపాయిలను పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నారాయణరావు చేతుల మీదుగా చిన్నారుల తల్లి దుర్గకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన రహదారికి మోక్షమెప్పుడు



పాచిపెంట, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంటకు వెళ్ళే ఒక ద్వారం నుంచి ప్రదాన రహదారి పూర్తిగా గోతులతో దర్శనమిస్తోంది. రహదారి గుండా నిత్యం పాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారులు పర్యటిస్తుంటారు. కేం ద్రం పాచిపెంట కావడంతో వివిధ గ్రామాల నుంచి పలువురు అనేక అవసరాల నిమిత్తం వస్తుంటారు. ముఖద్వారం నుంచి రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని గోతులు కావడంతో ఈ వర్షకాలం మూడు నెలలు పూర్తిగా గోతుల్లో నీరు నిలిచి పోయి పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖద్వారం గల లూదరిన్ చర్చి నుంచి చిన్నబజార్ సెంటర్ వరకు సిమ్మెంటు రోడ్డు పాడవ్వడంతో ప్రయాణీకులు నరకయాతన పడుతున్నారు. దశాబ్దాలుగా గడచిన పాచిపెంట ప్రదానవీధి రహదారులకు మోక్షం ఎప్పుడు అని పలువురు వాపోతున్నారు. సంబందిత అధికారులు ప్రజాప్రతినిధుపేలు కలుగుజేసుకునే పాచిపెంట ప్రదాన రహదారికి నిధులు మంజూరు చేసి రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులు



విజయనగరం (ప్రభాతవార్త)

ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో విజయనగరం జిల్లా అథ్లెటిక్స్ లో 42 పతకాలు కైవసం చేసుకున్నారు. అందులో బంగారు 6, సిల్వర్ 6, కాంస్య 12, రిలేలో 16 పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు గెలిచిన క్రీడాకారులను ఎఎఫ్ఐ జాయింట్ కార్యదర్శి రాఘవేంద్ర, విజయనగరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు గౌరీశంకర్, ఆనంద్‌కిషోర్, లీలాకృష్ణ, శ్రీకాంత్, గణేష్, నర్సింగ్ అభినందించారు. ఈ జట్టుకు కోచ్, మేనేజర్లుగా సతీష్, లక్ష్మణ్, శ్రీను, బంగారిలు అభినందించారు.

# మెరుగైన సమాజమే లక్ష్యంగా జెవివి కృషి

## జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు

విజయనగరం (ప్రభాతవార్త)

మెరుగైన సమాజం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని అందులో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కృషి చాలా అవసరమని జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెం కటరావు అన్నారు. ఆది వారం స్థానిక సంస్కృతిక కళాశాల ఆవరణలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు పాఠ్యాంశం-కాంతి అనే విషయంపై వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేవీవీ సమాజంలో కూరుకుపోయిన మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ సమాజం కోసం పని చేస్తుందన్నారు. సమాజాభివృద్ధికి సైన్స్ పాత్ర కీలకమైనదన్నారు. అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ సమాజమే లక్ష్యంగా కృషి చేస్తు న్నామ న్నారు. ప్రతి ఒక్క సైన్స్ ఉపాధ్యాయుడు అందుకు తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం వర్క్‌షాపులో పాఠ్యాంశం కాంతి అనే అంశంపై పలువురు నిష్ణాతులు వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రాజ్‌గోపాల్, మురళి, నిర్మల, జెవివి నాయకులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతుల పాదయాత్ర అడ్డుకున్న వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారు

### -దక్షిణ నియోజకవర్గం టీడీపీ నేత గండి బాబ్జీ



**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

శాంతి యుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులను అడ్డుకున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని టీడీపీ నేత విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ హెచ్చరించారు. ఆదివారం ఉదయం నగరంలోని టిడిపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రైతులను పోలీసులతో అడ్డుపెట్టుకొని వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు చర్యకు పాల్పడుతుందని మండపడ్డారు. రైతుల పాదయాత్రకు హైకోర్ట్ అనుమతి ఇచ్చిన ఎందుకు ఇలా అడ్డుకుంటున్నారని అన్నారు. అమరావతి నుంచి అరసవల్లి వరకు పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. సొంత వాళ్లకు దూరంగా ఉంటూ రైతులు పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన నడుస్తుందని మహిళలకు రక్షణ ఉందా అంటూ దిశ చట్టాన్ని నేటివరకు ఆమోదింపజేయలేక పోయారన్నారు. వైసీపీ నేతలు రౌడీలను గుండాలను రప్పించి మూడు రాజధానుల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని ప్రజలే వీరికి బుద్ధి చెప్తారని తెలిపారు.

## దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి



**అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి వెల్లడించారు. పిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అని తెలిపారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా తయారుచేసినా విక్రయాలు జరిపినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పలు సూచనలు చేశారు. బాణాసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారుల మాత్రమే అమ్మాలి. మిగిలిన ఎవరు విక్రయించినా చట్టప్రకారం శిక్షారం, బాణాసంచా విక్రయ తయారీ లైసెన్స్ కల్గిన దుకాణాదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమనిబంధనలు తప్పకుండా పాటించాల్సి వుంటుందన్నారు. జిల్లాలో శాశ్వత తాత్కాలిక బాణాసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్స్ కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణాసంచా అమ్మాలి అని హెచ్చరించారు. తాత్కాలిక లైసెన్సు దారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి అని అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. మైనర్లును బాణాసంచా తయారీ, విక్రయ పనుల్లో ఉంచుకోరాదు, లైసెన్స్ కలిగి ఉన్న విక్రయదారుల లైసెన్స్ లేనివారికి విక్రయించి తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత జనావాసాలకు విద్యాసంస్థలకు హాస్పటల్స్‌కు దూరంగా బాణాసంచా విక్రయాలు, నిర్వహించాలి, దీపావళి పురస్కరించుకొని బాణాసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా, తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు పదార్థాల చట్టం ఐపీసీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం అంతేకాకుండా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటూ పోలీసు వారి నియమనిబంధనలు అతిక్రమించినా అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని సాధ్యమైనంత వరకు కాలుష్య రహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి రుజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్‌కు 101, పోలీస్ డయల్ 100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 95052 00100లకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణాసంచా అక్రమ విక్రయాలు నిల్వల సమాచారం ఉండే పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రొఫెసర్ శాంతమ్మకు మహాత్మాగాంధీ చిత్రపటం బహుకరణ

### ఏయూ గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డా.చల్లా రామకృష్ణ



**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఆంధ్రా యూనివర్సిటీ గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ చేతుల మీదుగా మహాత్మాగాంధీ చిత్రపటాన్ని ప్రఖ్యాత భౌతికశాస్త్ర ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మకు అందించారు. ప్రొఫెసర్ శాంతమ్మ ఇప్పటికీ 94 సంవత్సరాల వయస్సులో భౌతిక శాస్త్రాన్ని ఉద్యోగవిరమణ తర్వాత బోధిస్తున్నారని ఆమె అంకితభావం, అత్యుత్తమ పరిశోధన కోసం ఉపాధ్యాయ సంఘానికి ప్రేరణ అని ఆయన అన్నారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రొఫెసర్ శాంతమ్మ హృదయం స్ఫూర్తితో గాంధేయవాది అని, దేశభక్తిని పెంపొందించే వివిధ తరాల విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాట విలువలను చాటిచెప్పడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రొఫెసర్ శాంతమ్మ హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీస్వామి వివేకానంద సంస్థకు సీఎస్సార్ సర్టిఫికెట్లు

### దాతలు తమ సహాయ, సహకారాలు అందించాలని సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ పిలుపు

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



నగరంలోని 39వ వార్డులో వున్న శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థకు 80జి, సిఎస్సార్ సర్టిఫికెట్స్ వచ్చాయని, వివిధ సంస్థలు, దాతలందరూ ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ కోరారు. సంస్థ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎస్సార్ ఫండ్స్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని విద్యార్థుల విద్యాభివృద్ధికి, సంస్థ అందిస్తున్న వివిధ సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఉపయోగిస్తామన్నారు. సంస్థ అభివృద్ధి, వివిధ వర్గాల ప్రజలకు సేవలందించేందుకు సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లీడర్ పీపుల్స్ సర్వీస్ అధినేత వీవీ రమణమూర్తి, వైఎస్సార్సీపీ యువ నాయకులు శ్రీవాత్సవ్, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సభ్యులు సాయి బలరామ్, పోతురాజు, లక్ష్మణరావు, గణపతిస్వామి, పలువురు దాతలు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఉచిత నేత్ర శిబిరం



**పిఎంపాలెం అక్టోబర్ 23 ప్రభాతవార్త**

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి శారదాపీఠం స్వరూపానందేంద్ర మహాస్వామి జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు ఉచితంగా ఆసుపత్రిలో రోగులకు ఆపరేషన్లు చేయబడునని అలాగే ఈనెల 28న అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో ఒక మెగా ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశామని పి.ఆర్ అండ్ లైసన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగారురాజు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోగులను వైద్యశిబిరానికి తీసుకువచ్చి కంటి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసి అవసరమైన వారికి నాయుడుతోటలోని కంటి ఆసుపత్రికి తీసుకువచ్చి శస్త్ర చికిత్సలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బి.ముత్యాలనాయుడును ఆహ్వానించామని ఆసుపత్రి సిఇఒ మణిమాల సారథ్యంలో స్వామివారి జన్మదిన వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని తగిన ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కె.బంగారురాజు స్వరూపానందేంద్ర మహాస్వామిని కలిసి ఆసుపత్రి నిర్వహిస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి సిబ్బందికి ఈ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు స్వామివారు తెలియజేశారు.

# వెలుగుల పండుగ దీపావళి

### -జర్నలిస్టుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### -విజేఎఫ్ ఆధ్వర్యంలో బాణాసంచా పంపిణీ

**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



వెలుగులు విరజిమ్మే దీపావళి పండుగను అందరూ సంతోషమయంగా జరుపుకోవాలని ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యులు పీవిఎన్ మాధవ్ అన్నారు. ఆదివారం సీతమ్మధార విజేఎఫ్ వినోదవేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు దీపావళి సామగ్రిని ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాధవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు క్రమం తప్పకుండా అన్ని పండుగలు ఐక్యంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. మిగిలిన పండుగలు కంటే దీపావళి ప్రత్యేకమైన పర్వదినమన్నారు. ఈ పండుగ చెడును పారద్రోలి మంచికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని త్వరలోనే పాత్రికేయులు పెండింగ్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పాత్రికేయుల ఇళ్ళ స్థలాల సమస్య త్వరలోనే కొలిక్కి వస్తుందన్నారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్టు ఫోరం కార్యవర్గం సభ్యులకు అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. గౌరవ అతిధిగా బికె రామేశ్వరి మాట్లాడుతూ దీపావళి పండుగను జర్నలిస్టులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే జర్నలిస్టులు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. సభాధ్యక్షులు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతీఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా సుమారు 1100 మంది సభ్యులకు దీపావళి సామగ్రి, మిఠాయిలు, ప్రమిదలు ప్యాక్‌గా తయారుచేసి ప్రముఖులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పండుగల నిర్వహణతో పాటు విద్య వైద్య ఇతర సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. తమ పాలకవర్గం హయాంలో ఒక్క వైద్యఖర్చుల కోసం సుమారు 22 లక్షలు రూపాయలు సభ్యులకు అందించడం జరిగిందన్నారు. మీడియా అవార్డు కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూఈ నెల 30న మీడియా అవార్డుల ప్రదానంతో పాటు సుమారు 150 మంది జర్నలిస్టులు పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తామన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు నానాజీ, కోశాధికారి పిఎన్ మూర్తి, సభ్యులు గిరిబాబు, పి వరలక్ష్మీ, పి దివాకర్, ఇరోతు ఈశ్వరరావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, శేఖరమంత్రి, గయాజ్, డేవిడ్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా ఎంఐ కంపెనీ ఆకర్షనీయమైన ఆఫర్లు

**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




దీపావళి పండుగ సందర్భంగా ఎంఐ కంపెనీ ఆకర్షనీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు ఎంఐ కంపెనీ విశాఖ హెడ్ గణేష్ తెలిపారు. శంకరమఠంరోడ్డు ఎమ్ఐ స్టూడియో దాబాగార్డెన్స్ ఎంఐ స్టూడియో వద్ద దీపావళి పండుగ సందర్భంగా ఎంఐ సెల్‌ఫోన్ కొనుగోలుదారులకు ప్రత్యేక ఆఫర్లతో పాటు వివిధ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ దసర, దీపావళిని పురస్కరించుకుని తమ కస్టమర్ కోసం ఎమ్ఐ మొబైల్స్‌పై ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జి, డౌన్ పేమెంట్ లేకుండా ఫోన్‌లను టీవీలను ల్యాప్టాప్‌లను విక్రయించడం జరిగిందన్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ డెబిట్ కార్డ్ అన్నిరకాల బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లపై ఈఎంఐ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంఐకి సంబంధించిన అన్ని రకాల టీవీలపై మూడు సంవత్సరాల వారంటీ ఇస్తున్నట్లు చెప్పారు. పండుగ సందర్భంగా నిర్వహించే మెగా బంపర్ డ్రాలో విజేతలకు కార్లు బైకులు బహుమతులుగా అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం ఎంఐ స్టూడియో అధినేత గోపాల్, దాబాగార్డెన్స్ ఎంఐ స్టూడియో అధినేత బాలు, డిస్ట్రిబ్యూటర్స్ కె నవీన్, కె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల నడ్డివిరిచే విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించుకోవాలి

### అగనంపూడి ప్రతిపక్షాల నాయకులు డిమాండ్




**అగనంపూడి, ప్రభాతవార్త**

అగనంపూడి సిడబ్ల్యూసిలో ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల సమావేశంలో ఏడీసీ చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ ఏపీఈపీడీసీఎల్ సిఎండి ఏ.సంతోషరావు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుపై న్యాయ సమీక్షపై విద్యుత్ వినియోగదారుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలు నవంబర్ ఒకటో తేదీ లోపు వెబ్సైట్ ద్వారా పొందుపరచాలని ఒక పక్కన ప్రకటన చేసి మరోపక్క టెండర్లు స్మార్ట్ మీటర్లకు పిలుస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోలు, డీజిల్ నిత్యావసర వస్తువులు విపరీతమైన ధరలు పెంచడం జరిగిందని అది తట్టుకోలేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే విద్యుత్ రంగాన్నే ప్రైవేటుపరం చేయడానికి అనుకూలంగా సామాన్య ప్రజానీకం నడ్డివిరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ పునర్ వ్యవస్థీకరణ పథకం ద్వారా మొబైల్ ఫోను, డిష్ టివి, రీఛార్జి చేసే విధానంగా అడ్వాన్స్ మీటర్ రీడింగ్ విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ప్రవేశపెడుతుందని రెక్కాడితేనేగాని డొక్కాడదన్ని కూలి పని చేసుకునే వారు మధ్యతరగతి జనజీవనం చేసే ప్రజానీకానికి ముందుగా సొమ్ము చెల్లించి విద్యుత్‌కు రీఛార్జ్ చేసుకోవాలని విద్యుత్ ఒక స్థిరమైన నెలసరి బిల్లు రాదు ఆ బిల్లుకు తగ్గ సొమ్ము కూడా ముందుగా కట్టుకోవడానికి ప్రజలు చాలా ఇబ్బంది గురవుతారని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును దేశంలో చాలా రాష్ట్రాల్లో వ్యతిరేకించడం జరిగిందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్న ప్పుడు వారికి కూడా స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయడం ప్రజా సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మన రాష్ట్ర ప్రభుత్వం కూడా స్మార్ట్ మీటర్ విధానాన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తున్నాం కావున విద్యుత్ వినియోగదారులు, ప్రజల సంఘాలు విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఏపీ ఈపీడీసీఎల్ జ్యూడిషియల్ కమిషన్ అధికారిక వెబ్సైట్‌డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు జ్యూడిషియల్ ప్రీవ్యూ.ఏపీ.జీఒవి.ఇన్‌లో పొందుపరచాలని బలిరెడ్డి పిలుపు ఇచ్చారు. దీపావళి సందర్భంగా అగనంపూడి ప్రజలకు ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. అగనంపూడి సిడబ్ల్యూసి కార్యదర్శి వంకర రాము సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో టిఎన్టీయుసి నాయకులు కరణం సత్యారావు, విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గంతకోరు అప్పారావు ఏఐటీ నాయకులు, అలమండ శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు పెదిరెడ్ల నీలకంఠం ఐఎన్‌టియుసి నాయకులు బుదిరెడ్డి అప్పారావు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ సేఫ్టీ కమిటీ మెంబర్ యాల్లపు సాంబశివ స్థానిక నిర్వాసిత నాయకులు శీరంశెట్టి ఉన్న ప్రజా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి

### నెలవారీ సమీక్షా సమావేశంలో సీపీ శ్రీకాంత్

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**




పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం పోలీస్ కార్ఫరెన్స్ హాల్లో లాం అండ్ ఆర్డర్ డి.సి.పి సుమిత్ సునీల్ గరడ్, క్రైమ్స్ డి.సి.పి నాగన్నతో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో నెల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును



పరిశీలించారు. నగరంలో ఈనెల క్రైమ్ రేట్ తగ్గిందని ప్రతినెల ఇదే విధంగా పనితీరు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశాంచారు. క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసులు వివరాలు తెలుసుకున్నారు. సీనియర్ అధికారులు పోలీస్ స్టేషన్

## త్వరలో జరగనున్న రాధాకృష్ణ మహోత్సవంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల 7వ తేదీన జరుగనున్న శ్రీ రాధాకృష్ణ మహోత్సవంకు సంబందించిన ముఖ్యసమావేశంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. యాదవ సంక్షేమ సంఘం పెద్దలతో సవేరా ఫంక్షన్ హాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీచ్‌రోడ్డు లో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా యాదవులు అందరూ కలిసి జరుపుకునే గొప్ప పండుగ అని ఎప్పటిలానే తనవంతు భాగస్వామ్యం వుంటుందని అన్నారు. విశాఖతో పాటు ఇతర జిల్లాల నుంచి అనేక మంది ప్రముఖులతో పాటు ప్రజలు



హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లుపై సమావేశంలో పలువురు యాదవ పెద్దలు సమావేశంలో చర్చించారు. గత సంవత్సరంలో జరిగిన పొరపాట్లు లోటుపాట్ల పునరావృత్తం కాకుండా ఘనంగా నిర్వించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం పెద్దలు, నిర్వహాకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజానికి ఆర్‌డి శ్యాంసన్ చేసిన సేవలు శ్లాఘనీయం

### రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



క్రైస్తవ సమాజానికి కంచరపాలెం, కప్పరాడ, గుడ్ సమరీటస్ బాప్టిస్ట్ చర్చ్ వ్యవస్థాపకులు ఆర్‌డి శ్యాంసన్ చేసిన సేవలు ఎంతో విలువైనవని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ కొనియాడారు. ఆర్‌డి శ్యాంసన్ మొట్టమొదటి జ్ఞాపకార్థ కూటమి ఆదివారం గుడ్ సమర్టన్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా జరిగింది. ఆకివీడు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి చింతాడ జార్జి అధ్యక్షతన జరిగిన ఈ స్మారక కూటమిలో డాక్టర బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ, విశాఖలో క్రైస్తవ సంఘ కాపరుల్లో ఒక సీనియర్ సంఘ కాపరిగా ఆర్‌డి శ్యాంసన్‌కు మంచి గుర్తింపు వుందని, అటువంటి వారిని మనం ఆదర్శంగా తీసుకొని క్రైస్తవ సమాజానికి మరిన్ని సేవలందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహిళలకు వస్త్రాలను అందజేశారు. ఈ స్మారక కూటమిలో సంఘ ప్రెసిడెంట్ రాజప్రోలు డేవిడ్, మహిళా నాయకురాలు నిర్మల, అజయ్, విజయ్, బిషప్ జాషువా, రెవరెండ్ శామ్యూల్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మదిని దోచిన స్వర కళానిధి గీతాలాపన

### బాల గాయని లిఖితను అభినందించిన ప్రముఖులు

**అల్లిపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



స్వర కళానిధి సంగీత సేవాసంస్థ ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంచు కురిసే వేళలో శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. ఇందులో చక్రవర్తి ధరణి కలిసి పాడిన టైటిల్ సాంగ్ మంచు కురిసే వేళలో భూపతిరావు, పూర్ణిమ పాడిన ఇంటింటిరామాయణం రామకృష్ణ, కళ్యాణి పాడిన చందమామ రావే, ఫణీంద్ర, లావణ్య పాడిన ఆజారే ఆజారే, ఎమ్మెస్ మధవ్ ధరణి పాడిన చుక్కలతో చెప్పాలని వుంది. లిఖిత దేవి పాడిన ఈనేల బంగారు నేల, అమ్మాజీరావు, కృష్ణ హారిక, పాడిన తొలి వలపే తీయనిధి ప్రభాకర్ పాడిన మల్లెలుపూచే, పుండరి కుమార్ కనురెప్పా పాడింది ఎంవీఆర్ నాగేశ్వరరావు కళ్యాణి పాడిన అందుకో అందిస్తాను వంటి ప్రజాదరణ పొందిన గీతాలు ఆలపించారు. స్వర కళా నిధి అధ్యక్షులు రైల్వే ప్రసాద్ సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ సంగీత కళాకారుల ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు షోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి, సంఘ సేవకులు నీలాపు పోలరాజు, ఎన్ నూకరత్నం, కళాసంస్థల ప్రతినిధులు కెవి సత్యనారాయణ, భాస్కరరావు, చింతా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి గాయిని లిఖితను అభినందించారు. వ్యాఖ్యాతగా టి రాధారాణి, బోర్డుపై సోమేశ్, తబలాలపై రైల్వే ప్రసాద్, అప్పల రాజు, పాడ్స్‌పై బాబూరావు, గిటారుపై నాగు, జాజ్‌పై ఫైడిరాజ్ చక్కని వాయిద్యంతో సహకరించారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా విద్యార్థుల గర్జన

### త్వరలో వేలాదిగా ర్యాలీలు, మానవహారాలు

### - ప్రభుత్వ విప్ ధర్మశ్రీ


**నక్కపల్లి, అక్టోబర్ 23,ప్రభాతవార్త**



వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ రాజదాని సాధించేందుకు ఉద్యోగులు, మేధావులు, నిరుద్యోలు, వ్యాపారులు, వివిధ ప్రజాసంఘాలు, జేఏసి ఆధ్వర్యంలో నడుస్తున్న తరుణంలో భవిష్యత్ కోసం విద్యార్థులు గర్జించే విధంగా అన్ని నియోజకవర్గాల్లో కొద్దిరోజుల్లో విద్యార్థులతో గర్జన సభలు నిర్వహిస్తామని ప్రభుత్వ విప్, వైకాపా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటును తొలగించి, విశాఖ రాజదాని సాధించేందుకు మన ప్రాంత అభివృద్ధి చెందాలనే ఏకైక ఉద్యేశ్యంతో జేఏసి ఆధ్వర్యంలో ఈగర్జన సభలు, మానవహారాలు, ర్యాలీలు, నిర్వహించడం జరుగుతుందని, మొదటిగా చోడవరంలో 10వేల మంది విద్యార్థులతో గర్జన సభ జరుగుతుందని చెప్పారు. రెండవ సభ పాయకరావుపేట, తరువాత అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి, మాడుగుల, నర్సీపట్నం ప్రాంతాల్లో గర్జన సభలు జరుగుతాయని, విశాఖ రాజదాని సాధించేందుకు పెద్దఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. విశాఖ రాజదాని వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆర్థిక అసమానతలు తొలగుతాయని అన్నారు. టీడీపీ, దాని తోక పార్టీలు ఉత్తరాంధ్ర ద్రోహులని, బడానాయకులని చెప్పుకుంటున్న ఉత్తరాంధ్ర టీడీపీ నాయకుల తీరును ఎండగట్టాలని ధర్మశ్రీ అన్నారు. ఒక రాజదాని వద్దు, మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో ముందుకు నడవాలని అందుకు మద్దతు పలికె ప్రతీ ఒక్కరినీ భూజాల మీద మోసుకొని అరసవెల్లి వరకు తీసుకువెల్లి దర్శనం చేయిస్తామని, అమరావతి ముద్దంటే ప్రతిఘటన తప్పదని, ఆమాట రానివద్దని అన్నారు. దొంగయాత్ర పేరుతో అరసవెల్లికి వస్తున్నరైతులకు తగిన బుద్దిచెప్పాలని, వారి దండయాత్రకు గండిపడేవిధంగా అందరూ నిలపడాలని ధర్మశ్రీ పిలుపునిచ్చారు. హైకోర్టులో వారి పాదయాత్రకు సరైన తీర్పు వచ్చిన నేపథ్యంలో వారిలో మార్పు రాకపోవడం దారుణమని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకలి, కేకలు వినపడాలని, కొంతమంది క్షుద్ర శక్తులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టి విశాఖ రాజదాని సాధించుకుందామని సమావేశంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు, పార్టీ నాయకులు జనపరెడ్డి శేషారత్నం, శీరం నర్సింహమూర్తి, కె.సుందరలత, బొల్లం బాబ్జీ లొడగల చంద్రరావు, విసరపు తాతారావు, మాతా గురునాధరావు, మామిడ చంటి తదితరులు ఉన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**పిఎంపాలెం అక్టోబర్ 23 ప్రభాతవార్త**



శిల్పారామం విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం జోష్ డ్యాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ జానపద నృత్యాలు ప్రదర్శించారని శిల్పారామం పరిపాలనాధికారి తెలిపారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి సత్తా చాటండి: టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు



గూడెంకొత్తవీధి అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండటంతో తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించి తెలుగుదేశం పార్టీ సత్తా చాటలని గూడెం కొత్తవీధి మండలం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు అన్నారు. కార్యకర్తలకు, డిగ్రీపై చదువులు చదువుకున్న యువతి యువకులకు విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి ఇది ఒక చక్కని అవకాశమని, ఈ అవకాశాన్ని వినియోగపరచుకొని మండలంలో ఉన్న ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేసి ప్రతి ఒక్కరు కనీసం పదిమంది ఓటర్లను చేర్పించి టిడిపి అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపించుటకు కృషి చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు కోరారు.

## పాప కనబడుటలేదు : జీకేవీధి సీఐ



గూడెంకొత్తవీధి అక్టోబర్ 23 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్న కే కొడిసింగి గ్రామానికి చెందిన కోడే అక్షిత(13) తండ్రి చిన్నారావు గత పది రోజులుగా కనిపించుటలేదు. 14 అక్టోబర్ 2022న విశాఖపట్నం బస్సు ఎక్కి నర్సీపట్నం దిగినట్టు కొంతమంది వ్యక్తులు సమాచారం అందించారు. కానీ ఇప్పటివరకు పాప జాడ కనిపించలేదు. వెంటనే స్పందించిన పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు ఆశ్రయించారు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఫోన్ 9440904236, సబ్ ఇన్స్పెక్టర్ ఫోన్ 9440904235, తల్లితండ్రులు ఫోన్ 7382787713, నంబర్లకు సమాచారం అందించాలని జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.

## గిరిజనులు సమస్యలు పక్కాదారి పట్టించోద్దు : గిరిజన సంఘం



నర్సీపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

గిరిజనులు సమస్యలు కేవలం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం కోసం మాత్రమే నర్సీపట్నం మండలం లింగాపురం గిరిజన విద్యార్థులు వరహనదిలో వినూత్న రీతిలో నిరసన తెలియజేశారని దీన్ని అధికార ప్రతిపక్ష పార్టీలు తమస్వార్థ ప్రయోనాలు కోసం, రాజకీయం చేస్తూ గిరిజనుల సమస్యలను పక్కదారి పట్టించాలని చూస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమని గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో 3,5 కోట్లుతో వరహనదిపై బ్రిడ్జి నిర్మాణం చేసి రెండు ప్రక్కల అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేయకుండా వదిలి పెట్టడం వలన 400 కుటుం బాలకు చెందిన గిరిజనులు స్కూల్‌కు వెళ్లే పిల్లలు, ముసలి వారు గర్భిణులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతూ దశలవారీగా ఆందోళనలు చేసి అనేక సార్లు పాలకులు దృష్టికి తీసుకొని వెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో పిల్లలతో నిరసన చేయడం తప్పు అని తెలిసినా కేవలం ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడం కోసం మాత్రమే 19 తేదీ స్కూల్ పిల్లలు వరహనదిలో దిగి నిరసన తెలిపారని తెలియజేశారు. దీనిపై వాస్తవ పరిస్థితిని నర్సీపట్నం ఆర్డీఓ మున్సిపల్ కమిషనర్ స్వయనా పరిశీలించి సమస్యను గుర్తించి వెంటనే బ్రిడ్జి రెండు వైపులా రోడ్డు వేయడానికి అదికారులు సుముఖత వ్యక్తం చేసి పనులు ప్రారంభించారని తెలిపారు. దీన్ని అధికార ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ వేస్తున్న రోడ్డును నిలుపుదల చేసి గిరిజనులకు అన్యాయం చేస్తు సమస్య పక్కదారి పట్టించాలని చూస్తున్నారని తెలిపారు. శుక్రవారం చిన్న పిల్లలచే చిల్లర రాజకీయాలు అంటూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఇది అంతా చంద్రబాబు అయ్యన్నపాత్రుడు గిరిజనులు చేత చేయించారని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. ఎమ్మెల్యే వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని దీన్ని రాజకీయం చేసి గిరి జనులకు రోడ్డు సౌకర్యం లేకుండా చేయడం సరియైనది కాదని అధికార ప్రతిపక్ష పార్టీలకు ఏదైనా ఉంటే దానికి వేరే వేదికలో చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బాలహక్కుల, సం రక్షణ చట్టంలో భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ప్రకారం బాల హక్కులను హరిం చడం చట్టరీత్య నేరమని ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చట్టంగూర్చి తెలిసిన ఎమ్మెల్యేకు నర్సీపట్నం మున్సిపల్ కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో గిరిజను లకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించక పోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా అని వెంకన్న ప్రశ్నిం చారు. అధికార ప్రతిపక్ష పార్టీలు గిరిజనులు వాస్తవ సమస్యలు రాజకీయ చేయోద్దని వెంటనే నిలిచి పోయిన రోడ్డు పనులు పనులు ప్రారంభించి గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## నర్సీపట్నంలో అమరావతి రైతుల పాదయాత్ర : అయ్యన్న



నర్సీపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

అమరావతి రైతుల పాదయాత్ర నర్సీపట్నంలో జరిగి తీరుతుందని మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఆదివారం నిర్వహించిన టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్ర నర్సీపట్నంలో జరిగి తీరుతుందని వారికి ఘనంగా స్వాగతం పలికి, స్వాగతం తెలుపుదామని ఆయన అన్నారు. గతంలో శాసనసభలో అమరావతికి జగన్ రెడ్డి ఆమోదం తెలపడం వల్లే రైతులు భూములు ఇచ్చారని లేకపోతే వారు ఇచ్చి ఉండేవారు కాదని కానీ నేడు మూడు రాజధానుల వికేంద్రీకరణ అని రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో రైతులంతా సంఘీభావం తెలిపి, పాదయాత్రను విజయవంతం చేద్దా అని నియోజక వర్గంలో మూడు రోజులపాటు పాదయాత్ర ఉంటుందని ఆయన తెలిపారు. వారితో కలిసి నడుద్దాం అందరూ కలిసి రండని ఎవరు అడ్డు వస్తారో తేల్చు కుందామని రైతులను, పోలీసులు బూటు కాలుతో తన్నడం హేయమైన చర్య అని అన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీతో పోలీసు అమరులకు జోహార్లు

### అమరవీరుల త్యాగాలు వృధా కావు సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి అక్టోబర్ 23 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీసులతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మానహారం ఏర్పడి అమరులకు జోహార్లు నినాదాలతో నివాళులు అర్పించారు. ఈ మేరకు సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు వృధా కావని ప్రజల సంక్షేమం కోసం ప్రాణాలర్పించిన వీరులను ఎప్పుడు గుర్తుచేసుకోవాలని అన్నారు. అమరుల త్యాగఫలమే ఈనాటి మన స్వేచ్ఛకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతంలో విజ్ఞాన్ భారతి సంస్థాపన దివస్




మాధవధార, అక్టోబర్ 23 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 2022 అక్టోబర్ 21, 22 తేదీల్లో మొట్ట ఒకటవ విజ్ఞాన్ భారతి సంస్థాపన దివస్ నిర్వహించబడింది. కంప్యూటర్ సైన్స్ విభాగంచే నిర్వహించబడిన ఈ సంబరంలో భాగంగా ఈనెల 21న వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. హెచ్చు సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని సాంకేతిక, స్వాతంత్ర్య సమరం, స్వదేశీ విజ్ఞానం వంటి అంశాలపై ప్రసంగించారు. ఈపోటీలలోని విజేతలకు 22న జరిగిన సభలో బహుమతులు అందించడం జరిగింది. సాంకేతిక, సాంస్కృతిక మూలాలు తెలియడం ప్రస్తుత యువతకు ఎంతైనా అవసరమని సీతం డైరెక్టర్ డా.ఎం.శశి భూషణరావు తన ప్రసంగంలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మహారాజా ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ సూర్యనారాయణ వర్మ స్వాతంత్ర్య సంగ్రామ నేపథ్యంలో సాంకేతిక పురోగతిని గూర్చిన పలు ఆసక్తికరమైన అంశాలను చర్చించారు. ఈ సభలో ప్రిన్సిపల్ డా.డి రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా.టి. డి.వి.ఎ.నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డా.సి.వెంకటలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అకడమిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణు మాధవ రావు, తదితర విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను సత్య కళాశాల చైర్మన్ బొత్స సత్య నారాయణ, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి తమ అభినందనా సందేశాలు పంపారు.

## అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తహశీల్దార్ రామారావు

### ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు




ఆనందపురం అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కొండ గ్రావెల్‌ను అక్రమ తవ్వకాలను జరిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని తహశీల్దారు లోకవరపు రామారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆనందపురం సర్వే నెంబరు 276 ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని జగనన్న కాలనీలో రాత్రివేళ అక్రమంగా గ్రావెల్ తవ్వి భూ కబ్జాకు పాల్పడానికి చదును చేశారు. ఈ మేరకు స్థానికులు ఫిర్యాదు మేరకు తహశీల్దార్ రామారావు స్పందించి గ్రామ విఆర్ఓకు సమాచారం అందించారు. రెవిన్యూ అధికారులు పరిశీలన జరిపి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రి సమయం ఆదివారం సెలవు దినాలలో పలు అక్రమాలకు కొంతమంది పాల్పడుతున్నారని సమాచారం వచ్చిందని, వీరిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ మేరకు వీఆర్వో అప్పల రెడ్డి ఆధ్వర్యంలో వీఆర్ఏ అప్పలరాజు, స్వర్ణాంజలి ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## ఉచిత బియ్యం పంపిణీ ఎప్పుడు : పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్



ఆనందపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

వెల్లంకి ఆనందపురం మండలం భీమిలి నియోజకవర్గం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన మరో 3 నెలలు కేంద్ర ప్రభుత్వం పొడిగించినా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదని బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఉచిత రేషన్‌ను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్నారని, రాష్ట్రంలో కోవిడ్-19 సమయంలో ప్రజల ఆర్థికంగా వెనుకబడిన కారణంగా, ప్రతి నెల ఉచితంగా నెలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యాన్ని ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా అందించారని దానినిలో భాగంగా మరో 3 నెలలు కొనసాగిస్తూ ఉచిత రేషన్ పొడగించారని దీనివల్ల భారతదేశంలో సుమారు 80 కోట్ల మందికి లబ్ధి చేకూరిందని, మన రాష్ట్రంలో గతంలో ఈ పథకం అమలు చెయ్యకపోతే భారతీయ జనతా పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వంపై ధర్నాల ద్వారా ఒత్తిడి తెస్తే, ఈ పథకం అమలు జరిపారని, మరలా అలాంటి పరిస్థితి తీసుకు రావద్దని, దీపావళి పండుగ దగ్గరికి వచ్చినా ఉచిత రేషన్ ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ఈ 3 నెలలు రాష్ట్ర ప్రజలకు ఉచిత రేసన్ అందించాలని డిమాండ్ చేశారు.

## విశాఖ సిటీ తెలుకల సంఘం కార్యవర్గ ఎన్నిక



తగరపువలస,అక్టోబర్ 23ప్రభాతవార్త

అఖిల గాండ్ల తెలుకల సంక్షేమసంఘం విశాఖ సిటీ పరిధి కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక పంక్షన్ హాలులో జరిగింది. జిల్లా కోర్ కమిటీ, జిల్లా వ్యాప్తంగా హాజరైన తెలుకల కులస్తుల కుటుంబాల ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. కమిటీ అధ్యక్షుడుగా నేరెళ్ళ అప్పలనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జామి అప్పలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జామి సత్యనారాయణ, కోశాధికారిగా పోలిపిల్లి అప్పలరాజు ఎన్నికయ్యారు. జిల్లా సంఘం అధ్యక్షుడు దాడి సత్యనారాయణ చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కల్లేపల్లి కూర్మనాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గొట్టిపల్లి వెంకటరావు, కార్యదర్శి బోయిదాపు రామారావు, కన్వీనర్ ఎన్నేటి తాతారావు, కోశాధికారి ఎన్నేటి సన్యాసిరావు, జామి రవికుమార్, అలమండ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత దీపావళిని జరుపుకుందాం : మాణిక్యం




భీమునిపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జనహిత దీపావళిని పర్యావరణ సహితంగా జరుపుకోవడం మన బాధ్యత అని డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఈకో- దీపావళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబ్ద కాలుష్యం వల్ల అనేక పక్షులు మృత్యువాత పడుతున్నాయని, పక్షులు అతిశబ్దాన్ని భరించలేవని, బాణాసంచా పేలుళ్ల వల్ల వాటికి తీవ్ర నష్టం జరుగుతుందని అందుచేత దీపాలతో మాత్రమే దీపారాధనతో పండగ జరుపుకోవాలని కోరారు. జీవ శాస్త్ర అధ్యాపకులు అల్లావుద్దీన్, సోమయాజులు బాణా సంచాలో వాడే రసాయనాల వల్ల, పొగద్వారా జరిగే వాయు కాలుష్యం వలన జరిగే నష్టం గూర్చి వివరించారు. ఛాత్రోపాధ్యాయులు కాగితంతో తయారుచేసిన పటాకాలను పేల్చి సందడిగా దీపావళి జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు అల్లావుద్దీన్, నాగేశ్వరరావు, సోమయాజులు, గొట్టేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక



యలమంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలను స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు క్రీడా మైదానంలో యలమంచిలి బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం యలమంచిలి మున్సిపాలిటీలో ఎంపీపీ బోదపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని కోరారు. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా క్రీడాకారులు ఉండాలని సూచించారు. ఈ పోటీలలో బాలుర, బాలికల విభాగంలో ప్రథమ స్థానాల్లో అచ్యుతాపురం మండలం మునపర్తి గ్రామాల జట్లు, ద్వితీయ స్థానంలో అదే మండలానికి సంబంధించిన మునపర్తి టి.అర్జాపురం గ్రామ జట్లు గెలుపొందాయి. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టులలో బాలుర, బాలికల జట్టుల నుండి 10మంది చొప్పున మొత్తం 20మందిని ఎంపిక చేసి ఈ ఎంపిక కాబడిన క్రీడాకారులు నవంబర్ 11,12,13 తేదీలలో ప్రకాశం జిల్లా చేవూరులో గ్రామంలో జరగబోయే రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. భాగం నుండి ఆర్ దుర్గాప్రసాద్, శశి వర్ధన్, హరికృష్ణ, నవీన్, పి దుర్గాప్రసాద్, ఆర్.రమేష్ నాయుడు, అవినాష్, తులసి పైడినాయుడు, మణికంఠ కే అవినాష్, ఎంపికయ్యారని బాలికల విభాగం నుండి జోత్స్న, పూర్ణ, ప్రజ్ఞా సుహాసిని విమల, లోకేశ్వరి, శ్యామల, నిహారిక, హైమా, భాగ్యలక్ష్మి, ఎంపిక చేయాలని సెలక్షన్ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, బాల్ బాడ్మింటన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరావు, జిల్లా కార్యదర్శి సి.హెచ్. వెంకట్రావ్, యలమంచిలి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పోలిశెట్టి వీర ప్రజానాయక్, ఎం.జోసఫ్, ప్రసాద్, జి.రామకృష్ణ పాల్గొన్నారు.

## నేటి నుంచి పంచరాత్రుల ఉత్సవాలు



యలమంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో దిమిలి రోడ్ పాతవీధిలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పంచారాత్రుల మహోత్సవాలు సోమవారం దీపావళి సందర్భంగా ప్రారంభమై నాగులచవితి వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం మీడియాకు తెలియజేశారు. సోమవారం ఉదయం 10:15గం.లకు యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిధులుగా పలువురు ప్రముఖులు పాల్గొనున్నారు. ఉత్సవాల సందర్భంగా ఇప్పటికే భారీ విద్యుత్ సెట్టింగులు ఏర్పాటు చేశారు. యలమంచిలి, పరిసర ప్రాంత భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొంది ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



యలమంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పర్యవేక్షణలో నియోజవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్, ఎమ్మెల్సీ అభ్యర్థి గాడి చిన్ని కుమారి లక్ష్మి పరిశీలకులు బోండా జగన్నాథంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, దానికి అనుగుణంగా రాష్ట్ర పార్టీ నియమించబడిన ఎమ్మెల్సీ అభ్యర్థిని మనం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, దానికనుగుణంగా పట్టభద్రులందరినీ ఎమ్మెల్సీ ఓటు హక్కులో భాగం చేయాలని పార్టీ ప్రతి కార్యకర్త పాటుపడాలని చెప్పారు. బుద్ధ నాగ జగదీష్ ఎమ్మెల్సీ అభ్యర్థి జి.చిన్ని కుమారి లక్ష్మిని పరిచయం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జి చిన్ని కుమారి లక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వాన్ని నమ్ముకున్న నేను, మా కుటుంబం ఎల్లప్పుడూ పార్టీ మాకు మంచి చేసిందని అదేవిధంగా ఇప్పుడు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్నిచ్చిందని, దీనికి తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ నాకు తోడుగా ఉండి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలిలో కూర్చోబెడతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీను, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కాంట్రకోట చిరంజీవి, కార్యనిర్వా కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, యలమంచిలి టౌన్ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొఠారి సాంబ,దిబ్బపాలెం ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, మాయూజీ ఎంపీటీసీ లాలం రాజు, క్లస్టర్లు బొద్దపు రమణ, అప్పలనాయుడు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షులు వూడి పుష్పలత, ఐటీడీపీ ఇన్‌చార్జిలు కోరుకొండ ప్రసాద్, రాజన్న వెంకు నాయుడు, రామకృష్ణ, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు, రాంబిల్లి మండల సెక్రెటరీ తాతబాబు, తెలుగు మహిళ దల్లమ్మ దేవి, నర్సింగరావు, ఆది బాబు, రవి, గొర్లె బాబురావు, సంతోష్, అజయ్ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.


## కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి:సిఐటియు




యలమంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

అచ్యుతాపురం రాంబిల్లి ఎస్ఈజెడ్ పరిధిలో శనివారం సెయింట్ గోబెన్ పరిశ్రమలో తమిళనాడుకు చెందిన దయాలన్ గ్యాస్ లీకై అగ్ని ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన సంగతి తెలిసిందే. వీరి కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని మరో ఇద్దరు కార్మికులు అనిల్ వుమెన్, శ్రీకర్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. వీరికి మెరుగైన వైద్య సేవలు అందించి ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఈజెడ్‌లో తరచూ ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న సరే ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం లేదని ప్రైవేట్ యాజమాన్యాలు లాభాలే పరమావధిగా కార్మికుల భద్రత పట్టించు కోవడం లేదన్నారు. శనివారం జరిగిన ఘటనపై ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్‌స్పెక్టర్, లేబర్ అధికారులు విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని కోరారు. సిఐటియు నాయకులు సోమనాయుడు ఆర్.రాము జె.దేము నాయుడు, రాము పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి నేతకు ఎమ్మెల్యే పల్లా ఘన సన్మానం



భీమునిపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

టి.ఎన్.టి.యు.సి నేత సాధు ముసలి నాయుడుకు టి.డి.పి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. బిహెచ్ ఈఎల్‌లో ఉద్యోగం చేస్తూ కార్మిక హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన ఆయన 31న ఉద్యోగ బాధ్యతల నుంచి ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న ఆయనకు కళాభారతి గెస్ట్‌హౌస్‌లో కార్మికులు, అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురుతో పాటు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ టి.ఎన్.టి.యు.సిలో అనేక పదవులు చేపట్టి అదే మాదిరిగా కబడ్డీ నేషనల్ ఛాంపియన్ ప్రెసిడెంట్, బిహెచ్ఈఎల్ స్టోర్ సెక్రటరీగా ఉంటూ 30 ఏళ్ల పైగా బిహెచ్ఈఎల్‌లో కార్మికుల హక్కుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ కుటుంబ బాధ్యతలు మోస్తూ టి.ఎన్.టి.యు.సిని మరింత బలంగా తీర్చిదిద్దిన ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం పలువురు ఆయన సేవలను గుర్తించి కొనియాడారు. ఉద్యోగ పదవీ విరమణ చేసిన ఆయన ఈ సందర్భంగా మరింతగా కార్మిక హక్కుల కోసం పని చేస్తానని కార్మికులకు తెలిపారు. నేవల్ డాక్ యార్డ్ కార్మిక వర్గానికి చెందిన ఐ.ఎన్.సి. ఎంప్లాయిస్ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ డి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బిహెచ్ఈఎల్ ట్రేడ్ యూనియన్ రంగంలో ఎంతో క్రమశిక్షణగా కలిగిన నేతగా అక్కడున్న కార్మిక వర్గం చెప్తుందని కార్మిక హక్కుల కోసం యాజమాన్యాలతో పోట్లాడి హక్కులు సాధిస్తారని అక్కడున్న కార్మిక వర్గం అనేక సందర్భంలో చెప్తుంటారని ఆయన సభను ఉద్దేశించి పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు పలువురు కార్మిక నేతలు పాల్గొని ప్రసంగించారు. సిమ్మ నరసింహులు సైంటిస్ట్ వారితో పాటు పలువురు కార్మిక సంఘాలు నేతల పాల్గొన్నారు.

## చోడవరంలో విద్యార్థి గర్జన



చోడవరం అక్టోబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర వికేంద్రీకరణ విశాఖ రాజధానికి మద్దతుగా త్వరలో చోడవరంలో విద్యార్థి పేరి నిర్వహించనున్నట్టు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విశాఖలో జరిగిన గర్జన సభను ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల నుంచి మద్దతు కూడ గట్టేందుకు చోడవరం కేంద్రంగా విద్యార్థి భేరీ నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు, విద్యార్థి వర్గం చెందిన మేధావులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్టు చెప్పారు. విశాఖ రాజధాని చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ అభివృద్ధి కూడా చెంది పారిశ్రామిక ప్రగతి సాధించడమే కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలరని ఉపాధి అవకాశాలు మెరుగు పడగలవని చెప్పారు. కాబట్టి విశాఖ రాజధాని కోసం విద్యార్థులందరూ గళమెత్తాలని ధర్మశ్రీ పిలుపునిచ్చారు.

## బంగారం పతకం విజేత విద్య కళ్యాణ్‌కు జనసేన సత్కారం




పాడేరు, అక్టోబర్23, ప్రభాతవార్త

టార్గెట్ బాల్ క్రీడాకారుడు నిక్కుల విద్యకళ్యాన్‌కి జనసేన పార్టీ పాడేరు ఇన్‌చార్జ్ డా వంపూరు గంగులయ్య చేతుల మీదుగా ఘనంగా సత్కారం చేయడం జరిగింది. గతవారం ఉత్తరప్రదేశ్‌లో జరిగినటువంటి టార్గెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ టీం తరుపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వం పూరు గంగులయ్య మాట్లాడుతూ ఈ ఆదివాసీ ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పథకం సాధించడం గిరిజన ప్రజలందరికీ ఎంతో గర్వకారణం. యువత విధ్యకళ్యాన్ యొక్క క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తమ భవిష్యత్ నిర్దేశం చుకుంటారని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా విధ్యకళ్యాన్ యొక్క క్రీడా విషయంలో ప్రోత్సా హమిస్తూ మేమంతా సహాయంగా ఉంటామని, వర్ధమాన క్రీడాకారులకు ప్రోత్సహించే విధంగా ఆలోచన చేస్తామని, గిరిజన ప్రాంతంలో నుంచి జాతీయ స్థాయిలలో వెళ్లేలా క్రీడాకారులు వెళ్లాలని మన ప్రాంత కీర్తి ఇనుమూడింపజెయ్యాలని డా.గంగులయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల నాయకులు వడాకాని నాని, వంతల బుజ్జిబాబు, పుండరీ నాద్, స్వామి, రవి, వెంకట్, సందేశ్ జి.మాడుగుల అధ్యక్షులు మసాడి భీమన్న, ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, భానుప్రసాద్ పాడేరు నాయకులు అశోక్, కిల్లో అశోక్, సంతోష్, హుకుంపేట కార్యవర్గ నిర్వహణ సభ్యులు సురేష్, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## సోనియాచైర్మన్‌గా ఉన్న ట్రస్టు, ఫౌండేషన్ రిజిస్ట్రేషన్లు రద్దు

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కేంద్రహోం వ్యవహారాలశాఖ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ కింద రెండు స్వచ్ఛందసంస్థలరిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ రావాలోగాంధీకి పరిచయం ఉన్న ఈ రెండుసంస్థలు అవకతవకలకు పాల్పడినట్లు సీనియర్‌ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఎఫ్‌సిఆర్ఏ చట్టం కింద విదేశీ విరాళాలు తీసుకునే సంస్థలు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉండాలి. ఇపుడు రిజిస్ట్రేషన్‌రద్దుతో ఈరెండు సంస్థలు విదేశీ విరాళాలు పొందలేవు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతన రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ కొనసాగుతోంది. రాజీవ్‌గాంధీ ఛారిటబుల్‌ట్రస్టుకురెండింటిని నిర్వహిస్తున్నారు. ఈ రెండుసంస్థల ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్లు హోంశాఖ రద్దుచేసింది. 2020 గాల్వాన్ సంఘటనలో 20 మంది సైనికులు చైనా సైనికులతో జరిగిన ఘర్షణల్లో చనిపోయిన సంఘటన తర్వాత రాహుల్‌గాంధీ తన విమర్శల వాడిని పెంచారు. ప్రభుత్వం మన ప్రాదేశికప్రాంతాన్ని చైనాకు అప్పగిస్తోందని ఆరోపించారు. దీనిపై అప్పట్లో బిజెపి కాంగ్రెస్ పరంగా భారీ విమర్శలయుద్ధమేనడిచింది. ఇపుడు బిజెపిప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఈ రెండు ఎన్‌జిఒలు విదేశీ విరాళాలను చైనా ప్రభుత్వంనుంచి స్వీకరించాయని, 2005:06లో చైనా విరాళాలు అందాయని హోంశాఖ వెల్లడించింది. ఈ ఆరోపణలపై దర్యాప్తునకు హోంశాఖ అంతర్ మంత్రిత్వశాఖల కమిటీని నియమించింది. కమిటీ ఏర్పాటయిన రెండేళ్ల తర్వాత హోంశాఖ జిటీవలే ఎన్‌జిఒల రెండు రిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. ఈ రెండుసంస్థల ఎఫ్‌సిఆర్ఏ పరిధిలో అనేక అవకతవకలకు పాల్పడ్డాయని, ఆదాయవ్యయాలను రద్దుచేసినట్లు అధికారులు తెలిపారు. డిసెంబరు 2021లోనే వార్షిక రిటర్నులు దాఖలుచేసారని, ఈ సంస్థలు ఎలాంటి విదేశీ విరాళాలు తీసుకోలేదని 2020:21 సంవత్సరంలో తమకు ఎలాంటి విరాళాలు అందలేదని వెల్లడించారు. అయితే ఖాతా నిల్వ మాత్రం 11.5 కోట్లు రాజీవ్‌గాంధీ ఛారిటబుల్‌ట్రస్టుకు, 13.5 కోట్లు రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌లోను చూపిస్తున్నాయి. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ కూడా ట్రస్టుకు భారీ విరాళాలిచ్చిన సంస్థగా నిలిచింది. ఇక రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌ను 1991లోనేస్థాపించారు. సోనియాతోసంస్థకుకూడా ఛైర్మన్‌గా కొన సాగారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, పి.చిదంబరం, మాంటెక్‌సింగ్ అహ్లువాలియా, సుమన్‌దూబే, రాహుల్‌గాంధీ, డా.అశోక్‌గంగూలీ, ప్రియాంకగాంధీ వాద్రాలు ట్రస్టీలుగా నియమితులయ్యారు. ఈసంస్థకూడాజవహర్‌భవన్‌లోనే కొనసాగుతోంది.

## ఉచితాలంటూ సామాన్యులను అవమానించొద్దు

### ప్రధాని మోడీపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మండిపాటు



**న్యూఢిల్లీ:** రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి పెరిగిపోతోందంటూ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరో సారి విమర్శలు గుప్పించారు. సామాన్య ప్రజల్ని వదేపదే ఉచితాలంటూ అవమానించొద్దని ప్రధాని మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ అన్నారు. శనివారం మధ్య ప్రదేశ్‌లో ఓ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సందర్భంగా ప్రధాని తన ప్రసంగంలో రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి అంటూ ప్రతిపక్షాలు నుద్దేశిస్తూ విమర్శించారు. దేశానికి ఉచితాల నుంచి విముక్తి కల్పించాలని ఆ సందర్భంగా ప్రధాని అన్నారు. ఎంతోమంది పన్ను చెల్లింపుదారులు తనకు ఈ విషయంపై చాలా లేఖలు పంపారని ప్రధాని పేర్కొన్నారు. ఆదివారం అందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేస్తూ కేజ్రీవాల్ కౌంటరిచ్చారు. నిత్యావసరాల ధరలు పెరిగిన వేళ సామాన్యులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఔషధాలు, విద్యుత్ ఇస్తే తప్పేమిటని కేజ్రీవాల్ ప్రశ్నించారు. రాజకీయ నేతలు ఎన్నో ఉచితాలను పొందుతున్నారని, అలాంటప్పుడు సామాన్యులు పొందితే తప్పేంటని కేజ్రీవాల్ అన్నారు. ఎంతోమంది ధనవంతులకు బ్యాంకులు రుణాలు మాఫీ చేసినపుడు సామాన్యులకు కనీససదుపాయాలు కల్పిస్తే తప్పేంటని కేజ్రీవాల్ కౌంటరిచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో నర్సు గ్యాంగ్ రేప్

### నిందితుల్లో ఒకరు మైనర్

**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఓ నర్సు సామూహిక అత్యాచారానికి గురయ్యారు. ఆమె ఒంటరిగా ఉండగా, లోపలికి చొరబడిన నలుగురు దుండగులు చేతులు కట్టేసి నోరు మూసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించి ముగ్గురు నిందితులు పట్టుబడగా, ఒకరు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ నిందితుల్లో ఒకరు మైనర్(17) అని పోలీసులు తెలిపారు. మహేంద్రగఢ్ జిల్లా చిర్మిరి గ్రాయంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవేళ ఈ ఘోరం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో తాను ఒంటరిగా ఉన్న సమయంలో నలుగురు దుండగులు తనపై అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై జరిపిన అత్యాచారాన్ని వీడియో తీశారని, విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనను బీజెపి ఖండించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. ఈ ఘటనపై స్పానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్‌జైశ్వాల్ స్పందించారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ఘటనతో మహిళా ఆరోగ్య సిబ్బంది ఆందోళన వ్యక్తం చేసింది. తమకు తగిన భద్రత కల్పించకపోతే పని చేయలేమని జిల్లా ఆరోగ్యకేంద్రం చీఫ్ హెల్త్ ఆఫీసర్ ప్రతిమాసింగ్ అన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,42,742

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,46,42,742కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,90,349మంది కోలుకోగా 23,432మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,28,961కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,29,894కి చేరగా, 79,79,019మంది వరకు కోలుకున్నారు. 1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 68,19,469కి చేరింది. అందులో 67,44,122మంది కోలుకున్నారు. 71,342మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటివ్‌కేసుల సంఖ్య40,67,871కి చేరింది. అందులో 40,25,289 మంది కోలుకున్నారు. 40,295మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,452కిచేరింది. అందులో 35,49,088 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 63.27 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 65.82 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, అక్టోబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారంనాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.27 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.82లక్షలమంది చనిపోయారు. మరో 38,569 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 61.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.31కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 19.36 లక్షల మంది చనిపోయారు. మరో 9900మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.53కోట్లకుపైగా నమోదుకాగా మరో58.77లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 111.74 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.49లక్షలమంది చనిపోయారు. మరో 7866 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.74లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.26కోట్లకుపైగా కేసులునమోదుకాగావారిలో 14.85లక్షలమంది చనిపోయారు. మరో9561మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.82 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.43 కోట్లకుపైగానమోదుకాగా వారిలో 13.32లక్షలమందిచనిపోయారు. మరో 10,149 మందిపరిస్థితి ఆందోళనగానుంది. రికవరీలు 6.26 కోట్లకు పైగా నమోదుకాగా మరో5.37లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం1.26కోట్లకుపైగా కరోనా బాధితులుండగా వారిలో 2,57,766 మంది చనిపోయారు. ఇక 19దేశాల్లోకేసులుపెరిగాయని 1.25 కోట్ల మందికిపైగాబాధితులుండగావారిలో21,434మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# శ్రీరాముని పాలన విధానాలే 'సబ్‌కాసాథ్ సబ్‌కా వికాస్'కు ప్రేరణ

## అయోధ్యలో ప్రధాని మోడీ



**అయోధ్య, అక్టోబరు 23:** శ్రీరాముడు ఆచరణలో చూపించిన విలక్షణత, తన మాటలు ఆలోచనలు పరిపాలన విధానం ప్రస్తుతం అనుసరిస్తున్న సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్‌కు ప్రేరణ అని ప్రధానిమోడీ అన్నారు. ఆనాడు శ్రీరాముడు ఆచరించిన విధానాలే నేటి మన పాలన దార్శనికతకు ప్రేరణ అని ప్రధాని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో దీపావళి సందర్భంగా రామమందిరం సందర్శించి అక్కడి రామ్‌లల్లాకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం రామ్‌కథా పార్కులో శ్రీరాముడు సీతాదేవికి పట్టాభిషేకం నిర్వహించిన విధానం తెలిపే పార్కులో నిర్వహించిన సభలో ప్రధానిమోడీ మాట్లాడుతూ ఆరాముడు ఆశీర్వాదం వల్లనే తనకు దేవత దర్శనం నేడు లభించిందని అన్నారు. అయోధ్య మొత్తంగాను, ఉత్తం ప్రదేశ్, ప్రపంచదేశాలప్రజలు ఈరోజు సరయూనది ఒడ్డున దీపోత్సవాన్ని వీక్షించనున్నారని అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్నందున రాముడి వంటి సంకల్పం దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళుతుందని అన్నారు. సబ్‌కేసాథ్, సబ్‌కావికాస్, సబ్‌కాప్రార్తన్‌లకు కూడా ఒక ఆధారంగా నిలుస్తుందని ఈసందర్భంగామోడీ అన్నారు. రానున్న 25 ఏళ్లలో అభివృద్ధిచెందిన భారత్‌కోసం ఆకాంక్షించేప్రజలకు శ్రీరాముడు ఆశయాలు, విలక్షణ పాలన విధానాలు వెలుగునిస్తాయని అత్యంత కష్టమైన లక్ష్యాలను సాధించే ధైర్యాన్ని ఆ దేవదేవుడు అందరికీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లుప్రధాని తెలిపారు. సరయూ నది ఒడ్డున ఉన్న రామ్‌కిపైడి వద్ద 3డి హోలోగ్రాఫిక్‌ప్రొజెక్షన్ మ్యాపింగ్‌షోతోపాటు గ్రాండ్ మ్యూజికల్ లేజర్‌షోను కూడా మోడీ వీక్షించారు. సాయంత్రం సరయూనదిఒడ్డున అత్యంతవైభవోపేతంగా నిర్వహించిన ఆర్తిని కూడా ప్రధాని వీక్షించి తర్వాత దీపోత్సవ్ వేడుకలు ప్రారంభించారు.

సరయూ నది ఒడ్డున రామ్‌కీ పైడి వద్ద 22వేలమందికిపైగా వలంటీర్లు పాల్గొన్న దీపోత్సవ వేడుకలు ఉత్తరప్రదేశ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. సుమారు 15లక్షల మట్టిదీపాలను వెలిగించినట్లు అయోధ్య డివిజన్ కమిషనర్ నవదీప్ రిన్వాతెలిపారు. మిగిలిన దీపాలను పట్టణంలోని ముఖ్యకూడళ్లలో ఉంచారు. ఐదు యానిమేటెడ్ శకటాలు వివిధ రాష్ట్రాల నుంచి నృత్యరూపాలనుప్రదర్శించే 11 రామ్‌లీలా శకటాలు కూడా దీపోత్సవంలో పాల్గొన్నాయి.

**రామ్‌మందిర్ నిర్మాణంపై ప్రగతిసమీక్ష**

అంతకుముందు అయోధ్యకు చేరుకున్న ప్రధానిమోడీయుపిసిఎం ఆదిత్య నాథ్‌తో కలిసి రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. కొనసాగుతున్న ప్రాజెక్టుపనులను కొన్నింటిని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ట్రస్టునిర్వాహకులు ప్రాజెక్టులో కొనసాగుతున్న పనుల వివరాలను ప్రధానికి వివరించారు. 2020 ఆగస్టు ఐదున రామమందిర నిర్మాణం కోసం భూమిపూజ తర్వాత ప్రధాని అయోధ్యకు రావడం ఇదే తొలిసారి. తాత్కాలిక రామాలయానికి వెళ్లి రామ్‌లల్లాకు ప్రార్థనలుచేసారు. అక్కడ మట్టిదీపం వెలిగించి ఆరతి ఇచ్చారు. ఆలయప్రధాన అర్చకులు ఆచార్య సత్యేంద్రాస్ ప్రధానినుదిటిపై సింధూరం అద్దారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌తోపాటు గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు కూడా పాల్గొన్నారు.

# మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్

## మావోజెడాంగ్ తర్వాత మూడోసారి ఎన్నిక



**బీజింగ్, అక్టోబరు 23:** చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్‌మూడోసారి ఎన్నికయ్యారు. దేశాన్ని పాలించే ఏడుగురుసభ్యుల స్టాండింగ్‌కమిటీ జిన్‌పింగ్‌ఋ పార్టీప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వెల్లడించింది. దీనితో కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాతతిరిగి అంతటి శక్తివంతమైన చైనా అధినేతగా జిన్‌పింగ్ నిలిచారు. స్టాండింగ్‌కమిటీ సభ్యులతోకలిసి మీడియాతోమాట్లాడిన జిన్‌పింగ్‌మూడోసారి చైనా అధ్యక్షుడిగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. మరో ఐదేళ్లపాటు ఆయనే అధ్యక్షుడుగా కొనసాగుతారు. ఈసం దర్భం గా చైనా అవసరం ప్రపంచానికి ఎంతో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈసారి సరికొత్తప్రీమియర్‌ను ఎన్నుకున్నారు. షాంగైలో చైనా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగాపనిచేసిన 63 ఏళ్ల లీ కియాంగ్‌ను ప్రీమియర్‌పదవికి ఎంపికచేసారు. జిన్‌పింగ్ అత్యంత సన్నిహితమైన వ్యక్తి. గతంలో ఝుజియాంగ్‌ప్రావిన్స్‌లో వీరిద్దరూ కలిసి పనిచేసారు. ప్రస్తుతం పార్టీలో జిన్‌పింగ్ తర్వాతస్థానంలోకి లీకియాంగ్‌చేరుకున్నారు. ఇక పార్టీ పోలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీ కొత్తసభ్యులపేర్లను కూడా ప్రకటించారు. కమిటీలో జిన్‌పింగ్, లీకియాంగ్, ఝావోలిజి, వాంగ్ హునింగ్; కాయికీ, డింగ్‌షూషాంగ్, లీషీలకు చోటు కల్పించారు. ఇక కేంద్ర కమిటీ సభ్యుల జాబితానుంచి పలువురునేతలపేర్లను తొలగించారు. వీరిలోప్రధాని లీఖెకియాంగ్(67), నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లీఝాన్షు(72), చైనా పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్‌ప్రెసిటెండ్ వాంగ్ యాంగ్(67) మాజీ ఉప ప్రధాని హాన్‌జెంగ్(67)లు ఉన్నారు. చైనా కమ్యూనిస్టుపార్టీ నేతగా దేశ అధ్యక్షుడుగా పదేళ్ల పదవీకాలాన్ని ఈ ఏడాదితోనే పూర్తిచేసుకుంటున్న జిన్‌పింగ్ పార్టీ వ్యవస్థాపకుడు మావోజెడాంగ్ తర్వాత మూడోసారి అధికారంలోకి వచ్చిన మొదటి చైనా అధ్యక్షుడు కావడం విశేషం. మావోజెడాంగ్ సుమారు మూడు దశాబ్దాలపాటుచైనాను పాలించారు. ఐతే 1980 తర్వాత పార్టీలో కొన్ని నిబంధనలను తీసుకొచ్చారు. ఎవరూ కూడా పదేళ్లకు మించి అధికారంలో ఉండకూడదన్న నిబంధనతె చ్చారు. కానీ జిన్‌పింగ్ కోసం ఆనిబంధనను కమ్యూనిస్టుపార్టీ పక్కనపెట్టింది. జిన్‌పింగ్ హయాంలోనే ఆ నిబంధనకు సవరణలు జరిగాయి. జిన్‌పింగ్‌కూడా మావోజెడాంగ్‌లాగే జీవితాంతం అధికారంలో ఉండే లక్ష్యంతోనే ఈ సవరణలు తెచ్చారు. పార్టీ కాంగ్రెస్ సమా వేశాలు విజయవంతంగా ముగించామని, పార్టీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఉంచినట్లు జిన్‌పింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో పార్టీని మరింత సమిష్టిగా నడపడానికి బలాలను సమ్మిళితంచేసామన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ సమాజం తమ పార్టీ ప్లీనరీని ఆసక్తిగా గమనిస్తోందన్నారు. వివిధ దేశాల అధిపతులు శుభాకాంటలు తెలుపుతూ సందేశాలు పంపుతున్నట్లు చెప్పిన షీజిన్‌పింగ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధినేతగా కూడా జిన్‌పింగ్ ఎన్నికయ్యారు. చైనా అధ్యక్షుడుగా రెండుసార్లకంటే ఎక్కువ ఉండకూడదన్న నిబంధనలను 2018లోనే రద్దుచేసిన జిన్‌పింగ్‌మూడో సారి పగ్గాలకు ఆనాడే బాటలువేసుకున్నారు. ప్రపంచంలో భారీ ఆర్థికవ్యవస్థగా చైనా ఎదుగుదల, భారీ సైనిక విస్తరణ, అమెరికానుంచి బలమైన వ్యతిరేకత ను దృష్టిలో ఉంచుకుని జిన్‌పింగ్ మరింత దూకుడు ప్రదర్శించారు. అయితే ఆయన బలీయమైన శక్తిగా ఎదిగినప్పటికీ రాబోయే ఐదేళ్లలో భారీ సవాళ్లనుఎదుర్కొంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆర్థికవ్యవస్థ అమెరికానుంచి పెరుగుతున్నపోటీని తట్టుకోవడం వంటివి ఉన్నాయి.

# బ్రిటన్ ప్రధాని అభ్యర్థి రేసులో రిషిసునాక్

## మీరు ఛాన్సిస్తే సంక్షోభం కట్టడిచేస్తా!



**లండన్, అక్టోబరు 23:** బ్రిటన్‌ప్రధానమంత్రిగా లిజ్‌ట్రస్ రాజీనామా చేసిన తర్వాత ప్రధానిరేసులో భారతీయ మూలాలున్న రిషిసునక్ దూసుకుపోతున్నారు. మాజీ ఆర్థిక మంత్రి కూడా అయిన సునక్‌కు ముందు కన్సర్వేటివ్ ఎంపిల్లో 100 మందికిపైగా మద్దతుంటే రానురాను మరింత మద్దతుపెరుగుతూ పోతోంది. ప్రధానిగా తాను లిజ్‌ట్రస్ స్థానంలో వచ్చేందుకు పోటీలో ఉన్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. గ్రేట్‌బ్రిటన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కట్టడిచేయగలనన్న విశ్వాసంతోనే తాను ప్రధాని పోటీలోకి వచ్చినట్లు తెలిపారు. కన్సర్వేటివ్‌పార్టీ నాయకునిగాను, రానున్న భావిప్రధానిగా మీముందుకు వచ్చేం దుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. లిజ్‌ట్రస్ ఎన్నికల ప్రక్రియలో సునక్‌ను ట్రస్ అధిగమించి విజయం సాధించారు. బోరిస్‌జాన్సన్ స్థానంలో ట్రస్ ఎన్నికయ్యారు. ప్రపంచంలో గొప్పదేశంగా భాసిల్లుతున్న గ్రేట్‌బ్రి టన్‌లో ఆర్థిక సంక్షోభం అంతుబట్టకుండా ఉందని నేతలుపేర్కొంటున్నారు. పార్టీని సమైక్యపరిచి, ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి సంక్షోభాన్ని కట్టడిచేసేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రస్తుతం తన ప్రత్యర్థులకంటే రేసు లో మరికొందరు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలమద్దతును రిషిసునక్ పొందగలిగారు. మాజీ రక్షణ మంత్రి పెన్నీ మోర్డాంట్; జాన్సన్ వీరిద్దరూ కూడా మరోసారి రేసులోకి వస్తున్నారు. జాన్సన్‌ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా ఉన్న సునక్ గత జులైలోనే రాజీనామాచేసి వైదొలగడంతో తిరుగుబాటుకు బీజం పడింది. తాను ప్రధానిగా ఎన్నికైతే ప్రతిస్థాయిలోను ఆర్థిక సమతుల్యత, బాధ్యత, సమైక్యత, వృత్తినైపుణ్యాన్ని మరింతగా వృద్ధిచేస్తానని, ప్రతినిత్యం ఆర్థిక వ్యవస్థపైనే దృష్టిసారించి పనిచేసి సంక్షోభం కట్టడి తన ప్రాధాన్యతగా భావిస్తానని చెప్పారు. మన సమస్యలన్నీ పరిష్కరించేందుకు మీరంతా నాకు ఒక అవకాశం ఇవ్వా లనికోరారు. కేబినెట్‌లోతాను మంత్రిగా ఉన్నకాలంలో చేపట్టిన చర్యలు, కార్యాచరణను ఆయన వివరించారు. కొవిడ్ మహమ్మారికాలంలో చేపట్టిన చర్యలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇపుడు మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మరిన్ని పెద్దవని, అయితేపరిష్కారానికి చేయిదాటిపోలేదన్నారు. పెద్దపెద్ద సమస్యలన్నింటినీ ముందు పరిష్కరించేదుకు పక్కాప్రణాళికతో వెళతానని చెప్పారు. 2019 మేనిఫెస్టోను మరోసారి ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.



## వచ్చేనెలలో సౌదీ యువరాజు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సౌదీ యువరాజు సౌదీ అరేబియా రాజ్యం ప్రధాని మహ్మద్‌బిన్‌సల్మాన్ వచ్చేనెలమధ్యస్తంలో భారత్‌కు ర4ఆనున్నారు. నవంబరులోనే ఇండోనేసియాలోని బాలిలో జి20 దేశాల సదస్సు జరగనున్నది. ఈనేపథ్యంలో ఆసదస్సుకు వెళుతూ మార్గమధ్యంలో భారత్‌కు వస్తారు. ప్రధాని నరేంద్రమోడీని కలిసి చర్చలు జరిపి తిరిగి బాలిసదస్సుకు వెళతారు. వచ్చేనెల 14వ తేదీ ఉదయాన్నే ఆయన భారత్‌కు వచ్చి అదేరోజు తిరుగు ప్రయాణం అవుతారు. సౌదీ విద్యుత్‌మంత్రి అబ్దులా జి జ్ బిన్ సల్మాన్ ఈ వారంలోనే భారత్‌లో పర్యటించారు. చమురు ఉత్పత్తిపై కోత విదిస్తూ ఒపెక్ దేశాలు నిర్ణయించుకున్న నేపథ్యంలో సౌదీ విద్యుత్‌మంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అదేసమయంలో చైనా అధికారులతో ఆన్‌లైన్‌లో చర్చలుజరిపారు. వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి, విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్‌లతోకూడా సౌదీ ఇంధన మంత్రి చర్చలు జరిపారు.

## ఎంవిఎ ప్రభుత్వ నిర్ణయాలు రద్దుచేసిన షిండే సర్కార్

**ముంబయి, అక్టోబరు 23:** మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వ హయాంలో తీసుకున్న డజనుకుపైగా కీలక నిర్ణయాలను షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచింది. కొన్నింటిని రద్దుచేసింది. వీరిలో ఆరేమెట్రోకార్‌షెడ్ తరలింపునిర్ణయం కూడా ఉంది. రాష్ట్రంలోని వివిధ కేసుల్లో సిబిఐ దర్యాప్తునకు కూడా సుముఖత వ్యక్తంచేసింది. వందరోజులు పూర్తిచేసుకున్న షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం ఈనెలలో శివసేన ఆధ్వర్యంలోని ఎంవిఎ ప్రభుత్వం వివిధ కేసుల దర్యాప్తునకు తన అభిప్రాయాన్ని తెలపకపోవడం వంటిచర్యలుతీసింది. కేవలం రాజకీయ కక్షలకోసమే ఈ సంస్థనువినియోగిస్తున్నట్లు అప్పట్లో ఎంవిఎ భావించింది. షిండే ఆధ్వర్యంలో బిజెపి మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం ఎంవిఎ ప్రభుత్వ పతనానికి దారితీసింది. షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలుస్వీకరించడం, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటిసిఎంగా నియమితులవడం జరిగిపోయాయి. ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే గతంలో బిజెపి శివసేన ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీసున్న అనేకనిర్ణయాలను రద్దుచేసింది. ఇపుడు షిండే ప్రభుత్వం ఫడ్నవిస్‌ప్రభుత్వ హయాంలో తీసుకున్న నాలుగు కీలక నిర్ణయాలను మళ్లీ పునరుద్ధరిస్తోంది. 2014న 19 సంవత్సరాలమధ్యలో శివసేన బిజెపి ప్రభుత్వం నడిచిన సంగతి తెలిసిందే. ఎపిఎంసిల్లో రైతులకు ఓటింగ్ హక్కులు, అత్యవసర స్థితికాలంలో జైళ్లలో ఉన్నవారికి పింఛన్లు పునరుద్ధరించడం, గ్రామాధిపతులు, మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులను నేరుగా ప్రజలనుంచే ఎన్నుకునే విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. మహారాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తిమార్కెటింగ్ అభివృద్ధి రెగ్యులేషన్‌చట్టం గ్రామపంచాయితీలు, వ్యవసాయ క్రెడిట్‌సొసైటీలు, బహుళ కోఆపరేటివ్‌సొసైటీలు ఎపిఎంసి సభ్యులను ఎన్నుకునే హక్కులు కల్పిస్తోంది. 2017లోనే బిజెపి శివసేన ప్రభుత్వం ఈచట్టానికి సవరణలుచేసి రైతులు కూడా ఎన్నుకునే అవకాశం కల్పించింది. 2020లో ఎంవిఎ ప్రభుత్వం ఈ సవరణలను రద్దుచేసింది. పాత విధానాన్నే పునరుద్ధరించింది. వెయ్యి చదరపు మీటర్ల భూమి ఉనన రైతులు కూడా సొసైటీల్లో ఓటుహక్కుకువినియోగించుకోవచ్చని ఇపుడు షిండేఫడ్నవిస్‌ప్రభుత్వం తేల్చిచెప్పింది. అలాగే నెలరోజులకంటే ఎక్కువ జైలులో ఉన్న అత్యవసరస్థితిలోని కార్యకర్తలకు ఆగస్టునుంచి రూ.10వేల పింఛన్ లభిస్తుంది. ఒకవేళ జైలుకెళ్లిన వ్యక్తిచనిపోతే ఆతని భార్యకు నెలకు ఐదువేలు లభిస్తుంది. నెలరోజులకంటే తక్కువ జైలుజీవితం గడిపితే నెలకు ఐదువేలు, 2,500చొప్పున లభిస్తాయి. ఎక్కువమంది ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందినవారే ఉన్నందున ఈ పింఛన్‌విధానాన్ని ఎంవిఎ ప్రభుత్వం రద్దుచేసింది. కొత్తప్రభుత్వం ఎంవిఎ నిర్ణయాన్ని రద్దుచేసింది. అలాగే ఎన్నికైన సర్పంచ్, డిప్యటీలపై మొదటి రెండేళ్లలో అవిశ్వాసం ప్రకటించేందుకు వీలులేకుండా చట్టంసవరించింది. అలాగే మరోసారి ఎన్నికలకు వెళుతుండగా ఆరునెలలకు ముందు కూడా అవిశ్వాసం పెట్టకూడదు. షిండేప్రభుత్వం బాధ్యతలుచేపట్టినవెంటనే ఆరే మెట్రోకార్‌షెడ్‌ను హరిత ప్రనాంత ఆరే కాలనీనుంచి కంజూర్‌మార్గ్‌కు తరలించడాన్ని రద్దుచేసింది. ఈనిర్ణయం ముందు 2019లోఈ మెట్రోకార్‌షెడ్ తరలించాలనినిర్ణయించింది. గత ఎంవిఎ ప్రభుత్వం నిర్ణయించిన 850 కోట్లవిలువైన అభివృద్ధిపనులను కూడా షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నిధుల కేటాయింపు కేవలం ఎన్‌సిపి ఎమ్మెల్యేలకు అనుకూలంగా మాత్రమేజరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి.

## కర్ణాటకలో ఓ మహిళను చెంపపై కొట్టిన మంత్రి సోమన్న

### పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్



**బెంగళూర్:** కర్నాటకలో ఓ మహిళను ఆ రాష్ట్ర మంత్రి చెంపపై కొట్టడం వివాదా స్పదమైంది. చామరాజనగర్ జిల్లా హంగాల గ్రామంలో భూపట్టాల కార్యక్రమం సందర్భంగా ఈ సంఘటన జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిశాఖ మంత్రి వి.సోమన్న 175మందికి భూపట్టాలు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఓ మహిళ తనకు భూమి పట్టా రాలేదంటూ మంత్రి దగ్గరకు ఆవేశంగా వెళ్లింది. దాంతో, సహనం కోల్పోయిన సోమన్న ఆమె చెంపపై చెళ్లుమనిపించారు. ఊహించని ఘటనతో దిక్కుతోచని ఆ మహిళ మంత్రి కాళ్లపై పడింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. జరిగిన ఘటనపై మంత్రి సోమన్న క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై కాంగ్రెస్‌నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా ఘాటుగా స్పందిం చారు. మంత్రి సోమన్నను పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి మంత్రులకు అసహనం తలకెక్కిందని సూర్జేవాలా మండిపడ్డారు. ఎర్రకోట నుంచి ప్రసంగించిన సందర్భంగా ప్రధాని మహిళలను గౌరవించాలంటూ హితోక్తులు పలికారు. భారతమహిళకు రక్షణ కల్పించే విధానంఇదేనా? అని సూర్జేవాలా ప్రధానిని ప్రశ్నించారు. ప్రధాని దీనిపై వెంటనే స్పందించి, ఆ మంత్రిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూర్జే వాలా డిమాండ్‌చేశారు. కర్నాటక బిజెపిమంత్రులు మహిళలను అవమానించడం ఇదే మొదటిసారికాదు. గతేడాది డిసెంబర్‌లో న్యాయశాఖమంత్రి జెసి మధు స్వామి ఓమహిళా రైతు పట్ల దురుసుగా ప్రవర్తించి విమర్శలపాలయ్యారు.

## జిన్‌పింగ్ విధేయులతో నిండిపోయిన పొలిట్‌బ్యూరో కమిటీ


**బీజింగ్,అక్టోబరు 23:** కమ్యూనిస్టుపార్టీ ఐదేళ్లకోసారినిర్వహించే సర్వప్రతినిధుల సభనుంచే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నిక కాగా ఈసమావేశాల్లోనే కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌చైనా(సిపిసి) 24 మంది సభ్యులతో కూడిన పొలిట్‌బ్యూరోను ప్రకటించింది. విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఈ అత్యున్నత కమిటిని పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం ఉన్న యాంగ్‌జైచీనుంచి ఆయన బాధ్యతలుస్వీకరిస్తారు. హి లిఫెంగ్ జిన్‌పింగ్‌కు కొత్త ఆర్థిక సలహాదారుగాను ఆర్థికవిధానాల రూపకర్తగాను నియమితులయ్యారు. 25ఏళ్లలో మొదటిసారి పొలిట్‌బ్యూరోలో మహిళలకు అవకాశం అనేదే కల్పించలేదు. శనివారంతో చైనా కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు పూర్తి అయ్యాయి. గతంలో పార్టీలో పవర్‌సెంటర్‌గా నిలిచిన హుజింటావో తరహాలోనే ఇపుడు జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడుగా నిలదొక్కుకోగలిగారు. మాజీ ప్రీమియర్ లీ ఖెcయాంగ్‌ను తప్పించడం ఆశ్చర్యం లనిపించింది. పొలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీలో నాలుగో ర్యాంకులో ఉన్న లీఖెcయాంగ్‌తోపాటు వాంగ్‌యాంగ్‌ను కూడా తప్పించారు. వీరిద్దరూ కూడా హుజింటావో అనుచరులుగా ముద్రపడిన సంగతి తెలిసిందే. వీరిద్దరి తొలగింపుతో చైనాలోని అత్యున్నతస్టాండింగ్‌కమిటీలో జిన్‌పింగ్ ఆయన అనుయాయులతో నింపేందుకు సులువయింది. పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో నియమితులయిన ఆరుగురు నాయకులు కూడా సుదీర్ఘకాలంగా జిన్‌పింగ్‌తో సత్సంబంధాలు, విధేయులుగా కొనసాగుతున్నవారేనని తెలుస్తోంది. లిఃయాంగ్‌ను రెండోర్యాంకులో ఉంచారు. లీఖెకియాంగ్‌స్థానంలో లీక్వియాంగ్‌ఋ ప్రధానిగా నియమించారు. గతంలో జెఝియాంగ్‌ప్రావిన్స్‌కు క్వియాంగ్ చీఫ్‌గా కూడా పనిచేసారు. అప్పుడే జిన్‌పింగ్‌తోమంచి సంబంధాలు ఏర్పరుచుకున్నారు.



## కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ సిఎం దీపావళి సంబరాలు

**భోపాల్ :**కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తన భార్యతో కలిసి దీపావళి వేడుక జరుపుకున్నారు. పండుగవేళ చిన్నారులను తన నివాసానికి పిలిపించుకొని వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తన చుట్టూ చేరి కేరింతలు కొడుతుంటే, చౌహాన్ దంపతులు వారితో కలిసి డ్యాన్స్ చేశారు. నా పిల్లలారా..మీరు నవ్వుతూ సంతోషంగా ఉండేందుకు నాకు వీలైన ప్రతిదీ చేస్తాను. మన బిజెపి ప్రభుత్వం చేస్తుంద్ది అంటూ చౌహాన్ ట్వీట్ చేశారు. చిన్నారులకు ఆయుష్ కిట్లను బహుమతిగా ఇచ్చారు. కరోనా మహమ్మారి వల్ల అనాథలుగా మారిన చిన్నారులను స్వయంగా ముఖ్యమంత్రే చొరవ తీసుకొని అక్కున చేర్చుకోవడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## కర్ణాటక డిప్యూటీ స్పీకర్ కన్నుమూత



**బెంగళూరు, అక్టోబరు 23:** కర్ణాటక అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ విశ్వనాథ్ మామని కన్నుమూసారు. బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విశ్వనాథ్ తుదిశ్వాస విడిచారు. ఎక్కువగా ఆనంద్ మామనిగా ఆయన పేరుపొందారు. 56 ఏళ్ల విశ్వానాథ్ కాలేయ సంబంధిత వ్యాధితో గడచిన కొంతకాలంగా బాధపడుతున్నారు. భౌతిక కాయాన్ని సౌందట్టినుంచి బెంగళూరుకు తరలించారు. సౌందట్టి తహసీల్దారుకార్యాలయంలో సందర్శకుల కోసం కొంతసేపు ఉంచారు. సౌందట్టికి సమీపంలోని యాదరావిరోడ్డులో ఉన్న కుటుంబ ఫామ్ హౌస్‌లో అంత్యక్రియలునిర్వహిస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి, ఇతర కేబినెట్‌సభ్యులు అంత్యక్రియలకు హాజరవుతారు. కడుపులో నొప్పి వస్తున్నదన్న బాధతో ఆయన్ను ఆగస్టులోనే ఆసుపత్రిలోచేర్పించారు. ఆగస్టు రెండోవారంలో ఆయన బెంగళూరునుంచి చెన్నైకు వచ్చారు. కాలేయ సమస్యలపై హెపటాలజిస్టు చికిత్సకోంసాయన చెన్నైకు వచ్చారు. నెలరోజుల క్రితమే ఆయన్ను బెంగళూరుకు తరలించారు. సౌందట్టి నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మామని బిజెపిలోశక్తివంతమైన నేత. ఆయన తండ్రి చంద్రశేఖర్ మల్లిఖార్జున్ మామని కూడా డిప్యూటి స్పీకర్‌గా 1990ల్లో పనిచేసారు. చంద్రశేఖర్‌కూడా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకపర్యాయం స్వతంత్రునిగా వచ్చారు. మరోమూడుసార్లు జనతాపరివార్ అభ్యర్థిగా గెలిచారు. ఆయన మేనమామ విశ్వనాథ్ కరిబసప్ప మామని కూడా స్వతంత్ర ఎమ్మెల్యేగా 2004లో గెలిచారు. ఆయన్ను రాజన్న మామనిగా పిలుస్తారు. శక్తివంతమైన లింగాయత్‌కుటుంబం నుంచి వచ్చిన మామని బెలగావికి 90 కిలోమీటర్లదూరంలోని సౌందట్టి పట్టణంనుంచి వచ్చారు. ఈ నియోజకవర్గం, పరస్‌గఢ్ అసెంబ్లీస్థానంనుంచి ఎనిమిదిసార్లు ఎన్నికయ్యారు. రెండేళ్లక్రితమే మామని తనను కేబినెట్‌లోకి పరిశీలించకపోవడంపై బహిరంగంగానే విమర్శించారు. డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైనతర్వాతఆయన కొంత శాంతించారు.

## థాకరే వర్గంనుంచి మరో నలుగురు షిండే క్యాంప్‌లోకి...!

### కేంద్రమంత్రి నారాయణ్‌రాణే సంచలన ప్రకటన



ముంబయి, అక్టోబరు 23: మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే వర్గంనుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు షిండే శివసేనవర్గంలోకి చేరిపోతారని కేంద్రమంత్రి నారాయణ్ రాణె శనివారంప్రకటించారు. అయితే ఆయన వారిపేర్లను వెల్లడించేందుకు తిరస్కరించారు. మొత్తం 56 మంది ఎమ్మెల్యేల్లో కేవలం ఆరులేదా ఏడుగురు మాత్రమే ఇక థాకరేతో ఉంటారని, వారుకూడా ఇపుడు దారి మారుస్తున్నారని అన్నారు. నలుగురుఎమ్మెల్యేలు తనతో టచ్‌లోనే ఉన్నారని, అయితే వారిపేర్లు చెప్పబోనని కేంద్ర మంత్రి ప్రకించి సంచలనం సృష్టించారు. రాణె కథనం ప్రకారం శివసేనచీఫ్ థాకరే రాజకీయం ఇకపైమాతోశ్రీకే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. ఇకపై శివసేనలో రెండువర్గాలు ఉండవని, ఒకే వర్గంగా మారిపోతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రోజ్‌గార్ మేళాలో పాల్గొనేందుకు ఆయన నగరానికి వచ్చారు. అంతేకాకుండాప్రధాని మోడీ చొరవ కారణంగానే కేంద్ర ప్రభుత్వంపరిధిలోని వివిధ శాఖలు పదిలక్షల ఉద్యోగాలను సత్వరప్రణాళిక తరహాలో వచ్చే ఏడాదిన్నరలో నియామకాలు జరిపేందుకు సన్నద్ధం అవుతున్నాయన్నారు.

# 'సర్దార్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్

హీరోకార్తీ, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లోప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించిన చిత్రం సర్దార్..రాశీఖన్నా,రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం అక్టోబర్ 21న విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. హీరోకార్తీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా చేశామన్నారు.




ఈ సినిమా కోసం ఒక వార్‌లా పనిచేశామన్నారు.ఇపుడుప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావటం అనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టానికి చక్కటి ఫలితం వచ్చిందన్నారు. మిత్రన్ ఈచిత్రాన్నికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించారని అన్నారు. యూనిట్‌లో అందరినీ సినిమాలో భాగం చేశారన్నారు. హీరోయిన్లు కూడ చాలా చక్కగానటించారన్నారు. సినిమా అనేది ఒక కల్చర్‌గా ఉన్న మన దేశంలో ఒక నటుడుగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అభిమానులతో కలిసి సర్దార్ చూడటానికి వెళ్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సుప్రియ, రజిషా విజయన్, దర్శకుడు పిఎస్ మిత్రన్,. రాకేందు మౌళి తదితరులు మాట్లాడారు.




## 'ఆదిపురుష్' స్పెషల్ పోస్టర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా ఆదిపురుష్ నుంచి స్పెషల్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. సీతమ్మను అపహరించిన రావణ సంహారం జరగాల్సిందేనని ప్రతిజ్ఞ చేసిన రాఘవుడు వానర సైన్యంతో కలిసి లంకపై దండెత్తిన అపూర్వ దృశ్యాన్ని గుర్తుచేసిందీ పోస్టర్.. ఈ పోస్టర్‌లో రాముడిగా పోత పోసినట్టు ప్రభాస్ కన్పించారు.. రణక్షేత్రం వైపు దృష్టి సారించే ఆ చూపులు , లక్ష్యం వైపు వడిగా పడే ఆ అడుగులు , శత్రువును చీల్చేందుకు సిద్ధమైన విల్లంబులతో రాముడు కార్యదీక్షను ప్రభాస్ తన ఆహార్యంలో అద్భుతంగా చూపించారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆదిపురుష్ నుంచి విడుదల చేసిన లుక్ అభిమా నులను అలరిస్తోంది.. అందరినీ ఆకట్టుకుంటున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఈచిత్రాన్ని పౌరాణిక గాథ రామాయణం నేపథ్యంతో దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు. టిసిరీస్, రెట్రోఫైల్స్ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ ప్రమోద్ నిర్మానంలో భాగమయ్యారు. కృతిసనోన్ సీతగా, సైఫ్ ఆలీఖాన్ రావణాసురుడు పాత్రల్లో కన్పించనున్నారు. ఐమాక్స్, త్రీడీ ఫార్మాట్‌లో వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# రాజమండ్రి రోజ్‌మిల్క్..టీజర్



ఈ మధ్యకాలంలో ఇలాంటి క్యూట్ టీజర్ చూడ లేదు.. యూత్‌ఫుల్‌గా, ఎంతో ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న సినిమాగా అన్పిస్తోంది. ఈచిత్రంలో తప్ప కుండా సమ్‌థింగ్ స్పెషల్ ఉంటుందని తెలుస్తోం దని అంటున్నారు. రాజమండ్రి రోజ్‌మిల్క్ టీజర్‌ను వీక్షించిన ప్రేక్షకులు జై జాస్తి, అవంతిక జంటగా నటిస్తున్న చిత్రమిది.. నాని బండ్రెడ్డి దర్శకుడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి ఇంట్రూప్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. డి.సురేష్‌బాబు ప్రదీప్ ఉప్పలపాటి నిర్మాతలు. ఈచిత్రం టీజర్ ను తాజాగా విడుదల చేశారు. దర్శకు డు మాట్లాడుతూ, టీజర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. కాలేజీ రోజుల్లో మరపురాని సంఘటనలను మధురానుభూతులను ఈ చిత్రం అందరికి జ్ఞప్తికి తెస్తుంద న్నారు. సినిమా చూసి ప్రతి ఒక్కరికీ మంచి సినిమా చూశామన్న అనుభూతి కలుగుతుందన్నారు..

## ప్రభాస్‌కు ప్రాజెక్టు.కె టీం బర్త్‌డే గ్రీటింగ్స్

రెబల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్టు కె కోసం వరల్డ్ వైడ్‌గా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. పాన్‌ఇండి యా స్టార్ ప్రభాస్ నటిస్తున్నారు.. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ప్రాజెక్టు కె మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ చేయి ఓ కవచంతో గాలిలోకి దూసుకెళుతు న్నట్టు కన్పిస్తోంది. దీనిపై 'హీరోలు పుట్టరు ఎదగుతారు) అని రాసి ఉంది.



ఈచిత్రంలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకొనే నటిస్తోంది.. వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈచిత్రానికి అశ్వినీదత్ నిర్మాత.

# ఇండిన్ పనోరమా కోసం ఎపిక్ సాగా 'ఖుదీరామ్ బోస్' ఎంపిక

### వచ్చే నెల 20-28 వరకు గోవాలో 53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శన



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమర యోధుడు ఖుదీరామ్ బోస్ తను 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్రకేసులో బ్రిటీస్ రాజ్ చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణ శిక్ష విధించబడ్డారు.. ఈ కేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించి విద్యార్థులకు బాగా తెలుసు.. ఖుదీరామ్ బోస్‌పై తీస్తున్న పాన్‌ఇండియా బయోపిక్ అత్యంత ఆశాజనకమైన చిత్రాల్లో ఒకటి.. ఇంటర్నేషనల్‌ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 53వ ఎడిషన్‌లో ప్రదర్శించటానికి తెలుగుచిత్రం ఖుదీరామ్ బోస్‌ఎంపికకైనట్టు నూతన నిర్మాత రజిత విజయ్ జాగర్లమూడి , దర్శకుడు విజయ్ జాగర్లమూడి బివిఎస్ రాజు తెలిపారు.. ఈచిత్రం ఆసియాలో జరిగే అతిపెద్ద ఫిలిం ఫెస్టివల్‌లో ఒకటిగా ఇండియా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఇండియన్ పనోరమా ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ) ఇవాళ 25 ఫీచర్‌ఫిల్మ్‌లు, 20 నాన్ ఫీచర్‌ఫిల్మ్‌ను ఎంపిక చేసి ప్రకటించింది. ఇందులోని ఫీచర్‌ఫిల్మ్ విభాగంలో ఖుదీరామ్ బోస్ ఎంపిక చేయబడింది.. ఎంపిక చేసిన చిత్రాలు ఈఏడాది నవంబర్ 20 నుంచి 28 వరకు గోవాలో జరిగే ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తున్నారు. కాగా ఈచిత్రం జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఓబెరాయ్, అకుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీ విశ్వనాద్ నటిస్తున్నారు. విజయ్ జాగర్లమూడి, డివిఎస్ రాజుల దర్శకత్వంలో రజిత విజయ్ జాగర్లమూడి నిర్మించారు. తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతోంది.. ఈచిత్రం శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఇందులోరాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

## 'ఇఫీలో ఇండియన్ పనోరమాకు ఎంపికైన 'కిడ'




ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ)లో ఇండియన్ పనోరమకు సుప్రసిద్ధ తెలుగు నిర్మాణ సంస్థ స్రవంతి మూవీస్‌న అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తమిళ సినిమా కిడ ఎంపికైం ది.. కిడలో పూరామన్,, కాళీ వెంకట్ తదతరుల ప్రధానపాత్రల్లో నటించారు. ఓ తాత, మనుమడు , మేక పిల్ల చుట్టూ కథ



తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది. తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంపట్ల ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈసందర్భం గా ఆయన మాట్లాడారు. ఆర్‌ఏ వెంకట్ ఈ కిడ కథ చెప్పినపుడు ఇందులో విషయం ఉందని అర్థమైందన్నారు.అందరికీ కనెక్ట్ అవుతుందని వెంటనే ఓకే చేశానని అన్నారు. ఇది పేరుకు తమిళ చిత్రమే అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సినిమాయూనివర్సల్ అయ్యిందన్నారు. భాషలకు అతీతంగా సినిమాలనుప్రేక్షకులు ఆదరిస్తున్నారని అన్నారు. ఏ భాషలో ఇనిమా తీసినా సరే అన్ని భాషల ప్రేక్షకులకు చేరువ అవుతుందనే ఉద్దేశ్యం తో తమిళంలోతీశామన్నారు.. మూడున్నర దశాబ్దాల మా స్రవంతి మూవీస్ ప్రయాణంలో తొలి తమిళ చిత్రమన్నరు. తమిళనాడులోని మధురై జిల్లాలో కంబూర్ అనే కుగ్రామంలో కిడ చిత్రీకరించినట్టు తెలిపారు. దీపావళి అనేది అందరికీ పెద్ద పండుగ అని , ముఖ్యంగా తమిళ ప్రజలకు, అక్కడి చిన్నారులకు దీపావళి ఇంకా పెద్ద పండుగ అన్నారు. మనువడి కోసం ఓ తాతయ్య తనకు తానే ఓ ఛాలెంజ్ విసురుకుంటాడని, ఆ ఛాలెంజ్ ఏమిటన్నది సినిమాలోచూడాలన్నారు. అంతా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తమిళంలో జైభీమ్‌తపాటు కిడ ఎంపిక చేయటం మరింత ఆనందంగా ఉందన్నారు.పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, అన్ని భాషల్లో విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# ఓరి దేవుడా ..అందరినీ మెప్పిస్తోంది: హీరో విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్, ఆశా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం ఓరి దేవుడా.. పివిపి బ్యానర్‌పై ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్‌మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కించారు. స్టార్‌హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో నటించారు. ఈసినిమాను దీపావళి కానుకగా విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు..



హీరో విశ్వక్‌సేన్, హీరోయిన్లు, దర్శకుడు అశ్వత్‌మారిముత్తు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వంశీ కాక తదితరులు పాల్గొన్నారు.విశ్వక్‌సేన్‌మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులను టచ్‌చేస్తుందన్నారు. ఫ్యామిలీతో కలిసి సినిమానుచూసి ఎంజాయ్ చేయవచ్చని అన్నారు. ఫెస్టివల్ మూవీ అన్నారు. వెంకటేష్‌గారు మాతో పాటు ఉన్నారన్నారు.. ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు. మంచి ఎంటర్‌టైనింగ్ మూవీ అన్నారు. టీంఅందరం ఫ్యామిలీలా కలిసి ట్రావెల్ చేశామన్నారు.. మళ్లీ అందరం కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు. పివిపి గారికి థాంక్స్ అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్వత్ మారిముత్తు, ఆశాభట్, మిథిలా పాల్కర్, మ్యూజిక్ డైరెక్టర్ లియోన్, నటుడు వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రసంగించారు.




# 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' రిలీజ్ డేట్

సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా, మేర్లపాక గాంధీ అముక్త క్రియేషన్స్, నిహారిక ఎంటర్ టైన్‌మెంట్స్ మూవీ లైక్‌షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. ఈసందర్భగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు మేర్లపాక గాంధీ సంతోష్ శోభన్ కాంబినేషన్‌లో ఈచిత్రం రిలీజ్ కాబోతోంది.. వెంకట్ బోయినపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్



నిర్మిస్తోంది.. ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. సంతోష్ శోభన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ ను ఈనెల 25న ప్రభాస్‌గారి చేతుల మీదుగా విడుదల చేస్తున్నామన్నారు. మేర్లపాక ఇచ్చి కథతో ఏక్‌మినీ కథ చేశానని అన్నారు. అది చాలా బాగా విజయం సాధించిందన్నారు. ఇపుడు మళ్లీ ఆయన దర్శకత్వంలో నటించటం ఆనందంగా ఉందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. దర్శకుడు మేర్లపాక మాట్లాడుతూ, ఈచిత్రం ఒక ఫన్‌రైడ్ వంటిదన్నారు. మంచి అడ్వంచరస్, థ్రిల్ ట్రిప్‌లా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని ఎక్కడ రాజీపడకుండా నిర్మాత వెంకట్ బోయినపల్లి నిర్మించారన్నారు. చిత్రంలో సెకండ్ లీడ్‌గా చాలా కీలకమైన పాత్ర ఉందన్నారు. అది బ్రహ్మాజీగారు చేశారన్నారు. కార్యక్రమంలో ఫరియా అబ్దుల్లా, మాట్లాడుతూ, ఇది తనకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరి స్తారనే నమ్మకం ఉందన్నారు. నిర్మాత వెంకట్ బోయినపల్లి, బ్రహ్మాజీ తదితరులు మాట్లాడారు.

# తెలుగు తెరపై వినూత్న ప్రయోగం 'రుద్రప్ప'



మంచి కంటెంట్‌కు ప్రేక్షకులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణం లో రుద్రప్ప టీజర్ ఎంతో కొత్తదనంతో ప్రేక్షకులను ఆకట్టుకుం టోంది..ఎస్‌ఎల్‌ఎల్ ప్రొడక్షన్ సమర్పణలో హేమంత్ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం రుద్రప్ప..మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని అయిన యువనటుడు రమేష్ ఈచిత్రంతోహీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి డిపిఒ , ఆర్ట్ డైరెక్టర్‌గా సుధీర్.పిఆర్ వ్యవహరిస్తున్నారు.. సంగీతం భరత్ అందిస్తున్నారు పూర్తి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫ్యామిలీ డ్రామాతో పాటు ఎమోషన్ సెంటిమెంట్ మూవీగా తెరకెక్కుతున్న రుద్రప్ప ఒక వైవిధ్యమైన కథాంశంతో ప్రయోగా త్మక చిత్రంగా తెరకెక్కుతోంది. కొన్ని వారాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది..

## శియా గౌతమ్ 'మరో మహాభారతం'



ఎస్‌ఎస్ క్రియేషన్స్ నిర్మాణంలో ఎంఎస్‌రెడ్డి సమర్పణలో జగదీష్ దూగాన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం మరో మహాభారతం.. శియా గౌతమ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. హీరో ఆకాష్ పూరి ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిక్లాప్ ఇచ్చారు. మణిశర్మ సంగీతం అందిస్తు న్నారు. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోప్రారంభం కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు జగదీష్ దూగాన మాట్లాడారు. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతోందన్నారు. ఈమూవీ అన్నివర్గాల ప్రేక్షకులకు రీచ్ అవుతుందన్నారు. శియా గౌతమ్, ఈ కథకు కరెక్ట్‌గా సెట్ అవుతారని ఆమెను తీసుకోవటం జరిగిందన్నారు కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# 'ప్రిన్స్'కు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన: అనుదీప్ కెవి



స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన చిత్రం ప్రిన్స్.. శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటించింది. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్భంగా దర్శకుడు అనుదీప్ కెవి మీడియాతో మాట్లాడారు.

**ప్రిన్స్‌కు ఎలాంటి స్పందన వస్తోంది?**

అన్నిచోట్ల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.. తమిళంలో కూడ మంచి స్పందన వస్తోంది.. రెండో రోజు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ పెరుగుతున్నారు. తెలుగులో మేం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తోంది.

**సెటైరికల్ కామెడీ మీ బలం కదా.. వేరే జోనర్ సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

నాకు బాలచందర్‌గారి సినిమాలు అంటే ఇష్టం. ఆయన తరహాలో ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని ఉంది.

**ప్రిన్స్ తెలుగుకి సరిపడే కథ కదా.. తమిళ్‌లో చేయటానికి కారణం?**

ఒక కోస్టల్ ఏరియాలో జరిగే కథ ఇది. దానికి తగిన వాతావరణం క్రియేట్ చేశాం.. తెలుగు వెర్షన్ మేం ఊహించినదానికంటే కంటే గొప్ప ఆదరణ లభించింది.. తెలుగు నటీనటులను తీసుకుని బైలింగ్వల్‌గా చేయాలని అనుకున్నాం.. అయితేచాలా మార్పులు వస్తాయి. సమయం పడుతుంది.. అలాగే పెద్ద హీరోల సినిమాకు రిలీజ్ సమయం ఒక సవాల్‌గా ఉంటుంది.

**ప్రిన్స్‌కు స్ఫూర్తి ఏంటి?**

ప్రస్తుత పరిస్థితుల్లో దేశభక్తి కంటే మానవత్వం గొప్పదనే ఆలోచననే ప్రిన్స్ కథకు స్ఫూర్తి. దీన్ని వినోదాత్మకంగా చెప్పాలని అనుకున్నాం. ఇందులో వార్ సీన్ అన్ రియల్ ఇంజన్.. వర్చువల్ రియాలిటీలో అనే కొత్త టెక్నాలజీలో చేశాం..

**బ్రిటీష్ అమ్మాయిగా మరియాను తీసుకోవటానికి కారణం?**

జెస్సికా పాత్ర కోసం చాలా వెదికాం.. మారియా చాల బాగా ఆడిషన్స్ ఇచ్చింది.. ఆడిషన్స్ తర్వాత జెస్సికా పాత్రకు మరియా పర్ఫెక్ట్ అన్పించింది.. భాష విషయంలో కొంచెం ఇబ్బంది ఉండేది.. సీన్‌ఫేపర్‌ను రెండు రోజులు ముందుగానే ఇచ్చేవాళ్లం.

**సత్యరాజ్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

సత్యరాజ్‌గారితోపనిచేయటం వండర్‌ఫుల్‌ఎక్స్‌పీరియన్స్. షూటింగ్ చివరి రోజు ఆయన్ని చాలా మిసన అయ్యాను. తన పాత్రనిచాలా అద్భుతంగా చేశారు.

**దీపావళి సినిమాల పోటీ ప్రిన్స్‌పై ఎలాంటి ప్రభావం చూపాయి?**

నాలుగు సినిమాలు వచ్చినపుడు ప్రభావం ఉంటుంది.. అయితే దేనికదే ప్రత్యేకం.. ప్రిన్స్ హిలేరియస్ ఎంటర్‌టైనర్. పండక్కి సరైన సినిమా..

**ప్రిన్స్ నిర్మాతలు గురించి?**

డి.సురేష్‌బాబు, సునీల్‌నారంగ్‌గారు చాలా స్వేచ్ఛ ఇచ్చారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమా చేయమని ప్రోత్సహించారు.

**కామెడీ సినిమాలు చేయటానికి మీకు స్ఫూర్తి?**

చార్లీ చాప్లిన్, జంధ్యాల , రాజ్‌కుమార్ సంతోష్ ఇలా చాలా మంది ఉన్నారు.. ప్రేక్షకులకు వినోదంతో మంచి ఎనర్జీ ఇవ్వాలని ఉంటుంది. సాహిత్యం , ఫిలాసఫీ ఎక్కువగా చదువుతాను. ఓషో, జిడ్డు కృష్ణమూర్తి, రంగనాయకమ్మ ప్రభావం ఉంటుంది.

**నటనపై ఆసక్తి ఉందా?**

లేదు.. నాగ్‌అశ్విన్ అడగటం వల్ల జాతిరత్నాలు చిత్రంలో కన్పించా. ఇందులో కూడ చివర్లో కన్పించాల్సి వచ్చింది,ప్రిన్స్‌లో కూడ శివకార్తికేయన్ అడగటం వల్ల తప్పలేదు.. ఇకపై సినిమాల్లో కన్పించాలని లేదు.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

కథలు ఉన్నాయి.. 15 రోజుల్లోచెబుతాను.. హిందీలో కూడ ఒక సినిమా చేయాలని ఉంది. హీరో రామ్ గారికి ఒక కథ చెప్పాలి.

24-10Pg6exHMNWJQE:Layout 1 10/24/22 11:41 PM Page 1



## 30యేళ్ల పరిపాలనా తీరు, మూడేళ్ల అభివృద్ధిపై ప్రజాభిప్రాయం

### మీట్‌ది ప్రెస్‌లో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 సంవత్సరాల పాటు ఒకే కుటుంబం ఒకే పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించింది. ఆ పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అలాగే మూడేళ్ళ పరిపాలనలో వైకాపా సారధ్యంలో చేపట్టిన పురోభివృద్ధికి సంబంధించి జనంతీర్పును'కోరనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఆదివారం ఇక్కడి పంచాయతీరాజ్ అతిధి గృహంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన 'మీట్‌ది ప్రెస్ కార్యక్రమాలకు ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలకు సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ప్రజలకు స్వచ్ఛమైన నీతివంతమైన పరిపాలన అందించుటకు తాను పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రసాదాలు తీసుకున్నా అతిధులకు కండువాలు కప్పినా తానుసొంతంగా చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నేడు చోటు చేసుకున్న రాజకీయ వేడి గురించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ నాయకుడు జనం నుంచి వస్తారన్నారు. ఇక పొత్తులు ఎత్తులు అనేది బలం లేని పార్టీలు,నాయకుల తీరు అని వివ రించారు. జగన్‌ను జనం సిఎం చేసారు. రాజకీయాల్లో బలం ఉండేవారు,జనం మద్దతు ఉన్న వారు ఎప్పుడూ ఒంటరిగానే ఉంటారని వివరించారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గం అభివృద్ధి దేవాలయం అభివృద్ధి రెండు కళ్ళు అన్నారు. ఇక దేవాలయం, మున్సిపాలిటి సమన్వయంతో పని చేయాల్సి ఉంద న్నారు. తాను గెలిచిన మూడేళ్ళలో ఒక సంవత్సరం అవగాహనకు సరిపోయింది. 30సంవత్సరాలు పరిపాలించిన వారు స్వర్ణముఖి నదిలో మురుగునీరు నిండితే ఎందుకు బాగుచేయలేదు? నదిలో పిచ్చిమొ క్కలు మానులైనా ఎందుకు తొలగించలేదు. తాను వచ్చిన తరువాత రూ.18కోట్లతో 21కిలో మీటర్ల కైలాసగిరి పర్వత పంక్తుల్లో సిమెంటు రోడ్డు, కైలాస గిరుల్లోని పదితీర్థాలకు, ఆలయాలకు ప్రాధాన్యత. అలాగే గతంలో పూదోటనుంచి ఆలయానికి పువ్వులు పండించి అందించేవారు. అయితే ఇక్కడ పూదోటతో పాటు, తులసివనం పెంచటానికి ప్రయత్నిస్తుంటే ఆలయంలో రికార్డులే మాయం. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాబోవు పది సంవత్సరాల్లో రోజుకు కనీసం లక్షమంది భక్తులు వచ్చేందుకు సరిపడ్డ బస సదుపాయం కల్పిస్తామన్నారు.

## అమరావతి రైతులపై అధికారపార్టీ దౌర్జన్యాలు అమానుషం

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ



**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** అమ రావతి నుండి అరసవెల్లికి మహా పాద యాత్ర చేపట్టిన రాజధాని రైతులపై అధికారపార్టీ దౌర్జన్యాలు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా, అన్యాయంగా ఉన్నాయని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటే ఇదేనా అంటూ ఎద్దేవాచేశారు. రాజధాని కోసం భూములను త్యాగంచేసిన రైతుల పాదయాత్రను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని, రాజకీయాల కోసం సిఎం జగన్మోహనరెడ్డి ఇంతలా దిగజారిపోవటం సిగ్గుచేటని అన్నారు. ప్రాంతీయ ముసుగుతో రౌడీలను ఉసిగొల్పి రైతులపై దాడులు చేయించటం, పోలీసుల తో పాదయాత్రను అడ్డుకోవటం ఆపార్టీకి రోజులు దగ్గరపడ్డాయనే సంకేతాలను ఇస్తున్నాయన్నారు.

**బ్రాండెడ్ విత్తనాల పేరుతో మోసం:** జగ్గయ్యపేట ప్రాంతంలో బ్రాండెడ్ విత్తనాల పేరుతో రైతులను మోసగించిన దుకాణాలను వెంటనే సీజ్‌చెయ్యాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోతే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని విమర్శించారు. అందరికి అన్నంపెట్టే రైతుకు విత్తనాల నుండి పంటకు గిట్టుబాటు ధర లభించే కాలంలో అన్నీ సమస్యలేనని, ప్రభుత్వ అసమర్ధత వల్లనే రైతు ఆత్మహత్యలు కూడా పెరిగిపోతున్నాయని ఆరోపించారు. రైతుల పక్షాన పోరాటాన్ని పార్టీలకు అతీతంగా పోరాడుతామని హెచ్చరించారు.



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో రెండువేల చెట్లను నాటేందుకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వవిప్ ఉదయభాను సతీమణి విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## జగ్గయ్యపేటలో రెండువేల చెట్లను నాటేందుకు శ్రీకారం

### పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రెండువేల చెట్లను నాటేందుకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో అధికారపార్టీ నాయకులు ఆదివారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సూచనలతో పట్టణ ప్రధాన వీధులకు ఇరుపక్కగా చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను ముఖ్యఅతిధిగా పాల్గొని చెట్టునాటే కార్యక్రమాన్ని పట్టణంలోని పాతపేటగట్టు వద్ద ప్రధాన రహదారికి ఇరుపక్కల మొక్కలునాటి ప్రారంభించారు, ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ఆలోచనలు ఎప్పుడూ పట్టణాభివృద్ధివైపే ఉంటాయని, ప్రతి ఒక్కరూ తమ ఇండ్లముందు మొక్కలునాటి అవి ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణం అంతటా చెట్లను నాటించే కార్యక్రమాన్ని ఒక యజ ్ఞంలా చేపట్టిపూర్తిచేస్తామన్నారు. చెట్లకు అవసరమైన నీటిని మున్సిపాల్టీ ద్వారా ప్రతి రోజూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ హాఫీజున్నీసా, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి, పట్టణాధ్యక్షులు ఏ శ్రీకాంత్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, ఎస్‌టి విభాగాధ్యక్షులు లాహోరి బద్దునాయక్, కార్మిక విభాగాధ్యక్షులు గోగుల వెంకయ్య, వాణిజ్య విభాగాధ్యక్షులు చారుగుండ్ల కొండ, వైఎస్‌ఆర్‌సిపినాయకులు పఠాన్‌ఫిరోజ్‌ఖాన్, దువ్వల రామకృష్ణ, కాశీ కిషోర్, తిరుమలరావు, బాష, సైదా, కాసర్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**బాణాసంచా దుకాణాలను తనిఖీచేసిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర**

పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన బాణాసంచా దుకాణాలను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆదివారం తనిఖీచేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు విధిగా పాటించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫైర్ అధికారి మురళి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం

### దీపావళి సందర్భంగా ఏకాంతంగా ధనలక్ష్మి పూజ, సాయంత్రం ఆలయం మూసివేత





ఇఓకు గాజుల దండలు అందజేస్తున్న దాతలు,ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు దంపతులకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న అధికారులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ మహాలక్ష్మి యాగాన్ని వేదోక్తంగా పండితులు నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ డి భ్రమరాంబ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను ఆదివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు దుర్గమ్మ దర్శనానంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలను వారికి అందించారు.

**దుర్గమ్మకు గాజుల హారం:** ఈనెల 27న జరగబోయే గాజుల అలంకరణ సందర్భంగా దుర్గమ్మకు గాజులతో రూపొందించిన హారము, పూలజడ, 2పెద్ద దండలు, అష్టలక్ష్మి అమ్మవారికి చిన్న దంతలను విజయవాడకు చెందిన శ్రీ కనకదుర్గ లలితా పారాయణ బృందం వారు అందజేశారు.

**ఒక లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయానికి విజయవాడకు చెందిన గాజుల రమేష్ రు.1లక్షను ఆలయ అధికారులకు ఆదివారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ దర్శనానంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలను వారికి అందించారు.

**గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత**

ఈనెల 24న దుర్గమ్మ ఆలయంలో దీపావళి అమావాస్య సందర్భంగా సాయంత్రం 5గంటలకు దేవస్థానం తరపున శ్రీ ధనలక్ష్మి పూజలను ఏకాంతంగా నిర్వహి స్తామని, భక్తులకు అనుమతి లేదని ఆలయ ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. సోమవారం సాయంత్రం పంచహారతుల అనంతరం సాయంత్రం 7 గంటలకు దీపావళి సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తామని ఇఓ వెల్లడించారు. ఈనెల 25న యాధావిధిగా భక్తు లను దర్శనానికి అనుమతిస్తాన్నారు. మంగళవారం ఆలయ సంప్రోక్షణ.

# వివాదాస్పదంగా చినవెంకన్న దేవస్థాన డైరీ

## వికనస మహర్షిని విస్మరించారంటున్న పండితులు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత చిన్న వెంకన్నగా ప్రసిద్ధి చెందిన ద్వారకాతిరుమల దేవస్థానాన్ని ఇటీవల వరుస వివాదాలు వెన్నాడుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం ఒక భక్తుడు పాదరక్షలతో స్వామి రథంపై ఎక్కి తిరగడమే కాకుండా స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసే పీఠంపై కూర్చోవడం తీవ్ర విమర్శలకు దారితీసి భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. తదనంతరం మూడు రోజుల క్రితం ద్వారకాతిరుమల ప్రసాదాల విక్రయ కౌంటర్‌లో ఏకంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రసాదాలు విక్రయాలు జరపడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వాస్తవానికి ఈ ప్రసాదాల విక్రయ కౌంటర్‌లో సొమ్ములు తీసుకుని టోకెట్లు అందించే కౌంటర్ వద్ద తప్పనిసరిగా దేవస్థానం శాశ్వత సిబ్బంది వుండాల్సి వుండగా ఇక్కడ అందుకు విరుద్ధంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సొమ్ములు తీసుకుని లడ్డూలు విక్రయించాడు. ఈ వివాదాలు ఇంకా మరువక ముందే తాజాగా ప్రస్తుతం ద్వారకాతిరుమల దేవస్థానం ప్రచురించిన డైరీ తీవ్ర వివాదాలకు దారితీసింది. ఈ డైరీ ఆవిష్కరణలో ఆలయ అధికారులు వైఖానస ఆగమ శాస్త్ర మూల పురుషుడైన వికనస మహర్షిని విస్మరించి రామానుజ ఫోటోను ముద్రించడాన్ని వేద పండితులు సైతం తప్పుపట్టడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారులు తీరుపై నిన్న మొన్నటి వరకు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేయగా ప్రస్తుతం జరిగిన డైరీ విడుదలతో వేద పండితులు సైతం దేవస్థాన అధికారులను తప్పుపడుతూ ఒక వాయిస్ మెసేజ్ సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తుంది. ద్వారకాతిరుమల దేవస్థానంలో ఆది నుండి స్వామివారి నిత్య కైంకర్యాలు, కళ్యాణోత్సవాలు, ఊరేగింపులు, ఇతరత్రా అన్ని కార్యక్రమాలు వైఖానస ఆగమ శాస్త్ర యుక్తంగా అర్చకులు నిర్వహిస్తారు. ఎందుకంటే ఈ ఆలయాన్ని వైఖానస ఆగమం ప్రకారమే నిర్మించారనే చారిత్రక ఆధారాలు ఎన్నో వున్నాయి. అయితే ఇటీవల



ద్వారకాతిరుమల దేవస్థానం ఆవిష్కరించిన రామానుజ ఫోటోతో వున్న 2023-డైరీ

2023వ సంవత్సరానికి దేవస్థానం డైరీలో రామానుజాచార్యుల ఫోటో ముద్రించి దాని క్రింద స్వామి ఫోటోలు ముద్రించడం వివాదాస్పదమైంది. వైఖానస ఆగమ శాస్త్రాన్ని తెలిపిన వికనస మహర్షి ఫోటో వేయకుండా రామానుజుల ఫోటో మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేమిటని పండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామానుజాచారి పాంచరాత్రం ఆగమ శాస్త్రానికి మూల పురుషుడు. అందుకే యాదగిరిగుట్ట, సింహాచలం, శ్రీరంగం మరికొన్ని ఆలయాల్లో పాంచరాత్రం ఆగమయుక్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, అయితే పెద్ద తిరుపతి, ద్వారకాతిరుమల చిన్న వెంకన్న మరికొన్ని ఆలయాల్లో వైఖానస శాస్త్ర ప్రకారమే నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయని పలువురు పండితులు అంటున్నారు. ఈ తరుణంలో ద్వారకాతిరుమల దేవస్థానం విడుదల చేసిన డైరీలో వికనస మహర్షి ఫోటో కూడా ముద్రించి వుంటే బాగుండేదని, ఆగమ శాస్త్రానికి మూలపురుషుడైన ఆయనను లేక్కలేని తనంతో విస్మరించడం సరైందికాదని అధికారుల తీరును పలువురు పండితులు తప్పుబడుతున్నారు. తమ ఆవేదనను వాయిస్ మెసేజ్ రూపంలో వైఖానస పండితుల వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. చరిత్రలను మార్చే విధంగా ఆలయ అధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంత వరకు సబబని పండితులు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన ఆలయాలకు సంబంధించి ముఖ్యమైన డైరీలు, క్యాలెండర్లు, ఇతరత్రా ప్రచార ముద్రణలు ప్రచురించే సమయంలో ఆలయానికి చెందిన అర్చకుల సలహాలు పరిగణలోకి తీసుకోవడం లేదనే ప్రచారం జోరుగానే సాగుతుంది. ఇప్పటికైనా చిన్న వెంకన్న ఆలయంలో చోటు చేసుకుంటున్న వరుస వివాదాలకు పుల్‌స్టాప్ పెట్టే విధంగా పటిష్ట చర్యలు చేపట్టి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా వుంది.

**దేవస్థాన డైరీ వ్యవహారం ఆరాతీస్తా : దేవస్థానం ఇఓ:** ద్వారకాతిరుమల దేవస్థానం విడుదల చేసిన 2023 డైరీలో రామానుజ ఫోటో ముద్రరణపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న వ్యతిరేకత తన దృష్టికి రాలేదని ద్వారకాతిరుమల దేవస్థానం ఇఓ వేంద్ర త్రినాధరావు 'ప్రభాతవార్త ప్రతినిధి'కి వివరణ ఇచ్చారు. ద్వారకాతిరుమల దేవస్థానంలో ఆగమ శాస్త్రం ప్రకారమే నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయన్నారు. అయితే డైరీ విషయంలో చోటు చేసుకున్న వ్యవహారం తన దృష్టికి రాలేదన్నారు. ఈ విషయంపై ఆలయ అధికారులను, అర్చకులను సమావేశ పరిచి జరిగిన విషయాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటానని త్రినాధరావు స్పష్టం చేశారు.

# ఎంతటివారినైనా వదిలేది లేదు..

## పౌరసరఫరాలసంస్థ కుంభకోణంపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 23 ప్రభాతవార్త:** జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయం వేదికగా జరిగిన కుంభకోణంలో సంబంధం వున్న ఎంతవారినైనా.. ఎంత స్థాయిలో వున్న అధికారులైనా వదిలేది లేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా సాగునీటి సలహామండలి సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల ప్రతినిధులు బెజవాడ గోవిందరెడ్డి, చిరసాటి కోటిరెడ్డిలు పౌరసరఫరాలసంస్థలో జరిగిన నిధుల మళ్లింపు విషయాన్ని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం తోలిన రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు..రవాణాఛార్జీలు.. గోడవున్ల అద్దెలు..హమాలీల కూలీలు.తదితర రూ. 30 కోట్ల రూపాయలు పక్కదారి పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ వారు ఇందులో ఐఏఎస్ అధికారుల పాత్ర కూడా వున్న నేపధ్యంలో సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వరుసగా ఆడిట్‌లు జరుగుతున్నా ఇంతపెద్ద మొత్తంలో నిధులు ఎలా పక్కదారి పట్టాయో చెప్పాలని వారు ప్రశ్నించగా మంత్రి కాకాణి ఇందుకు స్పందిస్తూ విచారణాధికారి అయిన జేసీ రోణంకి కూర్మనాధ్‌ను ఈ విషయమై చెప్పాలంటూ సూచించారు. సమావేశంలో పాల్గొన్న జేసీ గతంలో ఆడిట్ జరిగినా క్యాష్‌బుక్‌కు-బ్యాంక్ స్టేట్‌మెంట్లకు సరిపోతుండడంతో ఎటువంటి అనుమానం రాలేదన్నారు. తాజాగా జరిగిన ఆడిట్‌లో ఒక్క ఓచర్ లభించడంతో నిధుల మళ్లించిన విషయం బయటపడిందన్నారు. ఈ నేపధ్యంలో బ్యాంక్ రికార్డులున్న 2007 నుండి జరిగిన లావాదేవీలపై విచారణ జరుపుతున్నామన్న రోణంకి కూర్మనాధ్ అంతకుముందు జరిగిన లావాదేవీలపై విచారణ జరిపేందుకు అప్పటి బ్యాంక్ రికార్డుల కోసం బ్యాంక్‌లకు సంబందించిన ఉన్నతాధికారులను సంప్రతిస్తున్నామన్నారు. పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ అకౌంట్‌లో పడ్డ నగదు ఎక్కడెక్కడికి వెళ్లిందన్నది విచారణ జరుపుతున్నామన్న ఆయన రెండు మూడు రోజుల్లోనే పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో రెండుసార్లు అగ్నిప్రమాదాలు జరగడం..తాజాగా భారీగా నిదులు పక్కదారిపట్టడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై జేసీ విచారణ జరుపుతున్నారన్న మంత్రి జరిగిన కుంభకోణంలో ఎంతటివారున్నా..ఎంతస్థాయి అధికారులున్నా ఎవరినీ వదిలేది లేదన్నారు.

# అమరావతిలో పచ్చగద్దల భూ అక్రమాలు

## 4వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం : ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** అమరావతిలోని కోర్ క్యాపిటల్‌గా ప్రకటించిన ప్రాంతంలో ఎల్లో గ్యాంగ్ 964.88 ఎకరాల అసైన్డ్ భూములను కాజేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. 2014 వరకూ అసైన్డ్ భూములు ఎవరి పేరుతో ఉన్నాయి. 2016లో భూ సమీకరణ కింద అసైన్డ్ భూములిచ్చినట్టు సీఆర్డీఏ రికార్డుల్లో పేర్కొన్న పేర్లు ఏమిటి.. అనే విషయంపై అధికారులు దర్యాప్తులో పచ్చ గద్దల బండారం మొత్తం బయటపడిందని అన్నారు. భూ సమీకరణకు అవతల వేలాది ఎకరాలు కొనుగోలు చేశారని, బెదిరించి అడుగుల భూములు కారుచౌకగా సొంతం చేసుకున్నారని అన్నారు. రికార్డుల్లో హక్కుదారులొకరు. ఒప్పందం చేసుకున్నది



మరొకరని అన్నారు. రెవన్యూ రికార్డులకు విరుద్ధంగా సీఆర్డీఏ రికార్డులు ఉన్నట్టు గుర్తించడం జరిగిందని అన్నారు. ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ కోసమే మూడు రాజధానులపై పచ్చ బ్యాచ్ విషం చిమ్ముతోందని అన్నారు. కరోనా కొత్త వేరియంట్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం కోవిడ్ కొత్త వేవ్‌లో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్ బిబి కారణంగా కొన్ని దేశాల్లో కోవిడ్ వ్యాధి వ్యాపించి ఉండవచ్చని అన్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆరోగ్యంగా, జాగ్రత్తగా ఉండాలని, సంతోషంగా పండుగ చేసుకోవాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ ఆత్మరక్షణ క్రీడ కర్రసామును అధికారిక క్రీడగా గుర్తించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు విజయసాయిరెడ్డి కోరారు. కర్రసాము క్రమక్రమంగా దక్షిణ భారతదేశం అంతటా ప్రాచుర్యం పొందుతుందని దీనిని అధికారిక క్రీడగా గుర్తించడం ద్వారా ఇందులో ప్రావీణ్యం పొందిన ఎందరో క్రీడాకారులకు మేలుచేసినట్లవుతుందని అన్నారు.

# 5 విజయాలు

≫ తరహా రాకెట్‌ను మూడు నెలల్లో నిర్మించి యూకేకి చెందిన వన్‌వెబ్‌కు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఇదే షార్ కేంద్రంలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తామని తెలిపారు. చంద్రయాన్3కి, గగన్‌యాన్ ప్రయోగాలకు కూడా మన క్రయోజనిక్ ఇంజన్లు అమర్చిన మార్క్3 తరహా రాకెట్లను ప్రయోగిస్తామన్నారు. రాబోయే ప్రయోగానికి ఎల్‌వీఎం3 ఎం3గా నామకరణం చేసినట్లు చెప్పారు. శ్రీహరికోటతో పాటు సమాంతరంగా మరో లాంచింగ్ స్టేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారని తమిళనాడుకు చెందిన మీడియా వారు ఆసక్తిగా ప్రశ్నలు వేశారు. దీనికి ఛైర్మన్ సంయమనంతో సమాధానమిస్తూ ప్రస్తుతం శ్రీహరికోటను ఇంత బాగా అభివృద్ధి పరచడానికి ఎంతో సమయం పట్టిందని, కొత్త లాంచింగ్ స్టేషన్ కోసం స్థలాన్వేషణ పూర్తి చేశామని, మరో రెండేళ్లకు గాని ఆ పనులు పూర్తి చేయలేమన్నారు.

**5జీ సేవలు మరింత చేరువలో**

దేశంలో 5జీ సేవల విస్తరణకు ప్రస్తుతం ప్రయోగించిన ఉపగ్రహాల వల్ల ఎంతమాత్రం ఉపయోగం కలుగుతుందని అడిగిన ప్రశ్నకు ఇస్రో ఛైర్మన్ సమాధానమిస్తూ ఇప్పటికే దేశంలో 5జీ సేవలు విస్తరించాయని, ఈ ఉపగ్రహాల కారణంగా మరింత స్పష్టమైన 5జీ సేవలు విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ఈసారి ప్రైవేట్ సెక్టార్లపై దృష్టి మరల్చాలని ఇస్రోను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ మార్క్3 ప్రయోగానికి ఎంతో తోడ్పాటు అందించారని ఇస్రో ఛైర్మన్ కొనియాడారు. భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్ సునీల్‌భరతి మిట్టల్ మాట్లాడుతూ తాను ఇంత దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని తిలకించడం మొదటిసారిగా పేర్కొన్నారు. వన్‌వెబ్ ఇండియా ఎప్పుడూ ఇస్రోకు అందుబాటులో ఉండి మరిన్ని ఉపగ్రహాలను ఇక్కడ నుంచే ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పికె గోయింక తన ప్రసంగంలో మొదటిసారి కమర్షియల్ ప్రయోగాలను జీఎస్‌ఎల్‌వీ మార్క్3తో విజయవంతంగా జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, అంతరిక్ష ప్రయోగాలలో కొత్త ప్రపంచం మన వైపు చూస్తోందన్నారు. వెహికల్ డైరెక్టర్ భాస్కర్ తన ప్రసంగంలో మార్క్3 రాకెట్ అన్నీ అనుకున్న విధంగా ఖచ్చితమైన పర్‌ఫార్మెన్స్‌ను చూపించిందని, శాస్త్రవేత్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న పొరపాటు కూడా లేకుండా బ్రహ్మాండంగా పనిచేసి అనుకున్న అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను చేర్చిందన్నారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, ఎన్‌ఎస్‌ఐఎల్ సీఎండీ రాధాకృష్ణన్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాకెట్ ప్రయోగం సందర్భంగా మాజీ ఇస్రో ఛైర్మన్ శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్‌లు, వీఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్ వి.నారాయణన్, ఐపీఆర్‌సీ డైరెక్టర్ బద్రినారాయణమూర్తి, యుఆర్‌ఎస్‌సీ డైరెక్టర్ ఎం.శంకరన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. మార్క్3 రాకెట్ నమూనాతో పాటు వన్‌వెబ్ ఇండియా వారి ఉపగ్రహాల నమూనాలను కూడా ఈ సందర్భంగా మీడియా ముందు ప్రదర్శించారు.



కనుపూరు చెరువులో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్ హరిచందన్, సిఎం జగన్ అభినందనలు

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాస్త్రవేత్తలకు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలువేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలకు దేశం రుణపడి ఉంటుందని గవర్నర్ విశ్వభూషణ్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ముప్పై ఆరు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టి నూతన రికార్డును నమోదు చేయడం అభినందనీయమని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. 5796 కిలోల బరువున్న ఉపగ్రహాలను భారత్ రాకెట్లు కక్ష్యలోకి తీసుకెళ్ళడం ఇదే మొదటిసారన్నారు. 1999 నుండి ఇస్రో 381 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టిల అనితర సాధ్యమైన పురోగతిని నమోదు చేసిందన్నారు. ఈ 36 ఉపగ్రహాలు బ్రిటన్‌కు చెందినవి కాగా ఇప్పటి వరకు వారు రష్యా సేవలు వినియోగించుకున్నారని, ఇప్పుడు మన సేవలు వినియోగించుకోవడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. దాదాపు 150 అడుగుల పొడవున్న ఈఎల్వీ ఎం3-ఎం2లో రెండు సాలిడ్ స్టేజ్,ఒక లిక్విడ్ స్టేజ్‌తో పాటు క్రయోజెనిక్ ఇంజిన్ వాడటం ఒక అద్భుతమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు దేశం రుణపడి ఉంటుందని గవర్నర్ ఈ మేరకు రాజభవన్ నుండి ఒక ప్రకటను విడుదల చేశారు. సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లో 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చి ఎల్‌వీఎం3-ఎం2ను విజయవంతీంగా ప్రయోగించడం పట్ల సిఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇస్రో శాస్త్రవేత్తలు మరిన్ని విజయాలు సాధించాలని సిఎం జగన్ ఆకాంక్షించారు. మన రాష్ట్రం నుంచే ఈ అపూర్వ ప్రయోగాలు జరగడంఎంతో గర్వ కారణమన్నారు.

## మృతదేహం ఎవరిది?

**వెంకటాచలం, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీ ఉదయం కనుపూరు చెరువులో లభ్యమైన మృతదేహం ఎవరిదనేది అంతుబట్టడంలేదు. మనుబోలు మండలం వడ్లపూడి గ్రామానికి చెందిన పాలేటి సతీష్ కనబడడంలేదని వారి తల్లిదండ్రులు 19వ తేదీన మనుబోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో 22వ తేది వెంకటాచలం మండలం వెంకటాచలంలోని కనుపూరు చెరువు వద్ద ఉబ్బిపోయి ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉన్న మృతదేహం లభించింది. దీంతో కనబడకుండా పోయిన వ్యక్తి ఇతనేనని కుటుంబసభ్యులు వచ్చి మృతదేహం వద్ద పరిశీలించగా తమ కుమారుడేనని సతీష్ తల్లి రమాదేవి, బంధువులు తెలపడంతో వెంకటాచలం సీఐ జగన్మోహన్‌రావు వారి వద్ద ఫిర్యాదు తీసుకుని అనంతరం మృతదేహాన్ని శవపంచనామా కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని మనుబోలు మండలంలోని వడ్లపూడి గ్రామానికి చెందిన సతీష్ తల్లిదండ్రులకు అప్పజెప్పారు. వారు సాంప్రదాయ పద్ధతిలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేశారు. అంతవరకు బాగానే ఉన్నా ఆదివారం ఉదయం సాంప్రదాయబద్దంగా చిన్న కరమంత్రాలు కూడా నిర్వహించారు. అక్కడ నుంచి కథ మొదలైంది. ఒక్కసారిగా సినిమా తరహాలో కనబడకుండా పోయిన వ్యక్తి సతీష్ వడ్లపూడి గ్రామానికి రావడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు అవాక్కయ్యారు. నిన్న అంత్యక్రియలు నిర్వహించిన వ్యక్తి తిరిగి రావడమేంటని ప్రజలు విస్తుపోయారు. ఇలాంటి సంఘటనలు సినిమాలో చూస్తుంటాం కానీ నిజంగా రావడంతో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. దీంతో సతీష్ తన స్నేహితుల వద్ద ఉన్నానని తల్లిదండ్రులకు తెలిపారు.




## టి20 ప్రపంచకప్‌లో పాక్‌పై టీమిండియా

# సూపర్ విక్టరీ

### నాలుగు వికెట్ల తేడాతో దాయాది జట్టు ఓటమి

**మెల్‌బోర్న్:** నరాలు తెగే ఉత్కంఠతో సాగిన భారత్ పాకిస్తాన్ మెల్‌బోర్న్ మ్యాచ్‌లో చివరకు టీమిండియా సూపర్ విక్టరీసాధించింది. హోరాహోరీగా సాగిన ఈపోరులో 160 పరుగుల లక్ష్యాన్ని 20 ఓవర్లలోనే అందుకుంది. నాలుగు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. అయితే మ్యాచ్ చివరి ఓవర్‌లో హై ఓల్టేజి డ్రామా నడిచింది. కానీ చివరికి కోహ్లీ మెరుపులతో టీమిండియా విజయం అందుకుంది. విరాట్‌కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆరుఫోర్లు నాలుగు సిక్సర్లు ఉన్నాయి. సూపర్‌ఇన్నింగ్స్ ఆడి విక్టరీలో కీలకం అయ్యాడు. హార్థిక్ పాండ్యా 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. పాక్‌బౌలర్లు నవాజ్, రౌవూఫ్ చెరో రెండు వికెట్లు తీసారు. టీమిండియా టాపార్డర్‌బ్యాటర్లు చేతులెత్తేసినాకోహ్లీ హార్థిక్ తమ పార్టనర్‌షిప్‌తో టీమిండియా ఇన్నింగ్స్ చక్కదిద్దారు. తర్వాత చివరిలో కోహ్లీ తన విశ్వరూపం చూపించాడు. చివరి ఓవర్లలో పరుగులు వరద పారించాడు. ఇక మ్యాచ్ గెలిపించిన కోహ్లీని కెప్టెన్ రోహిత్ భుజాలపైకి ఎత్తుకుని సంతోషంతో గిరగిరాతిప్పేసాడు. మిగతా సహచర ప్లేయర్లు కూడా కోహ్లీని అభినందించారు. 160పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనేషాకులు తగిలాయి. ఏడుపరుగులవద్ద కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులకే పెవిలియన్‌చేరాడు. పాక్‌యంగ్‌పేసర్ నసీమ్‌షా, రాహుల్‌ని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. తర్వాతకాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ నాలుగుపరుగులు చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనంతో పది పరుగులకే రెండు కీలక వికెట్లు టీమిండియా చేజార్చుకుంది. తర్వాత రెండు బౌండరీలతో టచ్‌లోకనిపించినా సూర్యకుమార్‌యాదవ్ 15పరుగులుచేసి రవూఫ్ బౌలింగ్‌లో మహ్మద్‌రిజ్వాన్‌కి కాచౌట్ అయ్యాడు. దీనితో 26 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయి కష్టాల్లో పడింది. ఇక పాక్ బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో టీమిండియా పవర్‌ప్లే ఆరు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులుమాత్రమేచేసింది. ఆ తర్వాత అక్షర్‌పటేల్‌కూడా రనౌట్ కావడంతో 31 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. ఇక కష్టాల్లోపడిన టీమిండియా ఇన్నింగ్స్‌ను విరాట్‌కోహ్లీ హార్థిక్ పాండ్యాలు ఆదుకున్నారు. మొదల్లో ఓనాలుగు ఓవర్లు ఈ ఇద్దరూ మరో వికెట్‌పడకుండా జాగ్రత్తపడ్డారు. ఆ తర్వాత వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదేసారు. ఈ క్రమంలో ఇద్దరూ ఐదో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యంతెచ్చారు. టీమిండియా 15 ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 100 పరుగులుచేసింది. దీనితో చివరి ఐదు వోర్లలో టీమిండియాకు 60 పరుగులు అవసరం అయ్యాయి. అయితే 16,17 ఓవర్లు పాక్ కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో చివరి మూడు ఓవర్లలో 48 పరుగులు అవసరం అయ్యాయి. షాహీన్‌షా వేసిన 18వ ఓవర్‌లో మొదటి బంతికే ఫోర్‌కొట్టేసిన కోహ్లీ అర్ధసెంచరీపూర్తిచేసాడు. షాహీన్‌షా 18వ ఓవర్ 17 పరుగులురావడంతో చివరి రెండు ఓవర్లలో టీమిండియాకు 31పరుగులు అవసరం అయ్యాయి. హారిస్ రౌవూఫ్ వేసిన 19వ ఓవర్‌లో కోహ్లీరెండు సిక్సర్లు బాదడంతో చివరిఓవర్‌లో 16 పరుగులు అవసరం అయ్యాయి. మహ్మద్ నవాజ్‌వేసిన చివరి ఓవర్ మొదటి బంతికి హార్థిక్ ఔట్ అయ్యాడు. హార్థిక్ 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. అయితే తర్వాత సిక్సర్ బాదడంతో టీమిండియా స్కోరు రెండు బంతుల్లో రెండుపరుగులకు చేరింది. రెండుపరుగులుచేయాల్సిన సమయంలో దినేశ్ కార్తీక్‌ఔటవడంతో చివరి బంతికి రెండుపరుగులు అవసరం అయ్యాయి. నవాజ్‌వైడ్‌వేయడంతో స్కోరు టై అయింది. ఇక అశ్విన్ చివరి బంతికి ఫోర్‌కొట్టడంతో టీమిండియా విజయం సొంతంచేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఆడుతున్న అర్షదీప్‌సింగ్ తాను విసిరిన తొలి బంతికే పాక్‌కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. మరుసటి ఓవర్‌చివరి బంతికి రిజ్వాన్ నాలుగుపరుగులతోనే ఔట్‌చేసాడు. దీనితో 15 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయిన పాక్ కష్టాల్లోపడింది ఈ దశలో షాన్‌మసూద్ 42 బంతుల్లో 52 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ అహ్మద్ 34 బంతుల్లో 51పరుగులుచేసి పాక్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ కలిసిమూడో వికెట్‌కు 76 పరుగులుజోడించారు. అక్షర్‌పటేల్‌ను లక్ష్యంగాచేసుకున్న ఇఫ్తికార్ ఒకే ఓవర్‌లో మూడు సిక్స్‌లు బాదాడు. కానీ షమీ ఆతడిని ఎల్బీగా పెవిలియన్‌చేర్చాడు. హార్థిక్ పాండ్య వరుస ఓవర్లలో మూడు వికెట్లు తీసాడు. వికెట్లు పడుతున్నప్పటికీ పాక్ బ్యాట్స్‌మాన్ దూకుడుగా ఆడారు. తొలిపది ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 60 పరుగులుచేసిన పాక్ మిగిలిన పది ఓవర్లలో ఆరు వికెట్లునష్టపోయినా 99 పరుగులుచేసింది.



## కోహ్లీ, పాండ్యాలే మ్యాచ్‌ను శాసించారు..

### ఓటమిపై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో భారత్‌తో గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకున్నామని పాక్ కెప్టెన్ బాబర్ అజమ్ అన్నాడు. విరాట్‌కోహ్లీ హార్థిక్ పాండ్యా అద్భుత బ్యాటింగ్‌తో తమ పతనం శాసించారని తెలిపాడు. ఆదివారం చివరి బంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా నాలుగువికెట్లతో గెలిచింది. ఓటమిపై స్పందించిన బాబర్ ఆజమ్ విరాట్‌కోహ్లీ, పాండ్యాజోడీని విడదీయకపనోవడమే తమ ఓటమికి కారణం అయిందన్నాడు. ఈ జోడీని విడదీసేందుకే స్పిన్నర్ షాదాబ్‌ఖాన్‌ను చివరివరకూ ఆపాల్సివచ్చిందని అన్నాడు. తన నిర్ణయంలో తప్పులేదన్నాడు. మా బౌలర్లు అద్భుతంగా స్పందించారు. క్రెడిట్ అంతా కోహ్లీ, హార్థిక్ పాండ్యాలదే. అసాధారణమైన బ్యాటింగ్‌తో మా ఓటమిని శాసించారు. కొత్త బంతితో బ్యాటింగ్ అంత సులువుకాదని, మేం కూడా 10ఓవర్ల తర్వాతనే భాగస్వామ్యాలు అందుకున్నామని విజయానికి మంచి ఛాన్స్ వచ్చిందని, ప్రణాళికలకు తగ్గట్లు ఆడామని, కానీ కోహ్లీ ఒంటిచేత్తో మ్యాచ్‌ను మానుంచి లాగేసుకున్నాడన్నాడు. మిడిల్ ఓవర్లలో వికెట్ తీయాలనే స్పిన్నర్ షాదాబ్‌ను చివరి ఓవర్‌వరకూ ఆపానని, ఈమ్యాచ్‌లో ఓడినా చాలా సానుకూల అంశాలు లభించాయన్నాడు. ఇఫ్తికర్, షాహీన్‌లు అద్భుతంగా ఆడారన్నాడు.

## ఐర్లాండ్‌పై శ్రీలంక గెలుపు

**హోబర్ట్:** పసికూనగా టి20లో ప్రవేశించిన ఐర్లాండ్‌ను శ్రీలంకజట్టు చిత్తుగా ఓడించి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్‌వన్‌లో ఉన్న ఈ జట్లు ఆదివారం తలపడ్డాయి. మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 128 పరుగులు మాత్రమేచేసింది. ఓపెనర్ స్టిర్లింగ్ 34, హారీ టెక్టార్ 45 పరుగులతో ఆకట్టుకున్నారు. శ్రీలంక బౌలర్లు సమిష్టిగా రాణించి మరే ఇతర బ్యాటర్‌ను రాణించకుండా కట్టడిచేసారు. తీక్షణ, హసరంగ ఫామ్‌ను కొనసాగిస్తూ తలో రెండు వికెట్లుతీసారు. ఫెర్నాండో, లాహిరుకుమార, కరుణరత్నే, ధనుంజయ డిసిల్వా ఒక్కో వికెట్ తీసారు. ఆపై లంక బ్యాటర్లు స్వల్పలక్ష్యం అలవోకగా ఛేదించారు. కేవలం ఒకే వికెట్ నష్టపోయి 15 ఓవర్లలో పనిపూర్తిచేసారు. డిసిల్వా 31 పరుగులుచేసి ఔట్‌కాగా చరిత్ అసలంక 31 పరుగులు, తోడుగా కుశాల్‌మెండిస్ 68 దంచికొట్టాడు. సిక్స్‌తో మెండిస్ ఇన్నింగ్స్‌ను ముగించడం విశేసం. శ్రీలంక తన తర్వాతి మ్యాచ్‌లో ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

# విరాట్‌కోహ్లీ విశ్వరూపం

### 82 పరుగులతో జట్టును ఆదుకున్న మాజీ కెప్టెన్



**మెల్‌బోర్న్:** ఓటమి తప్పదనుకున్నటి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో అద్భుత విజయం నమోదుచేయడం వెనుక మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ పాత్ర కీలకంగా మారింది. కోహ్లీ క్రీజులో కుదురుకుని క్రమేపీ చెలరేగి తన విశ్వరూపం చూపించాడు. 53 బంతుల్లో 82 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆతని అద్భుత పోరాటానికి హార్థిక్ పాండ్య 40 పరుగులుచేసి సహకరించాడు. దీనితో భారత్ థ్రిల్లింగ్ విక్టరీని అందుకుంది. ఒకదశలో భారత్11 ఓవర్లలోకేవలం 54పరుగులుమాత్రమే చేసింది. కానీ కోహ్లీ, పాండ్యాల పవర్ హిట్టింగ్‌తో చివరి 9 ఓవర్లలో 106 పరుగులుచేసి చిరస్మరణీయ విజయం సాధించింది. ఈదశలోనే కోహ్లీ పాండ్యాలు జాగ్రత్తగా ఆడారు. 11 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 54పరుగులే ఉన్న తరుణంలో నెట్‌రన్ రేట్‌పెరుగుతుండటంతో కోహ్లీ, హార్థిక్‌లు దూకుడుపెంచారు. నవాజ్ బౌలింగ్‌లో పాండ్య రెండుసిక్స్‌లు, కోహ్లీ ఒక సిక్స్ బాదాడు. దీనితో స్కోరుబోర్డు ముందుకు కదిలింది. 19వ ఓవర్‌లో హారిస్‌రౌవూఫ్ తొలి నాలుగు బంతులకు మూడు పరుగులు మాత్రమే ఇస్తే చివరి రెండు బంతులను కోహ్లీ సిక్స్‌లుగా మార్చాడు. దీనితో చివరి ఓవర్‌లో భారత్ విజయానికి 16 పరుగులు అవసరం అయ్యాయి. ఇక చివరి ఓవర్ అంతా సస్పెన్స్‌గా మారింది. చివరి ఓవర్ తొలిబంతికే పాండ్యా ఔట్ అయ్యాడు. దీనితో క్రీజ్‌లోకి వచ్చిన దినేశ్ కార్తీక్ సింగిల్‌తీయడంతో భారత్ విజయానికి 4 బంతుల్లో 15పరుగులు కావాల్సివచ్చింది. తర్వాతి బంతికి రెండుపరుగులే వచ్చాయి. మరోబంతికి కోహ్లీ సిక్స్ బాదగా బంతి ఎత్తుగా రావడంతో అంపైర్‌నోబాల్ ఇచ్చాడు. దీనితో చివరిమూడు బంతుల్లో భారత్ విజయానికి ఆరుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాతి బంతినినవాజ్‌వైడ్‌వేసాడు. కోహ్లీని నవాజ్ బౌల్డ్‌చేద్దామనుకున్నా అది ఫ్రీ హిట్‌కాడంతో కోహ్లీ, డీకేలు మూడుపరుగులుతీసారు. చివరి రెండుబంతులకుభారత్ విజయానికి రెండు పరుగులు అవసరం అయ్యాయి. దినేష్ కార్తీక్ స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. చివరిబంతికి రెండుపరుగులు అవసరమవుతుంటే క్రీజ్‌లోకి వచ్చిన అశ్విన్‌కు నవాజ్ వైడ్‌వేసాడు. చివరిబంతికి అశ్విన్ సింగిల్‌తీయడంతో ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో భారత్‌థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది.

రోహిత్ ఇప్పటివరకూ టి20ల్లో 3741 పరుగులుచేస్తే విరాట్‌కోహ్లీ 110 ఇన్నింగ్స్‌లోనే 3794 పరుగులుచేసి టి20ల్లో టాప్‌రన్‌స్కోరర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ తర్వాతరోహిత్ ఆ తర్వాత మార్టిన్ గప్టిల్ బాబర్ ఆజామ్‌లున్నారు. అలాగే ఈమ్యాచ్‌లో 43 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసిన కోహ్లీ 24 ఐసిసి టోర్నీల్లో అత్యధికఅర్ధసెంచరీలునమోదుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డును అధిగమించాడు.

## జాతీయ గీతంతో రోహిత్ ఉద్వేగం



**మెల్‌బోర్న్:** దాయాది దేశంతోమ్యాచ్ అందులోనూ ప్రపంచ పోరు. ఆదివారం ఆస్ట్రేలియాలోనిమెల్‌బోర్న్ క్రికెట్‌మైదానం మొత్తం ఉద్విగ్నక్షణాలకు లోనయింది. రెండుదేశాలక్రికెట్ అభిమానులకు ఎంతోకీలకమైన టోర్నీ టీమిండియా కెప్టెన్‌ను భావోద్వేగానికి గురిచేసింది పాకిస్థాన్‌తో మ్యాచ్ సందర్భంగా భారత జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో రోహిత్‌శర్మ తన్మయత్వంతో ఉప్పొంగిపోయాడు. జనగణమణ ముగించిన అనంతరం గుండెల నిండా ఊపిరితీసుకున్నాడు. ఈసమయంలో ఆతడి కళ్లు చెమర్చడం కనిపించింది. ఈ విడియో అభిమానులనుసైతం కదిలించింది. ఈ భావోద్వేగాలు స్వచ్ఛమైనవని ఐసిసి ఈ విడియో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది.

## క్రెడిట్ కార్డు బిల్లుపై ఆర్‌బిఐ రూల్స్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** వేతన జీవులతో పాటు చాలా మంది నేటి రోజుల్లో క్రెడిట్ కార్డు వాడడం సర్వసాధారణమైంది. ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి అత్యవసర సమయాల్లో క్రెడిట్ కార్డు కొంతమందికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే క్రెడిట్ కార్డు ఉంది కదా అని అవసరం లేకపోయినా మనకున్న లిమిట్ ఉపయోగించు కుంటే, నెల అయ్యే సరికి వాయిదా కట్టే సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు కొంతమంది. నెలసరి వాయిదాలు సక్రమంగా చెల్లించకపోతే సదరు బ్యాంకులు లేదా సంస్థలు జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో భారీ పెనాల్టీలు చూసి అవి చెల్లించ లేక క్రెడిట్ కార్డు వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటారు. ఒక్కోసారి కట్టేందుకు



డబ్బులు న్నా క్రెడిట్ కార్డు బిల్లు కట్టాల్సిన తేదీని మర్చి పోతుంటారు. దాని వల్ల కూడా వారి క్రెడిట్ స్కోర్ దెబ్బతినంతో పాటు, జరిమానాలు కట్టాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా క్రెడిట్ కార్డు బిల్లు నిర్ణీత గడువులో కట్టడం మర్చిపోతే జరిమానాలు ఎలా ఉంటాయి. రిజర్వ్ బ్యాంకు నిబంధనలు ఇలా ఉన్నాయి. నెలాఖరులో నగదు కొరత ఏర్పడడం, ఏదైనా అత్యవసర పరిస్థితుల కారణంగా లేదా బిల్లు కట్టే తేదీ మర్చిపోవడం వంటి వాటి వల్ల సకాలంలో క్రెడిట్ కార్డు వాయిదాలు చెల్లించలేక పోతారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం వాయిదా చెల్లించడం మూడు రోజుల కంటే ఆలస్యమైతేనే సదరు బ్యాంకులు లేదా సంస్థలు ఆలస్య రుసుమును విధిస్తాయి. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న విధంగా, చెల్లింపు గడువు దాటినతర్వాత నుంచి మాత్రమే అపరాధ రుసుము విధించా లని రిజర్వ్ బ్యాంకు నిబంధనలు చెబుతు న్నాయి. అయితే చాలా మందిలో ఓ అనుమానం ఉంటుంది. క్రెడిట్ కార్డుకు సంబంధిం చిన వాయిదా ఏదైనా ఒక నెల కట్టకపోతే మనం తీసుకున్న రుణం మొత్తానికి ఫెనాల్టీ పడుతుందా అని, రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు వినియోగదారుడు ఆనెలలో కట్టాల్సిన వాయిదామొత్తం ఎంతఅయితే ఉంటుందో దానికి మాత్రమే అపరాధ రుసుము లేదా లేట్ ఫీజు విధించాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు పాటించే బ్యాంకులు, సంస్థలు ఓ వ్యక్తి చెల్లించకపోయిన నెలవాయిదా మొత్తంమీద మాత్రమే అపరాధ రుసుమును విధిస్తాయి.లేట్‌ఫీజు విషయంలోనూ కొన్నినిబంధనలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు జారీచేసిన సమయంలోనే వాయిదా కట్ట డంలో విఫలమైతేఎంత ఆలస్య రుసుము విధిస్తార నేది స్పష్టం చేస్తారు.




## పోస్టాఫీస్ నుంచి ప్రమాద బీమా పాలసీ

**ముంబై, అక్టోబరు 23:** ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ బీమా పాలసీ అనేది చాలా అవసరం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత జాగ్రత్తగా వెళ్లినా, ఏదో ఒక రూపంలో ప్రమాదం బారినపడుతూనే ఉన్నారు. మరి కొంత మంది అయితే రోడ్ యాక్సిడెంట్‌లో ఏకంగా ప్రాణాలే కోల్పోతున్నారు. అయితే ఒక వ్యక్తి ఉద్యోగం చేస్తున్నాడంటే అతనిపైనే ఆ కుటుంబం మొత్తం ఆధారపడి ఉంటుం ది. అలాంటి వ్యక్తే ప్రాణాలు కోల్పో తే, ఆ ఇంటి సభ్యుల పరిస్థితి ఏంటీ? అందుకోసమే, మనం పోయినా మన అనుకునే వారికి భరోసానివ్వడానికి తప్పనిసరిగా ప్రమాద బీమా చేయించు కోవాలి. ఈ క్రమంలో తపాలా శాఖ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. టాటా ఏఐజి తో కలిసి తమ కస్టమర్ల కోసం ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. తపాల శాఖ తీసుకొచ్చిన ఈ ప్రమాద బీమాలో కస్టమర్ యేడాదికి రూ.399లు చెల్లించాలి. దీంతో రూ.10లక్షల వరకు ప్రమాద బీమా సౌక ర్యాన్ని కల్పిస్తుంది. అయితే కస్టమర్ రోడ్డు ప్రమాదంలో మరణించినా, అంగ వైకల్యం, పక్షవాతం వచ్చినా రూ.10 లక్షల వరకు చెల్లిస్తారు. ఒకవేళ కస్టమర్ ప్రమాదం బారినపడి ఆసుపత్రిలో చేరితో ఐపిడి ద్వారా రూ.60వేలు అందించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. ఔట్ పేషెంట్‌కు రూ.30 వేల చెల్లించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశపడుతుంటారు. అయితే పిల్లల చదువుకునే సమయంలో అత్యవసర సమయంలో ఫీజు చెల్లించాల్సి వచ్చినా దిగులు పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ బీమా పాలసీ తమ పాలసీదారునికి అదనపు ప్రయోజనాలను కూడా కల్పిస్తుంది. విద్యా ప్రయో జనం కింద గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసు ములో 10శాతం అంటే లక్ష రూపాయల వరకు నగదు అంది స్తుంది.

## రూ.75 వేల కోట్లకు చేరుకున్న సెక్యూరిటైజేషన్



**ముంబై, అక్టోబరు 23:** సెక్యూరిటైజేషన్ పరిమాణం ప్రస్తుత ఆర్థికసంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో 48శాతం పెరిగి రూ.75 వేల కోట్లకు చేరుకున్నట్లు క్రిసిల్ రేటింగ్స్ తెలి పింది. ఇన్వెస్టర్లు రిటైల్ రుణాల పట్ల నమ్మకం చూపించడం ఈ వృద్ధికి కారణమని పేర్కొంది. సెక్యూరిటైజేషన్ అంటే ఒక రుణదాత ఒక రుణంపై భవిష్యత్తులో తనకు వసూలు కావాల్సిన మొత్తాలను కొంత తక్కువకు వేరే రుణదాతకు విక్రయించడం. క్రితం ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో కరోనా రెండు విడత వల్ల సెక్యూరిటైజేషన్ మార్కెట్ ప్రతికూలతలను చూసినట్లు క్రిసిల్ నివేదిక తెలిపింది. అయితే ఇన్వెస్టర్లు తాజా పెట్టుబడులకు కొంత వెనకాడడం వల్ల కొన్ని డీల్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో పూర్తికాలేదని వెల్లడించింది. మార్ట్‌గేజ్ ఆధారిత సెక్యూరిటైజేషన్ రుణాలు అతిపెద్ద వాటా కలిగి ఉన్నాయి. మార్కెట్ పరిమాణంలో 49శాతంగా ఉన్నాయి. దీని తర్వాత వాణిజ్య వాహన రుణాలు 30 శాతం, సూక్ష్మ రుణాల వాటా 13శాతం చొప్పున ఉంది. మార్ట్‌గేజ్, బంగారం సూక్ష్మ రుణాలవాటా కలిపి 62శాతంగాఉంది. పాస్‌త్రూ సర్టిఫికెట్ల వాటా యేడాది క్రితం ఇదేకాలంలో ఉన్న 44 శాతం నుంచి 38 శాతానికి తగ్గింది.

## హైబ్రిడ్ వర్క్ మోడల్‌కే 70% కంపెనీల మొగ్గు

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కరోనా మహమ్మారి తర్వాత చాలా వరకు కంపెనీల పని విధా నంలో అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వర్క్ ఫ్రమ్ హోం విధానంలో అనేక సవాళ్లు ఎదురైన తర్వాత ప్రస్తుతం భారత్‌లోని చాలా కంపెనీలు హైబ్రిడ్ మోడల్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని ఓ సర్వేలో తేలింది. దేశంలోని మొత్తం 700 కంపెనీల నుంచి సేకరించిన వివరాల ప్రకారం, ఈయేడాది జనవరిలో 47శాతం కంపెనీలు హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను కొనసాగి స్తుండగా, ఆగస్టు నాటికి ఇది 70శాతానికి పెరిగింది. మరోవైపు జనవరిలో 38శాతంతో పోలిస్తే ఆగస్టు నాటికి 9శాతం కంపెనీలు మాత్రమే రిమోట్ విధానంలో పనిచేస్తున్నాయి. ప్రముఖ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ కంపెనీ అయాన్ నిర్వహించిన ఈ సర్వేలో, ఇటీవల క్రమంగా ఉద్యోగులు తిరిగి ఆఫీసులకు వెళ్లే అవకాశాలు పెరుగుతున్నాయని తేలింది. ఇదే సమయంలో రానున్న నెలల్లో వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని కంపెనీలు ప్రకటించడంతో పరిశ్రమలో అట్రిషన్ రేటు పెరుగుతోందని సర్వేలో బయటపడింది. అలాగే వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ప్రకటించిన కంపెనీల అట్రిషన్ రేటు ఆగస్టులో 29శాతంగా ఉందిన అయాన్ నివేదిక పేర్కొంది. పెప్సికో, ఆర్‌పిజి గ్రూప్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి సహా పలు కంపెనీలు పని విధానాన్ని ఫ్లెక్సిబుల్‌గా ఉండేలా కొనసాగిస్తున్నాయి. ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ, చాలా మంది మార్పు కోసం తిరిగి ఆఫీసులకు రావాలని కోరుకుంటున్నారని పెప్సికో ఇండియా పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.